నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

గురువారం | 17 జూలై 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 266

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

☞ కరెంట్ అఫైర్స్

☞ నమూనా ప్రశ్నాపత్రాలు

☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, అషాఢ మాసం శుక్ల పక్షం బహుళ పక్షం సప్తమి సా.6.15 వరకు, రేవతి తె.3.30 వరకు వర్జ్యం సా.4.13 నుంచి 5.44
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.53 నుంచి 10.45 వరకు తిరిగి మ.3.06 నుంచి 3.58 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు

- 63 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్
- 16 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ
- డాలరుతో రూపాయి మారకం విలువ రూ. 85.94


వివరాలు-5లో




## అమెరికాలో మళ్లీ విజృంభిస్తున్న కరోనా

- ఒహియో, ఫ్లోరిడా, కాలిఫోర్నియా, టెక్సాస్ రాష్ట్రాల్లో ఎక్కువ కేసులు
- కరోనా వైరస్ వ్యాప్తి పట్ల ప్రజలు అలర్ట్‌గా ఉండాలని అధికారులు సూచన

ప్రపంచ దేశాలను వణికించిన కరోనా మహమ్మారి లక్షలాది మంది ప్రాణాలను బలి తీసుకుంది. సకాలంలో వ్యాక్సిన్లు అందుబాటులోకి రావడంతో ప్రపంచ దేశాలు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నాయి. లేకుంటే మరింత ప్రాణ నష్టం జరిగేది. అయితే, తాజాగా అగ్రరాజ్యం అమెరికాలో కరోనా వైరస్ మరోసారి విజృాఎంభిస్తుండటం కలకలం రేపుతుంది.



6లో

# ప్రాజెక్టులకు అనుమతులివ్వండి

కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం న్యూఢిల్లీలో జరిగింది సీఎంలు నారా చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి, ఇరు రాష్ట్రాల నీటి పారుదల శాఖ మంత్రులు, సీఎస్‌లతోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. గోదావరి బనకచర్ల సింగిల్ పాయింట్‌ను ఎజెండాలో ఏపీ ప్రభుత్వం పెట్టింది.గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు అనుసంధానం సింగిల్ పాయింట్ అజెండాను ఏపీ 13 అంశాలను తెలంగాణ ప్రతిపాదించాయి.

- కేంద్ర మంత్రితో తెలుగు సీఎంల సమావేశం
- గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు అనుసంధానం సింగిల్ పాయింట్ అజెండాను ప్రతిపాదించిన ఏపీ
- 13 అంశాలను ప్రతిపాదించిన తెలంగాణ
- ఇరు రాష్ట్రాల ప్రతిపాదనలను అజెండాలో చేర్చిన కేంద్ర ప్రభుత్వం
- ఈ భేటీకి ఏపీ, తెలంగాణ జలవనరుల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఇరు రాష్ట్రాల సీఎస్‌లు, జలవనరుల శాఖ కార్యదర్శులు, ఇంజనీర్లు హాజరు



3లో

## పీఎం ధన్ ధాన్య కృషి యోజనకు కేంద్రం ఆమోదం

- నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, రుణ లభ్యతను సులభతరం చేయడమే లక్ష్యం
- 100 జిల్లాల్లో అమలు
- భారతీయ వ్యోమగామి శుక్లాకు అభినందనలు పలు కీలక నిర్ణయాలు



6లో

కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పీఎం ధన్ ధాన్య కృాషి యోజన )కు ఆమోదం తెలిపింది. వ్యవసాయ, అనుబంధ రంగాలను అభివృాఎద్ధి చేయడమే లక్ష్యంగా ఏటా రూ.24వేల కోట్ల వ్యయంతో దేశ వ్యాప్తంగా 100 జిల్లాల్లో ఈ ప్రోగ్రామ్‌ని అమలు చేయనున్నారు.

## జలాలపై తెలుగు రాష్ట్రాల సీఎంల చర్చలు సఫలం



2లో

- కెఆర్‌ఎంబి అమరావతిలో, జిఆర్‌ఎంబి హైదరాబాదులో
- రిజర్వాయర్ల అవుట్ ఫ్లోలకు టెలీ మీటర్లు
- పోలవరం-బనకచర్ల ప్రాజెక్ట్ సాంకేతిక అంశాలు, సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక కమిటీ
- ఢిల్లీలో కేంద్ర మంత్రితో సమావేశం వివరాలు వెల్లడించిన మంత్రి నిమ్మల రామానాయుడు

## కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయతో సీఎం బాబు భేటీ



2లో

అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం ఏర్పాటుకు సహకారం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో రెండో రోజు పర్యటిస్తున్న సీఎం కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో క్రీడాభివృాఎద్ధి కోసం చేపట్టాల్సిన ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల కల్పనపై కేంద్ర మంత్రితో సీఎం చర్చించారు.

- అమరావతిలో బ్యాడ్మింటన్, వాటర్ స్పోర్ట్స్ హబ్
- తిరుపతిలో స్పోర్ట్స్ అథారిటీ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరిన సీఎం
- రాష్ట్రంలో స్పోర్ట్స్ ఎకో సిస్టం ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి

## నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తా

- జాబ్ మేళాలు నిర్వహిస్తాం
- ఆరు నెలలకు ఒక జాబ్ మేళా నిర్వహిస్తా
- పెద్ద కంపెనీలు వచ్చే ఏర్పాటు చేస్తాము
- 2026 డిశంబర్ నాటికీ బందరు ఓడ రేవు నిర్మాణం పూర్తి

మచిలీపట్నం నియోజకవర్గంలో చదువుకున్న యువతీ యువకులందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించి నిరుద్యోగులు లేకుండా రూపుమాపుతానని, వచ్చిన ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.



2లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## అంతా ఇంతే!




ఒకే గ్లాసు నీళ్లు ఇద్దరూ సర్దుకున్నారు

## పొగాకును రాష్ట్రమే కొనుగోలు చేయడం ఇదే తొలిసారి

- పొగాకు, కోకో, మామిడి రైతులకు అండగా కూటమి ప్రభుత్వం
- పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రులు గొట్టిపాటి, అచ్చెన్న

పొగాకు రైతులకు బాసటగా నిలిచేందుకు అద్దంకి నియోజకవర్గంలోని సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతన నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కలిసి బుధవారం ప్రారంభించారు.



3లో

## రాష్ట్రానికి రూ.10,000 కోట్లు ఇవ్వండి



3లో

- రెవెన్యూ లోటు భర్తీ చేయండి
- కేంద్ర ఆర్థిక మంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు వినతి

రాష్ట్రాల మూలధన పెట్టుబడులకు అందించే ఆర్థిక సాయం పథకం సాస్కి కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్‌కు అదనంగా రూ. 10,000 కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు.

## టీడీపీ హయాంలోనే కోనసీమ అభివృద్ధి



3లో

- రాష్ట్రంలో గత 5 ఏళ్లలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ఏడాది పాలనలోనే చేశాం
- రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా చెప్పిన హామీలన్నీ అమలు చేస్తున్నాం
- 5 ఏళ్ల వైసీపీ పాలనలో జగన్ అన్ని వర్గాల ప్రజలను వంచన చేశారు
- మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి



# నా నియోజక వర్గంలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తా -మంత్రి కొల్లు రవీంద్ర

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మచిలీపట్నం నియోజకవర్గంలో చదువుకున్న యువతీ యువకులందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించి నిరుద్యోగులు లేకుండా రూపుమాపుతానని, వచ్చిన ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం ఉదయం నగరంలోని ఆంధ్ర జాతీయ కళాశాలలో రాష్ట్ర నైవుణ్యాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళా ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రివర్యులు ముఖ్యఅతిథిగా విచ్చేసి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీతో కలిసి వివిధ కంపెనీల స్టాళ్లను పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో విద్యార్థులను ఉద్దేశించి మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నైవుణ్యాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తోందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకులకు20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ఇందుకోసం మంత్రులతో ఏర్పాటుచేసిన సబ్ కమిటీలో తాను కూడా సభ్యులుగా ఉన్నానని, ప్రతి మంత్రివర్గ సమావేశం జరిగిన తర్వాత తాము నైవుణ్యాల అభివృద్ధి ఏ విధంగా చేయాలి, ఉద్యోగ అవకాశాలు ఎలా కల్పించాలి అనే అంశాల పైన చర్చించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి 1994లో ఒక విజన్ డాక్యుమెంట్ 2020 తయారుచేసి కంప్యూటర్ సాఫ్ట్వేర్ సంస్థతో అనుసంధానమై హైదరాబాదులో హైటెక్ సిటీ ని నిర్మించారన్నారు. ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లిన మనవాళ్లు ఐటి నిపుణులుగా ఉన్నారన్నారు. యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి 2014-19 లో రాష్ట్ర ముఖ్యమంత్రి నైపుణ్య అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేశారన్నారు.

# కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయతో సీఎం బాబు భేటీ

**● అమరావతిలో బ్యాడ్మింటన్, వాటర్ స్పోర్ట్స్ హబ్ ● తిరుపతిలో స్పోర్ట్స్ అథారిటీ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరిన సీఎం ● రాష్ట్రంలో స్పోర్ట్స్ ఎకో సిస్టం ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి లో అంతర్జాతీయ ప్రమాణాలతో బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం ఏర్పాటుకు సహకారం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో రెండో రోజు పర్యటిస్తున్న సీఎం కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధి కోసం చేపట్టాల్సిన ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల కల్పనపై కేంద్ర మంత్రితో సీఎం చర్చించారు. అమరావతిలో జాతీయ జల క్రీడల శిక్షణా హబ్ ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కృష్ణానదీ తీరంలో వాటర్ స్పోర్ట్స్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు విస్తృత అవకాశాలున్నాయని భేటీలో సీఎం వివరించారు. క్రీడలకు సంబంధించి వివిధ మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి ప్రాజెక్టులపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రతిపాదనల్ని మంత్రిత్వశాఖకు పంపినట్టు సీఎం కేంద్రమంత్రికి తెలిపారు. నాగార్జునా యూనివర్సిటీ, కాకినాడలలో నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ల ఏర్పాటుకు ప్రతిపాదించినట్టు వెల్లడించారు. తిరుపతి, రాజమహేంద్రవరం, కాకినాడ, నరసరావుపేటలలో ఖేలో ఇండియా కింద మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియం అభివృద్ధికి రూ. 27 కోట్లు, గుంటూరు బీఆర్ స్టేడియంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు రూ.170 కోట్లు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి రూ.341 కోట్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. జిల్లాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించేందుకు అదనంగా ఖేలో ఇండియా కేంద్రాలు మంజూరు చేయాలని అన్నారు. రాయలసీమలోని తిరుపతిలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా శిక్షణా కేంద్రం ఏర్పాటును పరిశీలించాలని ముఖ్యమంత్రి కోరారు. 2024-29 స్పోర్ట్స్ పాలసీలో భాగంగా ఏపీలో స్పోర్ట్స్ ఎకో సిస్టం అభివృద్ధికి చర్యలు చేపట్టినట్టు సీఎం వెల్లడించారు. ఖేలో ఇండియా మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ 2025ను ఏపీలో నిర్వహించేందుకు అవకాశం ఇవ్వడంపై కేంద్ర మంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలియచేశారు. విజయవాడ, విశాఖ తదితర నగరాల్లో అత్యుత్తమ క్రీడా వేదికలపై వీటిని నిర్వహిస్తామని సీఎం స్పష్టం చేశారు. ఖేలో ఇండియా మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ నిర్వహణకు రూ.25 కోట్లు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు.

# నదీ జలాలపై తెలుగు రాష్ట్రాల సీఎంలు చర్చలు సఫలం

**● కెఆర్ఎంబి అమరావతిలో, జిఆర్ఎంబి హైదరాబాదులో ● రిజర్వాయర్ల అవుట్ ఫ్లోలకు టెలీ మీటర్లు ● పోలవరం- బనకచర్ల ప్రాజెక్ట్ సాంకేతిక అంశాలు, సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక కమిటీ ● ఢిల్లీలో కేంద్ర మంత్రితో సమావేశం వివరాలు వెల్లడించిన మంత్రి నిమ్మల రామానాయుడు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కృష్ణా, గోదావరి నదీ జలాలకు సంబంధించి కేంద్ర జల శక్తి మంత్రి సి ఆర్ పాటిల్ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలో జరిగిన ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఫలప్రదమైనట్లు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. కేంద్ర జలశక్తి మంత్రి సి ఆర్ పాటిల్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖామంత్రులు, సి డబ్ల్యు సి అధికారులు, ఇంజనీర్లు, అలాగే ఇరు రాష్ట్రాల ఇరిగేషన్ అధికారులు పాల్గొన్న ఈ సమావేశం స్నేహపూరిత, సుహృద్భావ వాతావరణంలో జరిగిందని మంత్రి రామానాయుడు చెప్పారు. ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ సమావేశంలో మూడు ముఖ్యాంశాలపై నిర్ణయాలు తీసుకున్నారన్నారు. అందులో మొదటిది ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని రిజర్వాయర్ల నుంచి కాలువలకు వెళ్లే అవుట్ ఫ్లో కు సంబంధించి టెలిమీటర్లు ఏర్పాటు చేయాలనే నిర్ణయంపై ఇరు రాష్ట్రాలు అంగీకారం తెలిపాయి. రెండవది తెలుగు జాతి సంపద అయిన శ్రీశైలం ప్రాజెక్టును ఆంధ్ర, తెలంగాణ రెండు రాష్ట్రాలు కలసి కాపాడుకోవాలి. ఈ ప్రాజెక్టు మరమ్మతుల విషయంలోనూ, ప్లంజ్ పూల్ రక్షణ విషయంలోనూ సిడబ్ల్యుసి సిఫార్సులు, నిపుణుల సూచనలు సత్వరమే పాటించి చర్యలు తీసుకోవాలనే అంశంపై ఇరు రాష్ట్రాలు ఏకాభిప్రాయం వ్యక్తం చేసి అంగీకారం తెలిపాయి. మూడో అంశమైన కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ ( కె ఆర్ ఎం బి ) అమరావతి లోను, గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డ్( జి ఆర్ ఎం బి ) హైదరాబాదులోను ఉండాలని నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి రామానాయుడు వివరించారు. అలాగే మరో ముఖ్యాంశమైన పోలవరం బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన నివేదిక పైన , తెలంగాణ ప్రభుత్వం చెప్పిన అభ్యంతరాల పైన సానుకూల స్పందన వ్యక్తం అయినట్లు మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అనేక సాంకేతిక అంశాలు ముడిపడి ఉన్నందున..ఇరు రాష్ట్రాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఒక కమిటీ వేయాలని ఉభయ రాష్ట్రాలు నిర్ణయించినట్లు నిమ్మల స్పష్టం చేశారు. ఈ కమిటీలో సాంకేతిక నిపుణులు, అడ్మినిస్ట్రేటివ్ అధికారులు ఉభయ రాష్ట్రాలకు సంబంధించి ఉంటారని ఆయన చెప్పారు. ఈ కమిటీ సిడబ్ల్యుసి ఆధ్వర్యంలో పనిచేస్తుందన్నారు. కాలయాపన లేకుండా వచ్చే సోమవారం లోపునే కమిటీ నియామకం జరుగుతుందన్నారు.

# ప్రసన్నకుమార్ రెడ్డిపై చర్యలు తీసుకుంటాం



**● ప్రశాంతిరెడ్డిపై ప్రసన్న వ్యాఖ్యలను కోర్టులు కూడా తప్పుపట్టాయన్న అనిత ● జగన్ మానవత్వం ఉన్న వ్యక్తిలా వ్యవహరించడం లేదని మండిపాటు ● సొంత చెల్లెలు గురించే తప్పుడు ప్రచారం చేసిన చరిత్ర జగన్‌దని విమర్శ**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ అధినేత జగన్ మానవత్వం ఉన్న మనిషిలా వ్యవహరించడం లేదని ఏపీ హోంమంత్రి అనిత మండిపడ్డారు. జగన్ నుంచే ప్రసన్నకుమార్ రెడ్డి నేర్చుకున్నారని... మహిళా (ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి) నేతపై ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలను న్యాయస్థానాలు కూడా తప్పుపట్టాయని చెప్పారు. ప్రసన్నపై చట్టపరంగా చర్యలు తీసుకుం టున్నామని తెలిపారు.

ప్రసన్న తీరును జగన్ తప్ప ఎవరూ సమర్థించడం లేదని అనిత విమర్శించారు. రక్తం పంచు కుని పుట్టిన సొంత చెల్లెలు గురించే తప్పుడు ప్రచా రం చేసిన చరిత్ర జగన్ దని మండిపడ్డారు.

బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పోగొట్టుకుని ఆత్మహత్య చేసుకున్నవారి కుటుంబాలను, రౌడీషీటర్లను జగన్ పరామర్శిస్తున్నారని చెప్పారు.

జగన్ పర్యటనల్లో ఒకసారి తలకాయను, మరోసారి మామిడికాయలను తొక్కించారని అన్నారు. రప్పా రప్పా నరుకుతామని అనడం తప్పుకాదా? అని ప్రశ్నించారు.

# సినిమా డైలాగులను నిషేదించండి

**● బయటకు వస్తే తన సెక్యూరిటీ తగ్గిస్తున్నారు ● మంచి పోలీసులు రాష్ట్రాన్ని వదలి వెళ్లిపోతున్నారు ● దెబ్బ తిన్న వాళ్లు రేపు నా మాట కూడా వినరు ● మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి**



స్టేట్బ్యూరో, ఏపి సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజలకు ఇచ్చిన హామీలను చంద్రబాబు ప్రభుత్వం ఎగ్గొడుతున్న తీరును.. రాష్ట్రంలో రాజ్యాంగ ఉల్లంఘన పరిస్థితులు, వైఎస్సార్సీపీ శ్రేణులపై జరుగుతున్న దాడుల పర్వం, అక్రమ కేసులు.. అరెస్టులపై ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి మాట్లాడారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్రకార్యాలయంలో ఆయన ఒక్కో అంశాన్ని ప్రస్తావిస్తూ.. కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఇటీవల చంద్రబాబు కుట్రల నేపథ్యం. రెడ్బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్న వైఖరి. పొలిటికల్ గవర్నెన్స్ నడిపిస్తున్న తీరు.. ఇవన్నీ రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నాయని. రాష్ట్రంలో రాజ్యాంగం ఉనికి, చట్టం కూడా ప్రశ్నార్థకంగా మారిన పరిస్థితి కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. . ప్రజలకు ఏ కష్టం వచ్చినా, పలుకుతోంది వైయస్సార్సీపీ మాత్రమేనని, ఎవరికి ఏ కష్టం వచ్చినా.. రైతులు, అక్కచెల్లెమ్మలు, నిరుద్యోగులు, విద్యార్థులు.. చివరకు ఉద్యోగులకు కష్టం వచ్చినా కూడా వైయస్సార్సీపీనే ప్రశ్నిస్తోందని తెలిపారు. ఇంకా అధికారం కోసం చంద్రబాబు ఇచ్చిన అడ్డగోలు హామీలు. మోసం చేసిన విధానం. వాటిని ఆ మోసాలు ఎండగడుతూ ప్రశ్నిస్తున్న పార్టీ కూడా ఒక్క వైయస్సార్సీపీ మాత్రమేనిని, ప్రతిపక్షంగా ఒక పార్టీ ఉన్నప్పుడు, ఆ పార్టీ ప్రజల అభిప్రాయాలు సమీకరించడం, ప్రజలకు సంఘీభావంగా వారితో గొంతు కలపడం, వారికి తోడుగా నిలబడడం ధర్మం కూడా ప్రతిపక్షానిదే.. వెల్లడించారు.

**నిలదీస్తునే ఉన్నాం :** ఏడాది నుంచి చంద్రబాబుగారు ఒక్క హామీ కూడా నిలబెట్టుకోలేదు. అందరినీ ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. అందుకే రైతులకు గిట్టుబాటు ధర కోసం, వారికి పెట్టుబడి సాయం అందకపోవడం, ఉచిత పంటల బీమాను ఎత్తివేసిన పరస్థితి, లేని ఇన్పుట్ సబ్సిడీ అన్నింటిపై 2024, డిసెంబరు 13న వైయస్సార్సీపీ రాష్ట్రంలో ధర్నా కార్యక్రమం చేశామని గుర్తు చేశారు. కరెంటు ఛార్జీల బాదుడుపై గత డిసెంబరు 24న రాష్ట్రంలో నిరసన కార్యక్రమం. ఏడాదిలోనే రూ.15 వేల కోట్లకు పైగా బాదుడుపై నిరసన కార్యక్రమం. పోరుబాట నిర్వహించినట్లు వెల్లడించారు. పిల్లల చదువులతో చంద్రబాబు చెలగాటం. విద్యాదీవెన, వసతిదీవెన ఎగ్గొట్టిన వైనం. వాటన్నింటిపై మార్చి 12, యువతపోరు నిర్వహించాం. నిరుద్యోగ భృతి గురించి కూడా ప్రశ్నించమని చెప్పుకొచ్చారు. జూన్ 4న రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు మోసాలు వివరిస్తూ, వెన్నుపోటు దినం నిర్వహించాం. చంద్రబాబుగారు ఎగ్గొట్టిన బాకీలు అడిగామన్నారు. ఇప్పుడు కూడా బాబు ష్యూరిటీ. మోసం గ్యారెంటీ అన్న నినాదంతో, రీకాలింగ్ ఆఫ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో పేరుతో చంద్రబాబు మోసాలు ఎత్తి చూపుతూ, ప్రజలను చైతన్యులను చేస్తూ.. నాడు చంద్రబాబు ఇచ్చిన బాండ్లు టీడీపీ నాయకులకు చూపిస్తూ, ప్రభుత్వం పడిన బకాయిలు అడుగుతూ రాష్ట్రమంతా కార్యక్రమం కొనసాగుతోందని వివరించారు. మంచి పోలీసులు రాష్ట్రాని వదిలేసి వెళుతున్నారు. ఈరోజు రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉందంటే డీఐజీలు కేంద్రంగా కొందరు అధికారులు తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. కొన్ని చోట్ల కొందరు ఆ జోన్కి మాఫియా డాన్లా వ్యవహరిస్తున్నారని, ఆయన కింద సీఐలు, ఒక డీఎస్పీ ఆయన ఆర్మీ. నియోజకవర్గంలో జరిగే ఇసుక, మద్యం బెల్టు షాపులు, వాటికిచ్చే పర్మిషన్, పేకాట క్లబ్బులు, నడిచే పరిశ్రమల నుంచి డీఐజీల ఆధ్వర్యంలో సీఐలు కప్పం వసూలు చేసి రివర్స్లో ఎమ్మెల్యేలకు ఇస్తున్నార తీవ్ర ఆరోపణలు చేశారు. . సగం వీళ్లు తీసుకుని మరోసగం చినబాబు, పెదబాబుకి పంపుతారు. ఇవన్నీ తట్టుకోలేక సిద్ధార్థ కౌశల్ వంటి యంగ్స్టర్, యంగ్ ఐపీఎస్ ఆఫీసర్ రాజీనామా చేసి వెళ్లిపోయాడని, . కేంద్రానికి వెళ్లడానికి ఎన్వోసీ ఇవ్వకపోవడంతో చంద్రబాబుతో పడలేక రాజీనామా చేసి వెళ్లిపోయాడని చెప్పారు.. ఏ ప్రభుత్వంలో అయినా పోలీస్ వ్యవస్థ గట్టిగా ఉంటే, నేరస్తులు రాష్ట్రాన్ని వదిలి వెళ్లిపోతారు. కానీ ఇక్కడ మాత్రం మంచి పోలీసులు రాష్ట్రాన్ని వదిలేసి వెళ్లిపోతున్నారని ఎద్దేవా చేశారు.

**బీసీ మహిళలపై దాడులు :** కృష్ణా జిల్లా గుడివాడలో జడ్పీ ఛైర్మన్. బీసీ. నా సోదరి హారిక. టీడీపీ సైకోలు. కర్రలు, రాళ్లతో దాడి చేశారు. అసలు ఆమె చేసిన తప్పేమిటి? ఎందుకు ఆమె మీద దాడి చేశారు? ఎందుకు దుర్భాషలాడారు?. చంద్రబాబు చేసిన మోసాలు నిలదీయడం తప్పా? రీకాలింగ్ ఆఫ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో కార్యక్రమానికి ఆమె వెళ్తుంటే దాడి చేశారు. సా.5 గం.కు దాడి మొదలై, 6.30 వరకు కొనసాగింది. ఆమెను, ఆమె భర్తను కారులో ఉంచి తిడుతూ, కొడుతూ, కారు అద్దాలు ఎవిధ్వంసం చేశారు. ఇవన్నీ పోలీసుల సమక్షంలోనే జరిగినా, వారు ప్రేక్షకపాత్ర పోషించారని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రాష్ట్ర అభివృద్ధికి జగనే అడ్డు



**● ఐదేళ్ల పాలనలో పోలీస్ వ్యవస్థను అడ్డంపెట్టుకొని వేలమందిపై తప్పుడు కేసులు పెట్టించి వేధించావు ● గవర్నర్ పేరు మీద అప్పులు చేసిన జగన్‌కు అప్పుల గురించి మాట్లాడే హక్కే లేదు ● మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈ రోజు ఉదయం 11 గంటల నుంచి రెండు గంటల పాటు జగన్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టాడు. అంతా చూస్తుంటే పాత సినిమాలో రాజనాల క్యారెక్టర్ గుర్తుకువస్తుందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు విమర్శలు చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో హత్యలు, దౌర్జన్యాలు చేసి నేడు ఏం తెలియనట్టు ప్రెస్ మీట్ లో కూర్చుకున్నాడు. వైసీపీ కార్యాలయాన్ని స్టూడియోగా మార్చుకోవచ్చు. వైసీపీ అధికారంలో ఉన్నప్పు ప్రజా స్వామ్యంలో ఉన్నామా అనే ఆలోచన వచ్చేది. నిరంకుశత్వంగా పరిపాలన సాగించాడు. 11 సీట్లకే పరిమితం చేసినా ప్రజలు ఇలాంటి తీర్పు ఎందుకు ఇచ్చారన్న ఆలోచన కూడా జగన్ చేయడం లేదు. ఇంకా అదే దోరణిలో మాట్లాడుతున్నాడు. 11 సీట్లు ఇచ్చారు అయినా సిగ్గు రాలేదు కదయ్యా జగన్. అవసానదశలో ఉన్న పార్టీని బతికించుకోవాలనే ఆలోచనతో జగన్ మీడియా ముందుకు వస్తున్నారు. ప్రజలు నీకు ఆరోజే చెప్పుతో కొట్టినట్టు తీర్పు ఇచ్చారు. ఒక్క ఛాన్స్ ఇస్తే ప్రజలకు నరకం చూపించావ్. మళ్లీ నువ్వు వచ్చే పరిస్థితులు లేవు.

**పోలీస్ వ్యవస్థపై మాట్లాడే హక్కు జగన్ కు లేదు:** పోలీసులపై మాట్లాడేందుకు సిగ్గు ఉండాలి. నేడు నిజాయతీగా పోలీస్ వ్యవస్థ పనిచేస్తుంటే వారిపై విమర్శలు చేయడం సిగ్గులేని తనం. డీఐజీని పట్టుకొని మాఫియా డాన్ అంటావ్. గతంలో చీటికి మాటికి వచ్చే పోలీస్ సంఘాలు నేడు ఎందుకు మౌనంగా ఉంటున్నాయి. మాజీ ఐపీఎస్ సిద్దార్థ కౌశల్ స్వచ్ఛందంగా రాజీనామా చేస్తే దాన్ని రాజకీయం చేస్తున్నావ్. నీ పాలనలో పోలీస్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశావు అది అందరికి తెలుసు. సొంత పార్టీ ఎంపీని ఏ విధంగా కొట్టి హింసించావో అందరం చూశాం. నీ కక్ష సాధింపు చర్యల కోసమే ఐదేళ్ల పాటు పోలీస్ వ్యవస్థను వాడుకున్నావు. చెట్లు తొగలించడం, పరదాలు కట్టేందుకు, ప్రతిపక్షాలను వేధింపులకు గురిచేసేందుకు పోలీస్ వ్యవస్థను వాడుకున్నావు. 25వ ర్యాంకు ఉన్న వ్యక్తికి కేవలం నీ సామాజికవర్గం అయినందుకు డీజీపీని చేసి అడ్డంగా దోపిడీలు చేశావు. నిన్ను నమ్ముకుంటే పోలీసులకు ఏం లభించింది. రామాంజనేయులు జైలుకు పోయాడు. ఐపీఎస్ లను జైలుకు పంపించావ్. 40 రోజులు సినిమా యాక్టర్ ను హింసించి నానా ఇబ్బందులకు గురిచేస్తే నువ్వు ఏం చేశావు. వాళ్లని అందలం ఎక్కించే ప్రయత్నం చేశావు. యువగళం పాదయాత్ర చేస్తూంటే ఆంక్షలు పెట్టి కనీసం స్టూల్ పై కూడా నిల్చొని ప్రసంగం ఇచ్చేందుకు అనుమతి ఇవ్వలేదు. అడ్డగోలుగా కేసులు పెట్టిన పనికిమాలిన ప్రభుత్వం నీది. నువ్వు పోలీసు వ్యవస్థను నేడు విమర్శలు చేస్తున్నావు. పోలీస్ వ్యవస్థను వాడుకోవడంలో నిన్ను మించిన వాడు ఎవడూ లేడు.

**ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందే నువ్వు:** దళితులను గ్రామ బహిష్కరణ చేస్తే పరామర్శకు వెళ్తున్న చంద్రబాబు గారి ఇంటి వద్ద గేట్లకు తాళ్లు కట్టి అడ్డుకుంది ఎవడు ఇదా ప్రజాస్వామ్యం అంటే. 3 సార్లు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తిని ఇంటి నుంచి బయటికి రాకుండా అడ్డుకొని ప్రజస్వామ్యాన్ని ఖూనీ చేసింది నువ్వు. రపా రపా నకరమని చెబుతన్నావ్ అసలు సిగ్గు ఉందా. సినిమాలో డైలాగులు వాడితే తప్పింటని మాట్లాడుతున్నావు. సినిమాను సినిమాలా చూడాలి కానీ ఇలా నరికితే మంచిదేగా అంటావా సిగ్గు ఉందా. ముఖ్యమంత్రిగా పనిచేసిన నువ్వు సమాజానికి ఏం చెబుతున్నావు. మొన్న ప్రెస్ మీట్ లో రపారపా నరికితే తప్పేంటని అంటావ్. నేడు అదే మట్లాడుతున్నావు.

జగన్ ఐదేళ్ల పాలనలో బీసీలను బానిసలుగా, ఎస్సీలను అంటరాని వారిగా చూశాడు. బీసీ, ఎస్సీలపై దాడులు, హత్యలు చేయించావు. ఐదేళ్ల పాలనలో బీసీలు, ఎస్సీలకు నరకం చూపించారు. నీ ఇంట్లోకి రావాలంటే బీసీ, ఎస్సీలు చెప్పులు బయట వదిలి రావాల్సిన పరిస్థితి, నువ్వు బీసీలు, ఎస్సీల గురించి మాట్లాడటం సిగ్గుచేటు. చిటికెస్తే చీకట్లో నరేకే యండని పేర్ని నాని మాట్లాడితే దాన్ని నువ్వు సమర్థిస్తున్నావు. సమాజంలో అశాంతిని సృష్టించడం, కోర్టులను తప్పుదోవ పట్టించడం, పోలీసులను వేధింపులకు గురించేయడమే నీ పని. నువ్వు కేసుల గురించి మాకు చెబుతున్నావు. దొంగ కేసులు పెట్టించండం నీకు తెలిసినంతగా ఎవరికి తెలియదు. సొంత పార్టీ ఎంపీని అరెస్ట్ చేసి థర్డ్ డిగ్రి ఇప్పించావు. 4 ఏళ్లు నియోజకవర్గానికి రాకుండా అడ్డుకున్నావు. నా సభలకు జనం బాగా వస్తున్నారని చెబుతున్నావ్. వాళ్లంతా జనం కాదు సైకో బ్యాచ్ అదంతా. సిద్ధం సభలకు వేల మందిని వచ్చి నిన్ను ఇంటికి పంపిచేందుకు సిద్ధమని చెప్పారు.

## తెలుగు రాష్ట్రాల జలవివాదాలపై
# కేంద్రం జోక్యం చేసుకోవాలి



ఏపీ స్టేట్ బ్యూరో,, సూర్యప్రధాన ప్రతినిధి : :తెలుగు రాష్ట్రాల మధ్య కొనసాగుతున్న జలవివాదాలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాల్సిందిగా సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ డిమాండ్ చేశారు. నీటి పంపిణీపై స్పష్టత లేకుండా కేవలం ప్రాజెక్టుల నిర్మాణంపై చర్చించడం రాష్ట్రాలకు నష్టం తెస్తుందని ఆయన హెచ్చరించారు. నీటి పంపిణీ విషయంలో ముందుగా నిర్ణయం తీసుకోకుండా ప్రాజెక్టులపై చర్చలు జరపడం సరైన దారి కాదు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు మిగులు జలాల వినియోగంపై ముందుగా ఓ అవగాహనకు రావాలి. నీటి వాటా తేల్చకుండా ప్రాజెక్టులు కట్టడం, తర్వాత అనుమతులు తెచ్చుకుంటామంటూ వ్యవహరించడం సమస్యను పరిష్కరించదు అని నారాయణ చెప్పారు. తెలుగు రాష్ట్రాల మధ్య సాగుతో పాటు తాగునీటి అవసరాల కోసం గోదావరి-కృష్ణ నదుల జలాల వినియోగంపై తీవ్రతరమైన అసమ్మతి నెలకొన్న సంగతి తెలిసిందే. తాజాగా కేంద్ర జలశక్తి శాఖ పిలువు మేరకు రెండు రాష్ట్రాల సీఎంలు సమావేశానికి సిద్ధమవుతుండగా, ఈ సందర్భంగా సీపీఐ నేత వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. జలాల పంపిణీ అంశం అనేది శాస్త్రీయంగా, న్యాయపరంగా పరిష్కరించాల్సినదే గానీ, రాజకీయ నిర్ణయాలతో ముడిపెట్టి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడం రెండు రాష్ట్రాల రైతులకు, ప్రజలకు ప్రమాదకరం అవుతుందని నారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం పటిష్టమైన వైఖరి తీసుకుని, రెండు రాష్ట్రాల మధ్య సమన్వయం కల్పించాల్సిన అవసరం ఉంది. ఇది తక్షణ చర్య అవసరమైన అంశం అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జలవివాదాలపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అన్నది కేంద్ర జలశక్తి శాఖ జరపనున్న సమావేశం తర్వాత స్పష్టత రానుంది.

# కోర్టుల్లో పని చేసే మసాల్చిల దినసరి వేతనం పెంపు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని వివిధ కోర్టులలో దినసరి వేతనంతో పనిచేస్తున్న మసాల్చీల దినసరి వేతనాన్ని రూ.300 నుండి రూ.570కి పెంచినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ బుధవారం అమరావతి లో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. కోర్టుల ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచడం, చిన్న చిన్న సహాయక పనులు చేసే వారు (మసాల్చిలు గా పిలువ బడుతున్నారు) దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న వేతన సమస్యను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించినట్లు మంత్రి తెలిపారు. ఇప్పటివరకు రోజుకు ఇస్తున్న రూ.300 వేతనాన్ని రూ.570 కి పెంచడమే కాకుండా వేతనాన్ని నెలలో 26 రోజుల వరకు వర్తింపచేస్తున్నట్లు న్యాయ శాఖ మంత్రి ఫరూక్ తెలిపారు. మసాల్చీలు ఇకనుండి నెలకు దాదాపు రూ.14,820 వరకు వేతనం పొందుతారని వెల్లడించారు. రోజువారి వేతనం చెల్లింపు సమస్యను పరిష్కరించి వేతనాన్ని పెంచి నెలలో 26 రోజులకు వర్తింపజేయడం పట్ల మసాల్చీలు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు మసాల్చి లు ధన్యవాదాలు తెలిపారు.

# ఏరోస్పేస్ ఇండస్ట్రీకి మంత్రి లోకేష్ ఆహ్వానం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : అమరావతి: కర్ణాటక రాష్ట్రంలోని ఏరోస్పేస్ పరిశ్రమలను మంత్రి లోకేశ్ ఏపీకి ఆహ్వానించారు. బెంగళూరు సమీపంలోని దేవనహళ్లి తాలూకాలోని చన్నరాయపట్న, చుట్టుపక్కల గ్రామాల్లో ఏరోస్పేస్ ప్రాజెక్టు కోసం చేపట్టదలచిన భూసేకరణ ప్రక్రియను కర్ణాటక ప్రభుత్వం ఉపసంహరించుకుంది. రైతుల తీవ్ర నిరసనల నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఈ ప్రకటన చేశారు. ఏరోస్పేస్ ప్రాజెక్టు కోసం 1,777 ఎకరాలను సేకరించాలని కర్ణాటక ప్రభుత్వం తొలుత ప్రణాళిక వేసింది. అయితే, ఈ ప్రాంతంలోని రైతులు, భూ యజమానులు భూసేకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. పరిశ్రమలు తరలిపోయే అవకాశం ఉన్నప్పటికీ, రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ భూసేకరణను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి సిద్దరామయ్య ప్రకటించారు. ఈ విషయం తెలిసి ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఏరోస్పేస్ పరిశ్రమల కోసం తన వద్ద మంచి పాలసీ సిద్ధంగా ఉందని తెలిపారు. ఆ పరిశ్రమవర్గాలు ఆంధ్రప్రదేశ్ వస్తే, ఆకర్షణీయమైన ఏరోస్పేస్ పాలసీతోపాటు అత్యుత్తమ స్థాయిలో ప్రోత్సాహకాలు కూడా ఇస్తున్నామన్నారు. బెంగళూరుకు సమీపంలోనే వెంటనే కేటాయించేందుకు 8,000 ఎకరాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. త్వరలోనే కలసి మాట్లాడుకుందామని ఆ పరిశ్రమలకు ఆహ్వానం పలికారు.

## ఏ తప్పు చేయలేదని జగన్ నాతో
# ఓపెన్ డిబెట్‌కు రాగలడా?



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గత వైసీపీ పాలనలో దేశమంతా డిజిటల్ పేమెంట్స్ నడుస్తుంటే... ఇక్కడ నగదు లావాదేవీలు నడిపి మద్యంలో రూ. 3500 కోట్లకు పైగా కొట్టేసి ఆ డబ్బును దూబాయికి తరలించారని సిట్ దర్యాప్తులో తెలుస్తోంది. కేంద్రం సహకారంతో దుబాయ్ లో ప్రత్యేక టీమ్ ను ఏర్పాటు చేసి ఈ అవినీతి దోషులను వెంటనే పట్టుకోవాలి. మిథున్ రెడ్డి, చెవిరెడ్డి, కసిరెడ్డిలాంటి వారు వాళ్ల నాయకుడికి తెలియకుండా ఇన్ని కోట్ల అవినీతి చేస్తారా? అసలు లబ్ధిదారు ఎవరో బయటపెట్టి వారిని సిట్ కటకటాల్లోకి నెట్టాలి... ఈ లోపు వారి పాస్ పోర్ట్ లను స్వాధీనపరుచుకొని.. ఈ అవినీతి పిట్టలు విదేశాలకు ఎగిరిపోకుండా చూడాలి. జగన్ హయాంలో తప్పుచేసిన పోలీసు అధికారులకు చట్టబద్ధంగా శిక్ష తప్పదు. చంద్రబాబు హయాంలో పోలీసులు మెడల్స్ తీసుకుంటే.. జగన్ కు సహకరించిన పోలీసులు కటకటాల్లో మగ్గుతున్నారు. మద్యంలో కొట్టేసిన డబ్బు దుబాయి చేరడానికి మధ్యవర్తిత్వం వహించింది రాజ్ కసిరెడ్డి కాదా?... ఈ రాజ్ కసిరెడ్డి ఎవరు? ఇతనికి ఈ బాధ్యతలు అప్పగించింది ఎవరు? మీరు కాదా జగన్ రెడ్డి? మీరు సై అనకుండా కసిరెడ్డి ఇది చేయగలడా? మళ్లీ ప్రెస్ మీట్ పెట్టి.. నాది సత్యహరిచంద్ర పాలన, రామ రాజ్యమని నువ్వు చెబుతుంటే ఆశ్చర్యం వేస్తుంది. రాజ్ కసిరెడ్డి దుబాయికి ఏ పేరుతో వెళ్లాడు..? ఒక మనిషి పేరుమార్చుకొని దొంగ పాస్ పోర్ట్ తో విదేశాలకు వెళ్ళి తిరిగి వచ్చాడంటే అతన్ని నీతిపరుడు అని చెబుతాడా? ఇలాంటి వ్యక్తి నీజాయితీ పరుడా? ఇలాంటి చీటర్ కు రాష్ట్ర ఖజానాను జగన్ రెడ్డి అప్పగించాడు.. దొరికిందే అదునుగా మద్యంలో వేల కోట్లు కొట్టేశాడు. దుబాయిలో శ్రావణ్ రావు కు ఉన్న ఫ్లాట్ లో ఇక్కడ నుండి తరలించిన డబ్బులను బెడ్డులా పర్చుకొని పడుకుంటున్నారట? ఆ నోట్ల కట్టలు ఎక్కడివి? మన రాష్ట్ర ప్రజలవి కాదా? ఐదు కోట్ల ప్రజల సొమ్ము కాదా? ఐదు కోట్ల ప్రజల సంక్షేమానికి వాడాల్సిన సొమ్మును జగన్ రెడ్డి పాలనలో కసిరెడ్డి ఆధ్వర్యంలో దోచుకెళ్లి దుబాయి తీసుకెళితే వారిని జగన్ సుద్దపూసలంటున్నాడు. వారి గురించి నోరు తెరవడు. మద్యం కేసులో జగన్ మౌనం అర్ధాంగికారం కాదా?.

సూర్య
విజయవాడ
గురువారం
17 జూలై 2025





# సాస్కి కింద రాష్ట్రానికి రూ.10,000 కోట్లు ఇవ్వండి

- రెవెన్యూ లోటు భర్తీ చేయండి
- కేంద్ర ఆర్థిక మంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు వినతి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రాల మూలధన పెట్టుబడులకు అందించే ఆర్థిక సాయం పథకం సాస్కి కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్కు అదనంగా రూ. 10,000 కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ను కోరారు. బుధవారం రెండో రోజు ఢిల్లీ పర్యటనలో భాగంగా నిర్మలా సీతారామన్తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్కు ఆర్థిక సహాయం కోరుతూ వినతిపత్రం అందించారు. 16వ ఆర్థిక సంఘానికి రెవెన్యూ లోటును భర్తీ చేయాలని కోరుతూ ఏపీ ప్రభుత్వం ఇచ్చిన వినతిని అంగీకరించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. విభజన కారణంగా రాష్ట్రం ఇప్పటికీ ఆర్థిక వనరుల లోటును ఎదుర్కొంటోందని ముఖ్యమంత్రి వివరించారు.

**గ్రాంటుగా అమరావతికి రెండో విడత సాయం :** అమరావతి నిర్మాణానికి మొత్తం రూ.79,280 కోట్ల నిధులు అవసరం కాగా, ప్రస్తుతం రూ.44,351 కోట్ల విలువైన పనులు ప్రారంభించామని నిర్మలా సీతారామన్కు ముఖ్యమంత్రి తెలిపారు. వీటికి సంబంధించి ఇప్పటికే రూ.26,000 కోట్ల నిధులు సమీకరించనట్టు వెల్లడించారు.

రాజధాని నిర్మాణానికి ఇంకా నిధుల అవసరం ఉందని కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించారు. అమరావతికి రెండో విడతగా ఇచ్చే నిధులను గ్రాంటు రూపంలో ఇవ్వాలని కోరారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సహకరిస్తున్న కేంద్రానికి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రాజెక్టులకు అనుమతులివ్వండి

- కేంద్ర మంత్రితో తెలుగు సీఎంల సమావేశం
- గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు అనుసంధానం సింగిల్ పాయింట్ అజెండాను ప్రతిపాదించిన ఏపీ
- 13 అంశాలను ప్రతిపాదించిన తెలంగాణ
- ఇరు రాష్ట్రాల ప్రతిపాదనలను అజెండాలో చేర్చిన కేంద్ర ప్రభుత్వం
- ఈ భేటీకి ఏపీ, తెలంగాణ జలవనరుల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్కుమార్రెడ్డి, ఇరు రాష్ట్రాల సీఎస్లు, జలవనరుల శాఖ కార్యదర్శులు, ఇంజినీర్లు హాజరు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్తో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం న్యూఢిల్లీలో జరిగింది సీఎంలు నారా చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి, ఇరు రాష్ట్రాల నీటి పారుదల శాఖ మంత్రులు, సీఎస్లతోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. గోదావరి బనకచర్ల సింగిల్ పాయింట్ను ఎజెండాలో ఏపీ ప్రభుత్వం పెట్టింది. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు అనుసంధానం సింగిల్ పాయింట్ అజెండాను ఏపీ.. 13 అంశాలను తెలంగాణ ప్రతిపాదించాయి. ఇరు రాష్ట్రాల ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం అజెండాలో చేర్చింది. ఈ భేటీకి ఏపీ, తెలంగాణ జలవనరుల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్కుమార్రెడ్డి, ఇరు రాష్ట్రాల సీఎస్లు, జలవనరుల శాఖ కార్యదర్శులు, ఇంజినీర్లు హాజరయ్యారు. సమావేశానికి ముందు ఆయా రాష్ట్రాల అధికారులతో ఇరువురు సీఎంలు సమావేశమయ్యారు. భేటీలో లేవనెత్తాల్సిన అంశాలు, సాంకేతికంగా ఇవ్వాల్సిన సమాధానాలపై చర్చించారు. సీఎంలు తమ అధికారిక నివాసాల్లో సుమారు గంటన్నరపాటు సీఎస్లు, నీటిపారుదలశాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం 13 అంశాలను ఎజెండాలో పెట్టింది. పాలమూరు -రంగారెడ్డి, డిండి, సమ్మక్క సాగర్, ప్రాణహిత - చేవెళ్ల సహా పలు కీలక ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం కోరుతుంది.

### ఏపీ ప్రభుత్వ ఎజెండా

1. గోదావరి - బనకచర్ల లింకు ప్రాజెక్టుపై చర్చ

తెలంగాణ ప్రభుత్వ ఎజెండాలోని 13 అంశాలు

1. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, డిండి ఎత్తిపోతల పథకానికి అనుమతులు ఇవ్వాలి
2. శ్రీశైలం నుంచి వేరే బేసిన్కు నీటి తరలింపు పనులను వెంటనే ఆపేయాలి.
3. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణ ప్రారంభించిన ప్రాజెక్టులకు సహకరించేలా కృష్ణా ట్రిబ్యునల్లో మద్దతుగా వాదించేలా ఏపీని ఒప్పించాలి.

### బనకచర్లతో ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం ఉండదు : ఏపీ



గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు అనుసంధానం సింగిల్ పాయింట్ అజెండాను ప్రతిపాదించిన ఏపీ.. ఈ ప్రాజెక్టు లక్ష్యాలను నివేదిక రూపంలో సమర్పించింది. సముద్రంలో వృథాగా కలిసే జలాలనే వినియోగిస్తామని వివరించింది. ఈ సందర్భంగా గోదావరిలో వందేళ్ల సరాసరి ప్రవాహాల గణాంకాలను పేర్కొంది. ఏటా 3వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని తెలిపింది. బనకచర్ల ద్వారా గరిష్ఠంగా 200 టీఎంసీలే తరలిస్తామని వివరించింది. ఈ ప్రాజెక్టు వల్ల ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం ఉండదని..11 ఏళ్లుగా తెలంగాణలో కట్టిన ఏ ప్రాజెక్టుకూ అభ్యంతరం చెప్పలేదని పేర్కొంది. దిగువ రాష్ట్రంగా తమ చర్యలను తెలంగాణ, కేంద్ర ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరింది.



### తెలంగాణ ప్రతిపాదించిన 13 అంశాలివే..

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, డిండి ఎత్తిపోతల పథకానికి అనుమతులు ఇవ్వాలి. శ్రీశైలం నుంచి వేరే బేసిన్కి ఆంధ్రప్రదేశ్ నీటి తరలింపు పనులను వెంటనే ఆపేయాలి. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రారంభించిన ప్రాజెక్టులకు సహకరించేలా కృష్ణా ట్రిబ్యునల్లో మద్దతుగా వాదించేలా ఏపీని ఒప్పించాలి. కృష్ణానదీ జలాలను వేరే బేసిన్కు తరలించకుండా కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు చర్యలు తీసుకునేలా ఆదేశించాలి. కృష్ణా జలాలను అక్రమ తరలింపును అడ్డుకునేందుకు టెలిమెట్రీలను ఏర్పాటు చేసేందుకు ఏపీ అంగీకరించాలి. తుంగభద్ర బోర్డు నీటి తరలింపుపై చర్చించాలి. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకంపై ఎన్జీటీ ఉత్తర్వులను అమలు చేసే విధంగా కేంద్ర జలశక్తి శాఖ చర్యలు తీసుకోవాలి. ఈ పథకంపై చట్టపరంగానే ముందుకు వెళ్లాలి. శ్రీశైలం కుడి కాలువ ద్వారా ఎక్కువ నీటి తరలింపును నియంత్రించాలి. శ్రీశైలం ప్రాజెక్టులో కొత్త ప్రాజెక్టులు హంద్రీనీవా, వెలిగొండ, గురు రాఘవేంద్ర నిర్మాణాలను నియంత్రించాలి. శ్రీశైలం డ్యాం సేఫ్టీకి తగిన చర్యలు తీసుకోవాలి. శ్రీశైలం నుంచి నీటి తరలింపు ద్వారా విద్యుత్ ఉత్పత్తికి తీవ్ర విఘాతం కలుగుతోంది.. దీనిని అడ్డుకోవాలి. పోలవరం ప్రాజెక్టు తరహాలోనే ఇచ్చంపల్లి ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలి. ఇచ్చంపల్లి నుంచి కావేరికి గోదావరి జలాల తరలింపుకు మేము సిద్ధం. అందులో 200 టీఎంసీల నీటిని వాడుకునేందుకు అనుమతులు ఇవ్వాలి. సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలి.

ప్రాణహిత-చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టుకు ఏఐబీపీ కింద నిధులు ఇవ్వాలి. మహారాష్ట్ర ప్రభుత్వంతో కేంద్ర ప్రభుత్వమే చర్చలు జరిపి తుమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి సహకరించాలి.



## ఏరోస్పేస్ ఇండస్ట్రీకి మంత్రి లోకేష్ ఆహ్వానం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : అమరావతి: కర్ణాటక రాష్ట్రంలోని ఏరోస్పేస్ పరిశ్రమలను మంత్రి లోకేశ్ ఏపీకి ఆహ్వానించారు. బెంగళూరు సమీపంలోని దేవనహళ్లి తాలూకాలోని చన్నరాయపట్న, చుట్టుపక్కల గ్రామాల్లో ఏరోస్పేస్ ప్రాజెక్టు కోసం చేపట్టదలచిన భూసేకరణ ప్రక్రియను కర్ణాటక ప్రభుత్వం ఉపసంహరించుకుంది. రైతుల తీవ్ర నిరసనల నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఈ ప్రకటన చేశారు. ఏరోస్పేస్ ప్రాజెక్టు కోసం 1,777 ఎకరాలను సేకరించాలని కర్ణాటక ప్రభుత్వం తొలుత ప్రణాళిక వేసింది. అయితే, ఈ ప్రాంతంలోని రైతులు, భూ యజమానులు భూసేకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. పరిశ్రమలు తరలిపోయే అవకాశం ఉన్నప్పటికీ, రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ భూసేకరణను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి సిద్దరామయ్య ప్రకటించారు. ఈ విషయం తెలిసి ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఏరోస్పేస్ పరిశ్రమల కోసం తన వద్ద మంచి పాలసీ సిద్ధంగా ఉందని తెలిపారు. ఆ పరిశ్రమవర్గాలు ఆంధ్రప్రదేశ్ వస్తే, ఆకర్షణీయమైన ఏరోస్పేస్ పాలసీతోపాటు అత్యుత్తమ స్థాయిలో ప్రోత్సాహకాలు కూడా ఇస్తున్నామన్నారు. బెంగళూరుకు సమీపంలోనే వెంటనే కేటాయించేందుకు 8,000 ఎకరాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. త్వరలోనే కలసి మాట్లాడుకుందామని ఆ పరిశ్రమలకు ఆహ్వానం పలికారు.

## నూర్ భాషాల సమస్యలకు
# పరిష్కారం ఎక్కడ?

- తెలుగుదేశం పార్టీ గత ఎన్నికలలో పనిచేశాం
- తమపై నేడు నిర్లక్ష్యం ఎందుకు?
- నూర్ భాష కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యలేదెందుకు?
- నూర్ భాషా సంఘం కడప జిల్లా అధ్యక్షులు సుంకేసుల భాష



ఒంటిమిట్ట,మేజర్ న్యూస్;నూర్ భాషాలకు తెలుగుదేశం పార్టీ అన్యాయం చేస్తున్నదనీ కడప జిల్లా నూర్ భాషా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మరియు ఒంటిమిట్ట మండలం మంటపంపల్లి ఎంపీటీసీ. సుంకేసుల భాష తెలియజేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ టిడిపి ఇచ్చిన హామీ ప్రకారం నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ ప్రకటించక పోవడానికి గల కారణం అర్థం కావడం లేదని. చట్ట సభల్లో నూర్ భాషాలకు అసెంబ్లీ అభ్యర్థిని ప్రకటిస్తామన్న విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఈరోజు కార్పొరేషన్ ప్రకటించే హోదాలో కూడా లేరా అని ఆయన ప్రశ్నించారు.నూర్ భాషా సమస్యలు పరిష్కరించడం లో వారికి భరోసా ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని, నూరు భాష జన గణన మొదలుపెట్టాం. తెలుగుదేశం పార్టీ మాకు అన్యాయం చేస్తే 2029 నూర్ భాషా ఓట్ బ్యాంక్ 10 లక్షలు ఓట్లను నష్ట పోవాల్సి వస్తుందనీ, బీసీల పార్టీ అని చెప్పుకుంటూ బీసీలకు అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదనీ, వెంటనే కార్పొరేషన్ చైర్మన్ ప్రకటించి నూర్ భాషా జనాభా లెక్కల ప్రకారం మాకు ప్రతి 100 కుటుంబాలకు ఒక షాదిఖానా ఏర్పాటు చేయాలనీ, అదేవిధంగా ప్రతి స్మశాన వాటికకు మూడు ఎకరాల స్థలాన్ని ప్రకటించాలనీ, తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటి నుంచి నూర్ భాషాలు తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచి విజయానికి దోహదపడుతూనే ఉన్నారనీ, ఇది తెలుగుదేశం పార్టీ గమనించి వెంటనే మాకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని విద్యాశాఖ మంత్రి మనవి చేస్తున్నామన్నారు. గత ఎన్నికలలో మూకుమ్మడిగా తెలుగుదేశం ఆధ్వర్యంలో కుటుంబ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చామని, కావున ఇచ్చిన మాట ప్రకారం నూర్ భాషా లకు తగిన న్యాయం చెయ్యాలని ఆయన కోరారు.

# పొగాకును రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయడం ఇదే తొలిసారి

- పొగాకు, కోకో, మామిడి రైతులకు అండగా కూటమి ప్రభుత్వం
- పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రులు గొట్టిపాటి, అచ్చెన్న



అద్దంకి : పొగాకు రైతులకు బాసటగా నిలిచేందుకు అద్దంకి నియోజకవర్గంలోని సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతన నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, వ్యవసాయ శాఖ మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు కలిసి బుధవారం ప్రారంభించారు. రైతులు తీసుకొచ్చిన నల్లబర్లీ పొగాకును ఇరువురు మంత్రులు పరిశీలించారు. అనంతరం సంతమాగులూరు నూతన మార్కెటింగ్ యార్డు కమిటీ ఛైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... కమిటీ సభ్యులు పదవులను అలంకరణగా భావించకుండా.. బాధ్యతగా తీసుకొని ప్రజల కోసం పని చేయాలని కోరారు. రాష్ట్రంలో ఈ ఏడాది పొగాకు, కోకో, మామిడి అధిక దిగుబడి వచ్చాయి. దీంతో రైతులకు మార్కెట్ లో సరైన ధర దక్కలేదు. రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. పొగాకు కొనుగోలు కోసం ప్రభుత్వం రూ. 270 కోట్లు కేటాయించింది. దేశ చరిత్రలో పొగాకు కొనుగోళ్లను రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టడం ఇదే తొలిసారి. మామిడికి కిలోకు రూ. 4 ఇచ్చి రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకుంది. అని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు.

ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు ఒక్క సంతకంతో రూ. 3వేల పెన్షన్ ను రూ.4 వేలకు పెంచడంతో పాటు, రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల మందికి పింఛన్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. కేవలం పెన్షన్ల కోసమే రూ.33,000 కోట్లు వెచ్చిస్తోందని స్పష్టం చేశారు. దీపం పథకంతో ఉచిత గ్యాస్ అందించడంతో పాటు ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్ సౌకర్యాన్నికూడా కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. తల్లికి వందనంలో భాగంగా రూ.15,000 తల్లుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అచ్చెన్నాయుడుతో కలిపి వైసీపీ ప్రభుత్వంపై అలుపెరగని పోరాటం చేశామని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. 18 మంది టీడీపీ ఎమ్మెల్యేలు రాష్ట్ర ప్రజల పక్షాన 154 మందితో ఐదేళ్లు పోరాడామన్నారు. 70 శాతం పూర్తయిన పోలవరాన్ని జగన్ ఐదేళ్లు పట్టించుకోలేదని తెలిపారు. దీంతో పోలవరం వ్యయం నేడు రెట్టింపు అయ్యిందని విమర్శించారు. వెయ్యి మెగావాట్ల పోలవరం విద్యుత్ కేంద్రాన్ని నిర్లక్ష్యం చేసి నాశనం చేసినట్లు విమర్శించారు. జగన్ రెడ్డి మాటలు విని వైసీపీ కార్యకర్తలు బెట్టింగుల్లో ప్రాణాలు తీసుకున్నారని అన్నారు. వారి పరామర్శ కోసం జగన్ రెడ్డి రోడ్డు మీదకు వస్తున్నాడని ఎద్దేవా చేశారు. సొంత కారు కింద పల్నాడు ప్రాంత కార్యకర్త పడినా... పక్కన పడేసి వెళ్లిపోవడం, ప్రజల పట్ల జగన్మోహన్ రెడ్డి బాధ్యతను తెలియజేస్తుందని చెప్పారు. ఎవరు సీఎంగా ఉంటే అందరికీ మంచి జరుగుతుందో ప్రజలకు తెలుసని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే అద్దంకి నియోజకవర్గంలో సుమారు రూ.3 కోట్లకు పైగా వెచ్చించి కాలువలకు మరమత్తులు చేపట్టామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అద్దంకి పరిధిలో రైతులు ఎక్కువగా ఎన్ఎస్పీ కెనాల్ పైనే ఆధారపడి ఉన్నారని తెలిపారు. ఐదేళ్ల వైసీపీ హయాంలో పూడికను కూడా తీయలేదన్న గొట్టిపాటి... కూటమి ఏడాది పాలనలోనే అద్దంకి నియోజకవర్గంలో మైనర్లతో మేజర్లకూ మరమత్తులు చేసి వ్యవసాయ సీజన్ లో రైతులకు ఇబ్బందులు లేకుండా చేశామన్నారు.

**జగన్మోహన్ రెడ్డి రాజకీయాలకు అనర్హుడు...:** జగన్మోహన్ రెడ్డి రాజకీయాలకు అనర్హుడని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. సంతమాగులూరు పొగాకు కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైసీపీ హయాంలో తనను, చంద్రబాబు నాయుడుని కక్ష కట్టి మానసికంగా హింసించి జైలుపాలు చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మద్యం తయారు చేసింది, అమ్మింది కూడా జగనే అన్నారు. మద్యం కుంభకోణం ద్వారా రూ.32 వేల కోట్లు దోచుకున్నారని అచ్చెన్నాయుడు ఆరోపించారు. అధిక దిగుబడి పంటల విషయంలో అన్నదాతలు ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు. పొగాకు అధిక దిగుబడి, బర్లీ పొగాకు విషయాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తన దృష్టికి తీసుకు రాగానే సీఎం చంద్రబాబుకు చెప్పానని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వెంటనే పొగాకు కొనుగోళ్లకు రూ.270 కోట్లు విడుదల చేశారన్నారు. అదే విధంగా కోకో పంటకు అదనంగా రూ.50, మామిడి పంటకు అదనంగా రూ.4 ఇచ్చి రైతులకు ఇబ్బంది లేకుండా వారిని ఆదుకుని.. పంట కొనుగోలుకు ఉన్న ఇబ్బందులను తొలగించామన్నారు. అదే విధంగా మంత్రి గొట్టిపాటి తన దృష్టికి తీసుకు వచ్చిన గోడౌన్లు, మిర్చి యార్డ్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలతో పాటు ఏఎంసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## కోర్టుల్లో పని చేసే మసాల్చిల దినసరి వేతనం పెంపు

- రోజువారి వేతనం రూ. 300 నుంచి రూ. 570కి పెంపు
- నెలలో 26 రోజులకు వర్తింపు
- రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని వివిధ కోర్టులలో దినసరి వేతనంతో పనిచేస్తున్న మసాల్చీల దినసరి వేతనాన్ని రూ.300 నుండి రూ.570కి పెంచినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ బుధవారం అమరావతి లో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. కోర్టుల ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచడం, చిన్న చిన్న సహాయక పనులు చేసే వారు (మసాల్చిలు గా పిలువ బడుతున్నారు) దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న వేతన సమస్యను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించినట్లు మంత్రి తెలిపారు. ఇప్పటివరకు రోజుకు ఇస్తున్న రూ.300 వేతనాన్ని రూ.570 కి పెంచడమే కాకుండా వేతనాన్ని నెలలో 26 రోజుల వరకు వర్తింప చేస్తున్నట్లు న్యాయ శాఖ మంత్రి ఫరూక్ తెలిపారు. మసాల్చీలు ఇకనుండి నెలకు దాదావు రూ.14,820 వరకు వేతనం పొందుతారని వెల్లడించారు. రోజువారి వేతనం చెల్లింపు సమస్యను పరిష్కరించి వేతనాన్ని పెంచి నెలలో 26 రోజులకు వర్తింపజేయడం పట్ల మసాల్చీలు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు మసాల్చి లు ధన్యవాదాలు తెలిపారు.

# అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే



విజయవాడ, మేజర్న్యూస్: ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ మహిళా సంఘం అధ్యక్షురాలు కల్లూరు శ్రీవాణి ఆధ్వర్యంలో బుధవారం విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారికి ఆషాఢమాస సారె సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీవాణి మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుండి అమ్మవారికి ఆషాఢమాస సారె సమర్పించడం ఆనవాయితీగా మారిందని అన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పాడిపంటలతో, చేతివృత్తులతో సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన మహిళా సంఘం నేతలతో అమ్మవారికి పసుపు కుంకుమ, స్వీట్స్, పళ్ళు, చీర జాకెట్ అమ్మవారికి సమర్పించామని తెలిపారు.

అనంతరం విచ్చేసిన మహిళలందరికీ పసుపు కుంకుమ ప్రసాదాలు అందించారు. విచ్చేసినవారందరికి దేవస్థానం అధికారులు దర్శనం ఏర్పాట్లు చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. రూంజ వాయిద్యంతో కొండపైకి చేరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్లు తోలేటి శ్రీకాంత్, సింహాద్రి కనకాచారి, రాష్ట్ర నాయకులు గోకవరం శ్రీనివాస్, మహేశ్వరి గారుమేడపు ప్రసాద్, సిద్దు చిరంజీవి ఆచారి, జావ్వాది సుధీర్, ప్రసాద్, మహిళా సంఘ నేతలు విజయలక్ష్మి, హేమలత, జగదీశ్వరి, చైతన్య తదితరులు వివిధ జిల్లా నుంచి వచ్చిన సోదరీమణులు సుమారు 500 మంది వరకు పాల్గొన్నారని తెలిపారు. ఈసందర్భంగా విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ మాట్లాడుతూ సంఘ మహిళలందరూ కలిసి అమ్మవారికి సారె సమర్పించడం ఎంతో సంతోషంగా ఉందని, అమ్మవారి దయవల్ల ప్రజలంతా సుఖసంతోషాలతో ఉంటారని తెలుపుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు, సంఘ సభ్యులకు అభినందనలు తెలిపారు.

# టీడీపీ హయాంలోనే కోనసీమ అభివృద్ధి

- రాష్ట్రంలో గత 5 ఏళ్లలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ఏడాది పాలనలోనే చేశాం
- రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా చెప్పిన హామీలన్నీ అమలు చేస్తున్నాం
- 5 ఏళ్ల వైసీపీ పాలనలో జగన్ అన్ని వర్గాల ప్రజలను వంచన చేశారు
- మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి

డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ / అల్లవరం, జూలై 16 : రాష్ట్రంలో గత 5 ఏళ్లలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ఏడాది పాలనలోనే చేశామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. బుధవారం నాడు డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి డా.స్వామి పాల్గొన్నారు. ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావుతో కలిసి గ్రామంలో గడపగడపకు తిరుగుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.

అనంతరం మంత్రి డా. స్వామి మాట్లాడుతూ.....



రాష్ట్రంలో జగన్ రెడ్డి గత ఐదేళ్ల పాలన కాలంలో జరగని అభివృద్ధి కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే చేసిందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నామన్నారు. కోనసీమలో అభివృద్ధి అంతా టిడిపి హయాంలోనే జరిగిందన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాలను వంచన చేసి విధ్వంసం వినాశనం వైపు రాష్ట్రాన్ని తీసుకెళ్లారన్నారు. నవరత్నాల పేరుతో నవ మోసాలు చేసి రాష్ట్రంలో ఉన్న సహజ వనరులన్నిటిని వైసీపీ నాయకులు లూటీ చేశారని దుయ్యబట్టారు.

జగన్ సాగించిన విధ్వంసకర పాలన ఫలితంగానే రాష్ట్ర ప్రజలు 11 సీట్లు ఇచ్చి పక్కన కూర్చో పెట్టారని అన్నారు. అయినా జగన్ వ్యవహార శైలిలో మార్పు రాలేదని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఎద్దేవా చేశారు.

BRANCH SHIFTING

మా విలువైన కస్టమర్ల కోసం, మా VISAKHAPATNAM – MADHURAWADA బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 16.10.2025 నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

Muthoot Finance Ltd
Ground Floor, D.NO:18-107/3/1,
Nagarampalem Road,
Madhurawada, Visakhapatnam District,
Andhra Pradesh State, Pin – 530048.
Phone No : 09188904273 / 09633565685.
Email id - mgmad1907@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

సూర్య
విజయవాడ
గురువారం
17 జూలై 2025
4
సంపాదకీయం
suryaeditpage@gmail.com

# అగ్రరాజ్యం ... అప్పులపాలు!

అమెరికా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఒక కేంద్ర శక్తిగా భావించబడుతుంది. ఈ దేశం డాలర్ కరెన్సీ ఆధారంగా ప్రపంచాన్ని ప్రభావితం చేస్తోంది. అమెరికా ప్రభుత్వ బాండ్లలో ప్రపంచ దేశాలు, అంతర్జాతీయ సంస్థలు, పెట్టుబడిదారులు అధిక మొత్తంలో డబ్బులు పెట్టుబడి పెట్టడం ద్వారా ఈ దేశంపై గణనీయమైన భరోసా ఏర్పడింది. కానీ గత కొన్ని దశాబ్దాలుగా అమెరికా అప్పుల భారం అధికమవుతూ వస్తోంది. ఈ అప్పులు పెరుగుదల వలన ఆ దేశ ఆర్థిక శక్తి మెల్లగా క్షీణిస్తోంది. ఇది అక్కడి జీడీపీ వృద్ధిని ప్రస్తుతానికి మందగించేట్లు చేస్తోంది. ఇప్పటికే అమెరికా జాతీయ అప్పు 35 ట్రిలియన్ డాలర్లకు పైగా పెరిగింది. ఇది ఆ దేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) కంటే ఎక్కువగా ఉంది. గణాంకాల ప్రకారం, అమెరికా తలసరిగా చూస్తే ప్రతి పౌరుడికి సుమారు లక్ష డాలర్లకు పైగా అప్పుగా లెక్కవుతుంది. ఇది కేవలం ప్రభుత్వ ఖర్చుల తీరులోనే కాకుండా, దేశీయ పెట్టుబడులపై కూడా ప్రభావం చూపుతోంది. ఈ అప్పులు ప్రభుత్వ వార్షిక బడ్జెట్లో పెద్ద భాగాన్ని వడ్డీ చెల్లింపులకు కేటాయించేటట్లు చేస్తున్నాయి. ఫలితంగా, ఆరోగ్యం, విద్య, మౌలిక వసతుల కోసం ఖర్చుచేయాల్సిన నిధులు తక్కువవుతున్నాయి.

అమెరికా అప్పుల భారం పెరగడానికి ప్రధాన కారణాల్లో ఒకటి కరోనా మహమ్మారి. వ్యాపారాలు మూతపడ్డప్పుడు, ప్రజలకు నేరుగా డబ్బు జమ చేయడం, సంస్థలకు మద్దతు ఇవ్వడం, ఆరోగ్య రంగంలో అత్యధిక ఖర్చులు పెట్టడం వల్ల అమెరికా అప్పు నిమిషాల వ్యవధిలోనే ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేరింది. అంతేకాక, ట్రంప్ పరిపాలనలో తీసుకున్న పన్ను తగ్గింపులు కూడా అప్పును పెంచేలా చేశాయి. కార్పొరేట్ పన్నులు తగ్గింపు ద్వారా పెద్ద కంపెనీలు తక్కువ పన్ను చెల్లించగా, ఆ మేరకు ప్రభుత్వ ఆదాయం తగ్గింది.

ఇక అమెరికా అప్పులు ఎక్కువైపోవడం వల్ల వడ్డీ చెల్లింపుల భారం కూడా భారీగా పెరిగింది. ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పెంచిన తరువాత ప్రభుత్వం అప్పులపై చెల్లించాల్సిన వడ్డీ భారీగా పెరిగింది. ఈ వడ్డీని చెల్లించడానికే వేల కోట్లు ఖర్చవుతున్నాయి. ఇది ప్రభుత్వానికి అప్పు వలయంలో చిక్కుకునేలా చేసింది. పైగా, ఇప్పుడు అమెరికా కొత్తగా అప్పులు తీసుకోవాలంటే అంతర్జాతీయంగా పెట్టుబడిదారులు అధిక వడ్డీ రేట్లు కోరుతున్నారు. ఈ పరిస్థితి అమెరికా జీడీపీ వృద్ధికి అవరోధంగా మారింది. గతంలో 3% వరకు ఉండే జీడీపీ వృద్ధి రేటు ఇప్పుడు 1.5%-%2%కి పరిమితం అవుతోంది. అంతేకాక, భారీగా డబ్బు ముద్రించడం వల్ల ద్రవ్యోల్బణం అదుపు తప్పుతోంది. ఇది అక్కడి మధ్యతరగతి ప్రజల జీవితాన్ని దెబ్బతీస్తోంది. బీమా, విద్య, ఆరోగ్య ఖర్చులు అధికమవుతున్నాయి. పైగా, ఫెడరల్ ప్రభుత్వం ఎక్కువగా అప్పు తీసుకోవడం వలన ప్రైవేట్ సంస్థలు మార్కెట్లో డబ్బు తీయలేక పోతున్నాయి. దీనివల్ల ఉపాధి అవకాశాలు తగ్గుముఖం పడుతున్నాయి.

ఈ పరిస్థితి కేవలం అమెరికాకే పరిమితం కాకుండా ప్రపంచ దేశాలను కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. ఎందుకంటే ప్రపంచ దేశాలు భారీగా అమెరికా ట్రెజరీ బాండ్లలో పెట్టుబడి పెట్టాయి. ముఖ్యంగా చైనా, జపాన్, భారత్ వంటి దేశాలు అమెరికా అప్పు పత్రాలను కొనుగోలు చేశాయి. అమెరికా ఎప్పుడు వీటిపై వడ్డీ చెల్లించలేకపోయినా లేదా ఆర్థిక సంక్షోభంలోకి వెళ్ళినా, వీటి విలువ తగ్గిపోతుంది. ఇది ఆ దేశాలకు నష్టంగా మారుతుంది. ఇంకొక ముఖ్యమైన అంశం, ప్రపంచ టెక్నాలజీ పరిశ్రమలో అమెరికా ఆధిపత్యం కలిగి ఉంది. గూగుల్, ఆపిల్, మైక్రోసాఫ్ట్, టెస్లా వంటి సంస్థలు అమెరికాలోనే ఉన్నాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థ క్షీణిస్తే, ఈ కంపెనీలు రీసెర్చ్, ప్రొడక్షన్, రిక్రూట్మెంట్ వంటి విభాగాల్లో కోతలు పెట్టే అవకాశం ఉంది. దాంతో ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ రంగం మందగిస్తుంది. ఇది ప్రత్యక్షంగా భారత ఐటీ రంగంపైనా ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఇంతటి సమస్యల మధ్య ట్రంప్ తన పరిపాలనలో ఇతర దేశాలపై విధించిన టారిఫ్లను ఇప్పుడు ప్రపంచం ఓ సరదాగా చూస్తోంది. చైనాపై, మెక్సికోపై, యూరప్ దేశాలపై పన్నులు పెంచుతూ అమెరికా తన ఉత్పత్తులను రక్షించాలన్నది ట్రంప్ ఆలోచన. కానీ ఇవి తాత్కాలికంగా కొన్ని పరిశ్రమలకు మేలు చేసినప్పటికీ, చివరికి వినియోగదారులపై భారాన్ని మోపినట్టయ్యాయి. పైగా ఇతర దేశాలు కూడా ప్రతీకారం తీర్చుకునే చర్యలు తీసుకోవడంతో అంతర్జాతీయ వాణిజ్యంలో గందరగోళం ఏర్పడింది. ఇప్పుడు ఆ టారిఫ్ల ప్రభావం ఏమీ మిగలకపోవడం, అమెరికా ఇప్పటికీ ఆర్థిక ఒత్తిడిలోనే ఉండటం ట్రంప్ విధానాలపై నిష్ప్రభతను చూపిస్తుంది.

అమెరికా అప్పుల అంశం అనేది కేవలం ఆ దేశ పరిమిత సమస్య కాదు. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కూడా ప్రమాదంగా మారే అవకాశం ఉంది. ప్రపంచ దేశాలన్నీ డాలర్ ఆధారంగా తమ బజార్లను నడుపుతున్న వేళ, డాలర్ విలువ పడిపోతే ఆయా దేశాల్లో ద్రవ్యోల్బణం, పెట్టుబడుల మాంద్యం, ఆర్థిక ఉత్పత్తిలో తగ్గుదల వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఇండియా వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు అత్యధికంగా అమెరికాతో ట్రేడ్ చేస్తుండటంతో ప్రభావం మరింత తీవ్రమవుతుంది.

అమెరికా ప్రభుత్వానికి ఉన్న ఆస్తులు మరియు అందుబాటులో ఉన్న నిధులను గమనిస్తే, అవి నిజానికి దేశ సంపదకు ప్రాతినిధ్యం వహించవు. అమెరికా ఫెడరల్ ప్రభుత్వానికి భూములు, ప్రభుత్వ కార్యాలయాలు, రహదారులు, మిలటరీ సదుపాయాలు, ప్రభుత్వ సంస్థల ఆదాయం వంటి అంశాలు ఆస్తులుగా లెక్కించబడతాయి. కానీ ఇవి ప్రత్యక్షంగా అమ్ముడవకపోవడం, వీటికి మార్కెట్ విలువ ఖచ్చితంగా నిర్ణయించలేకపోవడం వల్ల అమెరికా అప్పులకు మించిన ఆస్తుల కల్పన వాస్తవానికి దూరమవుతుంది. ప్రభుత్వ ఆస్తుల విలువను వాస్తవికంగా లెక్కించాలంటే ప్రైవేట్ మార్కెట్ లెక్కలతో సరిపోల్చాలి. కానీ ఆ వివరాలు అంత సులభంగా లభించవు.

మరోవైపు అప్పుల విషయానికి వస్తే, అవి స్పష్టమైన గణాంకాలతో లభ్యమవుతాయి. అంచనా ప్రకారం, అమెరికా ఫెడరల్ ప్రభుత్వ అప్పు 2025 నాటికి సుమారు 35 ట్రిలియన్ డాలర్లను దాటి పోయింది. ఇది రోజురోజుకు పెరిగిపోతున్నదీ, ఫెడరల్ బడ్జెట్ లోతుగా లోటులోకి వెళ్తున్నదీ ఆందోళనకరమైన విషయాలు. దేశీయ ఆదాయం కంటే ఎక్కువగా ఖర్చులు చేయడం వల్ల దానికి ఎదురుగా ఆస్తుల సృష్టి లేకుండా అప్పులు పెరిగిపోతున్నాయి. దీనివల్ల ఆర్థిక స్థిరత్వం తగ్గిపోతూ, అమెరికా ఖర్చులన్నీ కేవలం అప్పుతో నడిపించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అమెరికా ఆర్థిక వ్యవస్థలో దృష్టి పెట్టాల్సిన మరో అంశం, ఫెడరల్ రెజర్వ్ సిస్టమ్ నుంచి వచ్చే మానిటరీ పాలసీ. ఫెడరల్ బ్యాంక్ వడ్డీ రేట్లు పెంచినప్పుడు, ప్రభుత్వం అప్పుపై చెల్లించాల్సిన వడ్డీ ఎక్కువవుతుంది. ఇది వార్షిక బడ్జెట్లో పెద్దశాతం వడ్డీకి కేటాయించాల్సిన దుస్థితిని తెస్తోంది. ప్రస్తుతం వడ్డీ చెల్లింపులకే సంవత్సరానికి సుమారు 1 ట్రిలియన్ డాలర్లకు పైగా ఖర్చవుతోంది. ఈ మొత్తం క్రమంగా పెరుగుతూ ఉంటే, సామాజిక భద్రతా పథకాలు, ప్రజా సంక్షేమ పథకాలకు నిధులు తగ్గిపోతాయి.

అదే సమయంలో అమెరికా ఓవైపు ఎక్కువగా డబ్బులు ముద్రిస్తూ మార్కెట్లోకి ప్రవేశపెడుతోంది. ఇది ఒకవైపు ద్రవ్యోల్బణాన్ని పెంచుతున్నదీ, మరోవైపు డాలర్ విలువను చకచకా తగ్గించే ప్రమాదం కలిగిస్తోంది. మార్కెట్లో డబ్బు ఎక్కువగా ఉన్నా, దానికి బదులుగా ఉత్పత్తులు, సేవలు పెరగకపోతే అది డబ్బు విలువను తగ్గించే ముప్పును తెస్తుంది. దీని ఫలితంగా మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా ప్రభావితమవుతారు. వారి ఆదాయం స్థిరంగా ఉన్నా, జీవిత ఖర్చులు పెరిగిపోవడం వలన వారి జీవన స్థాయి క్షీణిస్తుంది.

ఇంత వరకు అమెరికా డాలర్కు ప్రపంచ కరెన్సీగా ఉన్న విశ్వాసం వలన ఇతని ఈ అప్పులు పెద్దగా సమస్యగా మారలేదు. ఎందుకంటే ప్రపంచ దేశాలు అమెరికా కరెన్సీపై పెట్టుబడి పెట్టాయి, ట్రేడింగ్కి డాలర్ను ఉపయోగిస్తున్నాయి. కానీ అప్పుల భారం ఇలా పెరుగుతూ పోతే ఒక స్థాయికి తరచూ తాకుపోతే, అంతర్జాతీయ పెట్టుబడిదారులు అమెరికా కరెన్సీ మీద ఉన్న నమ్మకాన్ని కోల్పోవచ్చు. ఇది డాలర్ విలువను పతనానికి గురిచేస్తే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో సంక్షోభం తెచ్చే అవకాశం ఉంది.

ప్రపంచ దేశాలు తమ విదేశీ మారకద్రవ్య నిల్వల్లో ముఖ్యంగా అమెరికా ట్రెజరీ బాండ్లను నిల్వ ఉంచుతుంటాయి. ఈ బాండ్ల విలువ తగ్గితే ఆయా దేశాలకు నష్టం తప్పదు. ముఖ్యంగా చైనా, జపాన్, బ్రిటన్, జర్మనీ, భారత్ వంటి దేశాలు అమెరికా అప్పు పత్రాలలో భారీగా పెట్టుబడులు పెట్టిన దేశాలు. అమెరికా అప్పు నష్టాల్లోకి వెళితే వీరి ఆర్థిక వ్యవస్థల మీద కూడా ప్రభావం పడుతుంది.

మొత్తానికి, అమెరికా యొక్క అప్పుల పెరుగుదల అనేది ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి పెనుముప్పుగా మారుతోంది. ఒకవైపు అమెరికా వృద్ధి చెందుతున్నట్టు కనిపించినా, ఆ వృద్ధి మిగిలిన దేశాల పెట్టుబడులతో మాత్రమే కొనసాగుతుంది. కానీ అప్పులు వృద్ధికి అనుకూలించకపోతే ఆ పెట్టుబడులు వెనక్కు తగ్గే ప్రమాదం ఉంది. అమెరికా వృద్ధి అనేది ఇప్పుడు కేవలం డబ్బు ముద్రింపులపై ఆధారపడుతూ ఉంది. ఇది దీర్ఘకాలంలో ద్రవ్యోల్బణాన్ని పెంచుతుంది, మధ్యతరగతి జీవితాలను కుదించేలా చేస్తుంది. అంతేకాక, అమెరికా డాలర్ మీద ఉన్న గ్లోబల్ విశ్వాసాన్ని కూడా తగ్గిస్తుంది. ప్రపంచ దేశాల పెట్టుబడులు, అంతర్జాతీయ ట్రేడ్, టెక్నాలజీ అభివృద్ధి అన్నింటిపై దీని ప్రభావం చూపుతుంది.

ఇప్పటికైనా అమెరికా ఆర్థిక విధానాలు నిశ్చయంగా మారాల్సిన అవసరం ఉంది. అప్పులపై నియంత్రణ, వృద్ధికి అనుగుణంగా ఖర్చుల పునః సమీక్ష, పన్నుల వసూలులో సమతుల్యత ఉండాలి. లేకపోతే అమెరికా మాత్రమే కాదు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకే తీవ్ర పరిణామాలు తలెత్తే అవకాశం ఉంది. ప్రపంచాన్ని ప్రభావితం చేసే స్థాయికి ఎదిగిన అమెరికా ఇప్పుడు తన ఆర్థిక భవితవ్యాన్ని నిశ్చయించుకునే సమయంలో నిలిచింది. ఆ నిర్ణయం నేటి ప్రపంచానికి ఎంతో కీలకంగా మారనుంది.

# మోడీకి ప్రత్యామ్నాయం అవసరమా?

■ 75 ఏళ్లు పూర్తయిన తరువాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రిటైర్ అవుతారా? ■ ఒకే దారిలో దేశ అభివృద్ధి, భద్రత, అంతర్జాతీయ సంబంధాలు, ఆర్థిక వ్యూహాలు ■ మోడీ చేపట్టిన పలు సంస్కరణలు ఇప్పటికే దేశ ప్రగతికి దోహదం ■ మోడీ లాంటి ధైర్యవంతుడు, దృఢమైన నేత అవసరం ■ మహిళా బిల్లు పూర్తిగా అమలైతే, భవిష్యత్ రాజకీయాల్లో మహిళల పాత్ర కీలకం



తేజస్వి
హైదరాబాద్

ప్రస్తుతం భారత రాజకీయ వర్గాల్లో ఒక ముఖ్యమైన చర్చ సాగుతోంది, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75 ఏళ్లు పూర్తయిన తరువాత రిటైర్ అవుతారా? ఆయన స్థానాన్ని మరొకరు భర్తీ చేయగలరా? ఈ ప్రశ్నలు కేవలం వయసు లేదా పదవీ పరంగా కాకుండా, దేశ భవిష్యత్తు మార్గ దర్శకతకు సంబంధించి అంతర్భాగంగా మారాయి. దేశం ఎదుర్కొం టున్న పరిస్థితులను చూస్తే, మోదీ వంటి శక్తివంతమైన నాయకత్వం ఇంకా అవసరం అని అనిపిస్తుంది. ఎందుకంటే ప్రస్తుతం భారత్ రాజకీయంగా, ఆర్థికంగా, భద్రతాపరంగా చాలా కీలక దశలో ఉంది. ఇలాంటి సమయంలో దేశాన్ని నిలబెట్టగలగడం, అంతర్జాతీయంగా దేశ ప్రతిష్ఠను నిలుపుకోవడం, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం అన్నీ ఒకే వ్యక్తి ద్వారా సాధ్యమవుతాయంటే అది నరేంద్ర మోదీనే.

మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత భారత రాజకీయ దృక్పథం పూర్తిగా మారిపోయింది. దేశ అభివృద్ధి, భద్రత, అంతర్జాతీయ సంబంధాలు, ఆర్థికవ్యూహాలు అన్నింటినీ ఒకే దారిలో నడిపిస్తూ, దేశాన్ని దిశా బద్ధంగా ముందుకు తీసుకెళ్లారు. ఆయన చేపట్టిన పలు సంస్కరణలు ఇప్పటికే దేశ ప్రగతికి దోహదపడుతున్నాయి.

నరేంద్ర మోదీ గత పదేళ్ల పాలనలో ఎన్నో కీలకమైన నిర్ణయాలు తీసుకున్నారు. అయితే ఆయన చేయాల్సిన మరికొన్ని గొప్ప సంస్కరణలు ఇంకా మిగిలే ఉన్నాయి. ఆయన్ని కొనసాగించాలనే అవసరాన్ని బలంగా చెప్పే విషయం ఇదే. ఆయనే చేపట్టాల్సిన కొన్ని ముఖ్యమైన అంశాలు భారతదేశ భవిష్యత్తును పూర్తిగా మార్చివేస్తాయి. వాటిలో ముందుగా చెప్పుకోవాల్సింది యూనిఫాం సివిల్ కోడ్. ఈవిధానం ద్వారా అన్ని మతాల వారికి ఒకే విధమైన పౌర చట్టాలు వర్తించాలన్నదే ప్రధాన లక్ష్యం. ఇప్పటివరకు వివిధ మతాలకు విడివిడిగా వ్యక్తిగత చట్టాలు ఉన్నా, యూనిఫాం సివిల్ కోడ్ అమలవుతే అందరికి సమాన న్యాయం లభించగలదు. ఇది దేశ ఐక్యతకు బలంగా నిలబడుతుంది. కానీ ఇలాంటి నిర్ణయాన్ని తీసుకోవడానికి మోదీ లాంటి ధైర్యవంతుడు, దృఢమైన నేత అవసరం. ఎందుకంటే ఇది కొన్ని వర్గాల నుంచి తీవ్ర ప్రతిస్పందనను ఎదుర్కొంటుంది. అటువంటి ఒత్తిడులను తట్టుకొని, దేశ ప్రయోజనాల కోసం ముందుకు వెళ్లగల నేత మనకు ప్రస్తుతం మోదీ గారే.

అదేవిధంగా మహిళలకు రాజకీయ రంగంలో రిజర్వేషన్ కల్పించాలనే మహిళా బిల్లు దశాబ్దాల నుంచి పెండింగ్లో ఉంది. కానీ మోదీ పాలనలో అది చర్చకు రావడం, ప్రవేశ పెట్టడం, అమలు దిశగా ముందుకు వెళ్లడం జరిగింది. ఆయన మహిళల అభ్యున్నతికి ఇచ్చే ప్రాధాన్యత చాలామందికి ఆకర్షణగా మారింది. మహిళలకు విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో సమాన హక్కులు కల్పించాలన్న దిశగా మోదీ గారు తీసుకున్న చర్యలు గమనార్హం. మహిళా బిల్లు పూర్తిగా అమలవుతే, భవిష్యత్ రాజకీయాల్లో మహిళల పాత్ర పెరుగుతుంది. ఇది దేశాన్ని నిజమైన లింగ సమానత్వం వైపు నడిపించే మార్గం. ఇంకొక కీలక విషయం ఓబిసి రిజర్వేషన్ బిల్లు. వెనుకబడిన కులాలకు సాధా రణ విద్యా, ఉద్యోగ అవకాశాలలో ప్రాతినిధ్యం పెంచేలా మోదీ గారు తీసుకొచ్చిన చట్టాలు, రాజకీయంగా కాదు, సామాజిక న్యాయ పరంగా ముఖ్యమైనవి. దేశ జనాభాలో పెద్ద శాతం మంది ఓబిసి వర్గానికి చెందినవారే. వాళ్ళకు న్యాయం జరగాలి అంటే అధికార వ్యవస్థలో వారికి ప్రాతినిధ్యం పెరగాలి. ఈ మార్పు దేశ సామాజిక నిర్మాణాన్ని సమతుల్యంగా తీర్చిదిద్దే విధంగా ఉంటుంది. కానీ ఈ చట్టాలు కొన్ని ప్రాంతాల్లో ఓటు బ్యాంక్ రాజకీయాలను తాకుతాయి. అలాంటి అంశాలను రాజకీయ లబ్ధిలా కాకుండా సామాజిక బాధ్యతగా చూసే దృక్పథం మోదీకి ఉంది. దేశంలో ప్రజాప్రాతినిధ్యాన్ని సమానంగా అందించాలంటే డిలిమిటేషన్ అవసరం. డిలిమిటేషన్ అంటే దేశ జనాభా పరిమాణానికి అనుగుణంగా నియోజకవర్గాల పునర్నిర్మాణం.

ఇప్పటివరకు దక్షిణ భారతదేశం జనాభాలో తక్కువగా ఉన్నా, రాజకీయంగా ఎక్కువ స్థానాలు దక్కించు కుంది. ఉత్తర భారతదేశం జనాభా ఎక్కువగా ఉన్నా, ప్రాతినిధ్యం తక్కువగా ఉంది. ఇది ఒక అసమానత. ఈ అసమానతను తీరుస్తే ప్రజాస్వామ్యం మరింత సమర్థవంతంగా పని చేస్తుంది. కానీ ఈ మార్పు చాలా వర్గాల నుంచి తీవ్ర అభ్యంతరాలను ఎదుర్కొంటుంది. ఈ రకమైన రాజకీయ సాహసానికి తిరుగులేని నాయకుడు కావాలి. మోదీ ఆ స్థాయిలో ఉన్న వ్యక్తి.

ఈ ముఖ్యమైన అంశాలన్నీ మోదీ నేతృత్వంలో పూర్తవుతాయనే నమ్మకం ప్రజల్లో ఉంది. ఆయనే మొదలుపెట్టిన సంస్కరణలను ఆయనే పూర్తి చేయగలగడం మనం గతంలో ఎన్నోసార్లు చూసాం. ఒక నాయకుడి బాధ్యతలు పూర్తి కాలేదని ప్రజలు గుర్తిస్తే, ఆయన వయస్సు కాదు, ఆయినే కొనసాగించాలి అని వారు కోరుకుంటారు. ప్రజలు నేడు అదే చేస్తున్నారంటే కారణం ఉంది. మోదీ గారు తీసుకున్న ప్రతి నిర్ణయం దేశ అభివృద్ధికి దోహదపడుతోంది. ఆయన్ని భవిష్యత్తు మార్గదర్శిగా భావించే ప్రజల నమ్మకమే ఆయనకి ఉన్న గట్టి బలము.

ఇంకొక విషయమేమిటంటే మోదీ గారు ఎప్పుడూ పని చేసే నాయకుడు. ఆయన్ను ఎప్పుడూ విశ్రాంతి తీసుకునే నేతగా ప్రజలు చూడలేదు. ఉదయం 4 గంటలకే పని ప్రారంభించి, అర్ధరాత్రి వరకు పరాకాష్ట స్థాయిలో పని చేయడం మామూలు విషయం అయిపోయింది. ఆయన జీవన శైలే దేశానికి స్ఫూర్తిగా మారింది. అలాంటి అంకితభావం ఉన్న నాయకుడిని వయస్సు పేరుతో రిటైర్ చేయడం సమంజసం కూడా కాదు. దేశంలో ఇప్పుడు మోదీ గారికి ప్రత్యామ్నాయంగా చెప్పగల నాయకుడు లేడనే పరిస్థితి ఉంది. ఆయన తర్వాత రావాల్సిన నేత ఇంకా సిద్ధంగా లేడు. దేశ రాజకీయాల్లో అటు విపక్షంలోనూ, ఇటు అధి కార పార్టీలోనూ ఇలాంటి బలమైన నాయకత్వం లేదు. కాబట్టి ఆయన కొనసాగాల్సిన అవసరం ఉంది. అనుభవంతోపాటు దిశానిర్దేశం, ధైర్యం, స్పష్టత ఆయనలో ఉన్నాయి. ఇవి దేశానికి ఇప్పుడు అత్యవసరం. ఒక నాయకుడికి అవసరమైన ప్రతి లక్షణం ఆయనలో ఉంది.

మోదీ నాయకత్వంలో రాజనాథ్ సింగ్, అమిత్ షా, నిర్మల సీతారామన్, జయశంకర్, అజిత్ దోవల్ లాంటి వారు ఉన్నారు. వీరంతా తమ తమ రంగాల్లో అత్యంత నిపుణులు. దేశ రక్షణ నుంచి ఆర్థిక విధానం, విదేశాంగం నుంచి ఇంటెలిజెన్స్ వరకు అన్ని వ్యవస్థలు ఒకే గడిలో కట్టుబడి పనిచేస్తున్నాయి. ఇలాంటి టీమ్ను మళ్లీ నిర్మించడం చాలా కష్టం. ఈ నాయకత్వ బలమే దేశాన్ని నిశ్చలంగా నిలబెట్టింది. ప్రస్తుతం దేశానికి అందుబాటులో ఉన్న నాయకుల్లో మోదీకే అంత బలమైన బృందాన్ని సమీకరించి, విజయవంతంగా నడిపించే సామర్థ్యం ఉంది.

ఇది ఒకటే కాదు. ప్రపంచ రాజకీయాల్లో భారత్ కీలక పాత్ర పోషిస్తోంది. అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి దేశాలతో సంబంధాలు బలపడటం, అంతర్జాతీయ వేదికలో మోదీ పాత్ర పెరగడం దేశానికి లాభం. బైడెన్, ట్రంప్, పుతిన్ లాంటి ప్రపంచ నాయకులు మోదీతో నేరుగా సంభాషించడం, దేశ ప్రయోజనాల కోసం చర్చలు జరపడం చూసినా ఆయన అంతర్జాతీయ స్థాయి నాయకుడని స్పష్టంగా తెలుస్తుంది. ఈ స్థాయి నెట్వర్క్, ఆత్మవిశ్వాసం, దూకుడు ఏ ఇతర నాయకుడిలో కూడా ప్రస్తుతం కనిపించడం లేదు. ప్రపంచంలో యుద్ధ పరిస్థితులు, ఆర్థిక అనిశ్చితి, టెర్రరిజం వంటి సమస్యలు ఉన్న ఈ సమయంలో మోదీ లాంటి లీడర్ అవసరం. ఈ పరిస్థితులను మామూలుగా ఎవ్వరూ చక్కదిద్దలేరు.

ఇంతకీ మోదీ తర్వాత ఎవరు? అనే ప్రశ్నకు సరైన సమాధానం ప్రస్తుతం లేదు. కొన్ని మంది పేరు చెప్పవచ్చు %-% రాజనాథ్ సింగ్, అమిత్ షా, నితిన్ గడ్కరీ, యోగి ఆదిత్యనాథ్ వంటి వారు. కానీ వీరిలో ఎవరూ మోదీ స్థాయిలో దేశాన్ని నడిపే అనుభవం పొందలేదు. మోదీ 20 ఏళు గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేసి, దాని తరువాత ప్రధానమంత్రిగా పదేళ్లు పూర్తి చేసుకుని ,మూడవసారి కూడా సంవత్సరం పూర్తి చేసారు. అంటే ప్రభుత్వాన్ని ఎలా నడిపించాలో, ప్రజల అవసరాలను ఎలా అర్థం చేసుకోవాలో, అంతర్జాతీయంగా దేశం ఎలా నిలబడాలో ఆయనకు స్పష్టంగా తెలుసు. అలాంటి అనుభవం, పాలనా మెలకువ కలిగిన నాయ కుడిని ఇప్పుడు వెంటనే కనుగొనడం సాధ్యం కాదు.


ఒకవైపు మోదీ హిందువులను మెచ్చేలా నిర్ణయాలు తీసుకుంటున్నారని, రాజ్యాంగంలో సెక్యులర్ అనే పదాన్ని తొలగించాలని చూస్తున్నారని విమర్శలు వస్తున్నా, ఇది పూర్తిగా రాజకీయ విమర్శగా మాత్రమే చూడాలి. ప్రజాస్వామ్యంలో అభిప్రాయ భేదాలు సహజం. కానీ మోదీ పాలన చూస్తే అది మతపరంగా కాకుండా, భారత సంస్కృతిని నిలబెట్టే దిశగా ఉందని అనిపిస్తుంది. అయోధ్యలో రామమందిర నిర్మాణం అనేది దేశ మనోభావాలను ప్రతిబింబించే విషయం. దాన్ని మతపరంగా కాకుండా, ఒక చారిత్రక పునరుద్ధరణగా చూడాలి. ఆయన తీసుకున్న నిర్ణయాల్లో దేశ భద్రత, అభివృద్ధి, సమానతకు ప్రాధాన్యత ఉందని చెప్పుకోవాలి. 1947లో నెహ్రూ స్వతంత్ర భారతదేశానికి మొదటి ప్రధాని అయ్యారు. నెహ్రూ గారు 1964లో మరణించారు, అప్పటికి ఆయన వయస్సు 74 ఏళ్లు. అంటే మరణించే వరకూ ప్రధాని పదవిలో కొనసాగారు. ఆయన ఆరోగ్యం క్రమంగా బలహీనపడినా, దేశ ప్రజలు ఆయన నాయకత్వాన్ని విశ్వసించి పదవిలో ఉంచారు. వయస్సు కారణంగా కాకుండా అనుభవంవల్ల ఆయన నాయకత్వం కొనసాగించబడింది. ఇందిరా గాంధీ మూడో సారి ప్రధానమంత్రిగా తిరిగి వచ్చినప్పుడు 66 సంవత్సరాలు దాటినవారు. ఆమె 1980లో మళ్లీ అధికారంలోకి వచ్చారు. ఆమె 1984లో హత్యకు గురయ్యే వరకూ పదవిలో కొనసాగారు. అంటే ఆమె 67 ఏళ్ల వయస్సులో కూడా దేశాన్ని నడిపించారు. ఆ సమయంలో దేశంలో తీవ్ర అవస్థలు, భద్రతా సమస్యలు ఉన్నా, ఆమె ధైర్యంగా నిర్ణయాలు తీసుకున్నారు. ఇది కూడా వయస్సు వల్ల నాయకత్వాన్ని ఆపలేమని నిరూపించిన ఉదాహరణ. అటల్ బిహారీ వాజపేయి గారు ప్రధానమంత్రిగా చివరిసారి పదవిలో ఉన్నప్పుడు ఆయన వయస్సు 75 ఏళ్లకు పైగానే ఉండేది. ఆయన 1999లో మూడో సారి ప్రధానమంత్రి అయ్యారు. అప్పటికి ఆయన వయస్సు 75 దాటింది. ఆయన ఆరోగ్యం క్రమంగా క్షీణించుతున్నప్పటికీ, ఆయన నేతృత్వంలో దేశం కొన్ని ముఖ్యమైన ఘట్టాలను ఎదుర్కొంది. కార్గిల్ యుద్ధం, అణు పరీక్షల తర్వాత అంతర్జాతీయ ఒత్తిడి వంటి సమస్యలను సమర్థంగా తట్టుకున్నారు. ఆయన 2004లో పదవి నుంచి తప్పుకున్నప్పటికీ, పార్టీ లోపల ఆయనకి ఉన్న గౌరవం, మార్గదర్శకంగా ఉన్న పాత్ర ఎంతో విలువైనది. అద్వాని కూడా 75 దాటి కూడా రాజకీయంగా చురుగ్గా వ్యవహరించారు. 2009 లోక్సభ ఎన్నికల్లో ప్రధానమంత్రి అభ్యర్థిగా పోటీ చేశారు, అప్పుడు ఆయన వయస్సు దాదాపు 82 ఏళ్లు. ఆయనను మోదీ గారికంటే ఎక్కువ వయస్సులో కూడా పార్టీ ప్రధాన నేతగా భావించారు. మొరార్జీ దేశాయ్ 81 ఏళ్ల వయస్సులో భారతదేశ ప్రధాని అయ్యారు.

మొత్తానికి ఈ ఉదాహరణలన్నీ చూస్తే, వయస్సు వల్ల నాయకుడు రిటైర్ అవ్వాల్సిన అవసరం ఉండదనే విషయం స్పష్టమవుతుంది. నాయకుడి అనుభవం, ప్రజలలో విశ్వాసం, ఉన్న పరిస్థితులను సమర్థంగా నిర్వహించగలగడం, ఇవే ఒక నాయకుడి స్థిరతను నిర్దేశిస్తాయి. మోదీ ఈ తరహాలోనే పని చేస్తున్న నాయకుడు. ఆయనలో ఇప్పటికీ తీరని ఉత్సాహం, స్పష్టత, దూకుడు, కార్యాచరణలో వేగం కనిపిస్తున్నాయి.

మోదీ తర్వాత దేశానికి సమానమైన ప్రత్యామ్నాయ నాయకుడు లేకపోవడం, ఆయన స్థాయిలో అంతర్జాతీయ పరిచయాలు కలిగినవారు లేకపోవడం, ప్రజల ఆశయాల్ని అమలు చేయగల నేత ఇంకా తయారుకాకపోవడంబీ ఇవన్నీ చెప్పే ఒకే సందేశం ఉంది: దేశ ప్రయోజనాల కోసం మోదీ నాయకత్వం కొనసాగాల్సిన అవసరం తక్షణమే ఉంది. వయస్సు ఒక పరిమితిగా కాకుండా, అది ఒక సంపదగా భావిస్తూ, ఆయన అనుభవాన్ని ఉపయోగించుకోవడమే నేటి భారత ప్రజాస్వామ్యానికి చేసిన గౌరవంగా నిలుస్తుంది.

# సెంటిమెంట్‌తో బీసీలను ఎన్నాళ్ళు మభ్యపెడతారు

■ దేశజనాభా గణన లో బీసీ కులాల గణన చేపట్టాలని డిమాండ్ ■ పార్లమెంట్ లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం తెలిపాలన్న వినతులు ■ విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఉపాధి, రంగాలలో జనాభా నిష్పతి న రిజర్వేషన్ ■ దేశంలో ఏ రాష్ట్రంలో లేని తెలుగు రాష్ట్రాల్లో ఫీజు రియంబర్స్మెంటు పథకం ■ బిఆర్ ఎస్ పాలనలో రిజర్వేషన్లను పడకేయించిన తీరు గమనించాలి




బూర్గుపల్లి కృష్ణ యాదవ్
9866170384

స్వతంత్రం వచ్చిన తొలి నాళ్ళ నుండి, బీసీలకు రాజ్యాంగ ఫలాలు అందడం లేదని బీసీ సామాజిక వర్గానికి చెందిన మేధావులు, ఉద్యమ కారులు,విద్యావంతులు, గల్లీనుండి, ఢిల్లీ వరకు నిరంతరం పోరాడాతున్నా దశబ్దాలుగా కేంద్రం లో అధికారం వెలగ బెడుతున్న అగ్రకుల నాయకుల చె వులకు వినబడటం లేదు, కంటికి కనబడటం లేదుఅంటే బీసీలను కనీసం మనుషులు గా గుర్తించడానికి కూడా వారికి మనసొప్పలేదనడా నికి నిదర్శనం 1953లో కాక కాలేల్కర్కమిషన్, 1978 లో బీపీ మండల్ కమిషన్, చైర్మన్ లు దేశం లోని మెజారిటీ ప్రజలైన వెనక బడిన కులాల ప్రజలకు,ప్రజాస్వామ్యదేశం లో రాజ్యాంగ ఫలాలు అందక పోవడం, విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో భాగస్వామ్యం కల్పించక పోవడం వల్ల కటిక పేదరికం అనుభవిస్తు, దుర్భర జీవితాన్ని గడుపు తున్నారని వారి అభివృద్ధి కోసం ప్రత్యేక పథకాలు అమలు చేయడంతో పాటు , విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఉపాధి, రంగాలలో జనాభా నిష్పతి న రిజర్వేషన్ లు కల్పిస్తే వారు అభివృద్ధి చెందుతారని వారు అభివృద్ధి చెండాకుండ దేశం అభివృద్ధి చెందడం అసాధ్యమని వారు త మ నివేదికల ద్వారా తెలియజేసినప్పటికి కాక కాలేల్కర్ కమిషన్, బీపీ మండల్ కమిషన్, నివేదిక లను, ఆ రెండు సందర్భాలలో అధికారం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ తుంగలోతొక్కి బీసీలు ఎదగకుండా అణచి వేసింది. దేశజనాభా గణన లో బీసీ కులాల గణన చేపట్టాలని, పార్లమెంట్ లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం తెలిపి జనాభా నిష్పతిన న చట్ట సభలతోపాటు, విద్యా, ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక, పారిశ్రామిక, వాణిజ్య, ప్రైవేటు రంగాలలో కూడా రిజర్వేషన్ లు కల్పించాలని, కేంద్రం లో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని బీసీ దళపతి, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణ య్య గారు 48సంవత్సరాల సుదీర్ఘంగా పోరాడుతున్నారు. ఆయన పోరాటం వల్లే బీసీ ముఖ్యమంత్రులున్న రాష్ట్రాలలో కంటే తెలుగు రాష్ట్రాలలోనే బీసీలకు సంక్షేమ పథకాలు అధికంగా అమలవుతున్నా యి.బీసీ కులాల గణనకు బద్ధవ్యతిరేకి అయిన కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే దేశ జనాభా గణన లో బీసీ కులాల గణనచేప డతామని ప్రకటించడం వెనక ఆర్ కృష్ణయ్య గారి పోరాటం మరువలేనిది,బీసీ దళపతి 2008లో8రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన ఫలితం దేశంలో ఏ రాష్ట్రంలో అమలులో లేని ఫీజు రియంబర్స్మెంటు పథకం తెలుగు రాష్ట్రాల్లో2008నుండి అమలు కావడం. దానివల్లే బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీలతోపాటు అగ్రకుల పేద విద్యార్థులకు కూడా ఉన్నత చదువులు చదువుతున్నారు, ఆర్కృష్ణయ్య గారి పోరాటఫలితంగానే తెలుగు రాష్ట్రాలలో, సాంఘిక సంక్షేమ హాస్టళ్ళు, రెసిడెన్షియల్, మరియు గురుకుల పాఠశాలలు ఏర్పడ్డాయని, సామాన్యునికి విద్యను దగ్గరికి చేయడంలోనూ ఉద్యోగ ఖాళీలను సకాలంలో భర్తీ చేయకుండా నిరుద్యోగుల జీవితాలతోచెలగాటమాడుతున్న ,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలమొండి వైఖరిపై అలుపెరుగని పోరాటం చేసి లక్షలాది నిరుద్యోగులు ఉద్యోగుల య్యేందుకు తోడ్పాటునందించారు ఆర్ కృష్ణయ్య గారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు కై అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు గారితో మాట్లాడి ఒప్పించడం వల్లే 2013లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల వరకు తెలుగు రాష్ట్రాల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు నిరాటంకంగా అమలయ్యాయి. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత 50 శాతం కుమించి రిజర్వేషన్లను అమలు చేయకూడదని సుప్రీంకోర్టు విధించిన సీలింగ్ సీలింగ్ విధానానికి వ్యతిరేకంసుప్రీం కోర్ట్ కు వెళతానని స్థానిక సంస్థల ఎన్నికలలో 68శాతం రిజర్వేషన్ లు అమలయ్యే వరకు పోరాడతానని ప్రగల్బాలు పలికిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు 34 శాతం నుంచి 22.7శాతనికి తగ్గించి 2019లో జరిగిన స్థానిక సంస్థలఎన్నికలలో కేవలం 18 శాతం రిజర్వేషన్లు అమలు చేసి బీసీలను రాజకీయంగా అణిచివేసిన విషయం, అప్పుడు అధికార పార్టీలో, ప్రజా ప్రతినిధులుగా మంత్రులుగా, అధికారం వెలగబెట్టిన నాయకులకు బీసీలకు జరిగిన అన్యాయం గుర్తుకు రాలేదా?, అధికారమే లక్ష్యంగా బీసీ రిజర్వేషన్ల కృత్రిమ ఉద్యమాన్ని నడుపుతున్న విషయాన్ని పసిగట్టనంత అమాయకులేమీ కారు తెలంగాణ బీసీలు , ఆనాడు చేయాల్సిన ఉద్యమం, బీసీలను మభ్య పెట్టడానికి మళ్లీ అధికారంలోకి రావడానికి ఆడుతున్న మరో నాటకంఅన్నది బహిరంగ చర్చ. తెలుగు రాష్ట్రాల్లో బీసీల హక్కుల సాధన కోసం, పాలనలో భాగస్వామ్యం కోసం 48 సంవత్సరాలుగా పోరాడుతున్న ఏకైక నాయకుడు బిసి దళపతి ఆర్ కృష్ణయ్య గారేనని తెలుగు రాష్ట్రాలప్రజలకు తెలుసు..2023 లో జరిగిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల ప్రచారంలో కామారెడ్డి నియోజవర్గంలో, కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర అధ్యక్షుని హోదా లో రేవంత్ రెడ్డిగారు కర్ణాటక ముఖ్యమంత్రి, సిద్ధి రామయ్యగార్లు లు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకటించారు, మేము అధికారంలోకి రాగానే బీసీ కులగణన చేపట్టి, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని నమ్మబలకడం వల్లే మెజార్టీ బీసీలు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు, ఇదిగో అదిగో అంటూ అధికారంలోకివచ్చినసంవత్సరకాలం తర్వాత, సమగ్ర కుటుంబ సర్వే పేరుతో, దాదాపు 160 కోట్ల ప్రజాధనాన్ని ఖర్చుపెట్టి గతంలో కంటే బీసీల జనాభాను తక్కువగా చూయించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలను దగా చేసింది,

స్థానిక సంస్థల ఎన్నికలతోపాటు, విద్యా, ఉద్యోగాలలో కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని అసెంబ్లీలో బిల్లును ఆమోదించి, రాష్ట్ర గవర్నర్ ద్వారా రాష్ట్ర పతి కి బిల్లును పంపి ఇన్నాళ్ళు అవుతున్నా, రాష్ట్రపతి నుండి ఎలాంటి జవాబు రాలేదు, ముఖ్యమంత్రి స్థాయిలో, రిజర్వేషన్ల పెంపు కోసం, రాష్ట్రపతిని కలిసే అవకాశం ఉన్నా ఎందుకు కలవడం లేదు. పలుమార్లు ఢిల్లీ వెళ్లి ప్రధానిని కలుస్తున్నా, అసెంబ్లీలో ఆమోదించిన బీసీ బిల్లుకు మద్దతు తెలిపి రాజ్యాంగ సవరణ చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్టికల్ 9వ షెడ్యూల్లో చేర్చి రిజర్వేషన్ పెంపుదలకు సహకరించమని ఏనాడు అడగ లేదు,అంటే బీసీ రిజర్వేషన్లపెంపు పై చిత్తశుద్ధి లేనట్లేగా! మూడు నెలల్లో గా ఒక స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం మొట్టికాయలు వేయగా రిజర్వేషన్ల ఖరారుకు ఒక నెల సమయం కావాలని అడిగిన ప్రభుత్వం, గడువు ముగుస్తున్న సమయంలో మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి రిజర్వేషన్లు పెంపు కోసం ఆర్డినెన్స్ తీసుకొస్తాం, ఎవరైనా కోర్టుకు వెళ్లి అడ్డుకు న్నఎడల పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తాం అని బీసీలను మరోసారి మభ్య పెట్టాలని చూస్తున్నారుతప్ప చిత్తశుద్ధి కనిపించడం లేదు , కేరళ, బీహార్,లాంటిరాష్ట్రప్రభుత్వాలుప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలలోరిజర్వేషన్లలను పెంచడానికి గతంలో ప్రయత్నిస్తే ఆయా రాష్ట్రాల ఉన్నత న్యాయస్థానాలుఆర్డినెన్స్ ల ద్వారా అమలు చేసే రిజర్వేషన్లు చెల్లవని కోర్టు తీర్పు చెప్పిన విషయం తెసిందే,ఈ నెల 10 తారీకున జరిగిన మంత్రివర్గ సమావేశంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు కు అనుకూలంగా ఉన్నామని తీర్మానం చేయగానే, (అది కొత్త తీర్మానమే మీ కాదు) బీసీ సంక్షేమ శాఖ మంత్రి, స్వీట్లు పంచుకొని ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపడం బీసీలను పక్కదారి పట్టించడమేఅవుతుంది, చట్టబద్ధతతో కూడిన 42శాతంరిజర్వేషన్ లను అమలు చేయకుండా ఎన్నికలకు వెళితే వచ్చే ఫలితమేంటో రాష్ట్ర ప్రభుత్వానికి తెలుసు కనుక పైకి మేకపోతు గంభీర్యం ప్రదర్శిస్తున్నా లోలోనా బీసీల తిరుగుబాటు తప్పదని గుబులు పట్టుకుంది. బీసీ రిజర్వేషన్లు పెంచకుంటే కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రంలో రాజకీయంగా నూకలు చెల్లించడానికి బీసీలు సిద్ధంగా ఉన్నారు.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## అంతర్జాతీయ జావా-యెజ్డీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన రైడర్లు



జులై రెండవ ఆదివారం రోజున నిర్వహించిన అంతర్జాతీయ జావా-యెజ్డీ దినోత్సవం సందర్భంగా భారతదేశం మొత్తం మీద 6,000 మందికిపైగా రైడర్లు ఒకే ఉద్దేశంతో రోడ్లపైకి వచ్చారు. పూణె నుండి మణిపూర్ వరకు, ఢిల్లీ నుండి చెన్నై వరకు వివిధ రాష్ట్రాల్లో 100కిపైగా నగరాల్లో నిర్వహించిన ఈ రైడ్స్‌లో క్లాసిక్ బైక్ లవర్స్ తమ మోటార్ సైకిళ్లను గర్వంగా ప్రదర్శించారు. ఈ సంబరంలో 120కు పైగా డీలర్ షిప్స్, 18 రైడింగ్ కమ్యూనిటీలు పాల్గొనడం గమనార్హం.

జావా మరియు యెజ్డీ బైక్ లపై తరతరాలుగా ఉన్న ప్రేమను ఈ దినోత్సవం ఘనంగా ప్రతిబింబించింది. జెనరేషన్ %g% బైకర్లు, వింటేజ్ రైడర్లు కలసి ఒకే వేదికపై తమ మోటార్ సైక్లింగ్ మక్కువను చూపారు. "క్లాసిక్ అనేది కాలానుగుణంగా మరచిపోనిది, అది సజీవంగా రైడ్ చేయబడుతుంది" అని క్లాసిక్ లెజండ్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ శరద్ అగర్వాల్ వ్యాఖ్యానించారు. ఈ ఉత్సవం ద్వారా జావా-యెజ్డీ లెగసీ మరింత బలంగా నిలబడుతోందని ఆయన అన్నారు.

ఈ అంతర్జాతీయ దినోత్సవం ద్వారా జావా మరియు యెజ్డీ మోటార్ సైకిళ్లతో ఉన్న భావోద్వేగ అనుబంధం మరోసారి బలంగా కనిపించింది. పాత తరం రైడర్లు తమ శ్రద్ధతో ఉత్కంఠభరితంగా పాల్గొనగా, కొత్త తరం యు-ఎవత ప్లేలిస్ట్స్, కెమెరాలతో స్టైల్‌గా తమ ప్రియ-ఎమైన బైక్స్‌ను తీసుకెళ్లారు. ఈ దినోత్సవం కేవలం మోటార్ సైక్లింగ్ కోసం మాత్రమే కాకుండా, ఒక నైజాన్ని, ఒక వంతెనను %-% తరాల మధ్య ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబించింది. ప్రతి బైక్ ఒక కథను మోస్తోందిబీ ప్రతి రైడ్ ఒక జ్ఞాపకం. ఈ ఉత్సవం ద్వారా క్లాసిక్ మోటార్ సైక్లింగ్ కేవలం ట్రెండ్ కాదని, అది ఒక జీవనశైలి అని నిరూపితమైంది.

## ఐసీఐసీఐ లాంబార్డ్ క్యూ1 ఫలితాల్లో 28% లాభ వృద్ధి

ఫై2026 తొలి త్రైమాసికంలో ఐసీఐసీఐ లాంబార్డ్ స్థూల ప్రత్యక్ష ప్రీమియం ఆదాయం ₹77.35 బిలియన్లుగా నమోదు కాగా, ఇది గత క్యూ1 ఫై2025లో ₹76.88 బిలియన్లతో పోల్చితే 0.6% వృద్ధిని సూచిస్తుంది. అయితే 1/n అకౌంటింగ్ మార్పుల ప్రభావాన్ని తొలగించి చూస్తే, కంపెనీ వృద్ధి రేటు 4.8%గా ఉంది.

క్యూ1 ఫై2026లో పన్నుకు ముందు లాభం 28.4% పెరిగి ₹9.94 బిలియన్లకు చేరుకుంది. అలాగే, పన్ను తర్వాత లాభం 28.7% పెరిగి ₹7.47 బిలియన్లకు చేరుకుంది. మూలధన లాభాలు కూడా ₹3.80 బిలియన్లతో మెరుగయ్యాయి. సగటు ఈక్విటీపై రాబడి 20.5%గా నమోదైంది.

క్యూ1 ఫై2026లో మిశ్రమ నిష్పత్తి 102.9%గా ఉంది, ఇది గత ఏడాది క్యూ1లో 102.3%తో పోలిస్తే స్వల్పంగా పెరుగుదల. 2025 జూన్ 30 నాటికి సాల్వెన్సీ నిష్పత్తి 2.70xగా ఉంది, ఇది సంస్థ స్థిరతను సూచిస్తుంది.

ఐసీఐసీఐ లాంబార్డ్ దేశంలో అతిపెద్ద ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీగా ఉంది. రూ. 282.58 బిలియన్ల స్థూల వ్రాసిన ప్రీమియంతో, 37.6 మిలియన్ పాలసీలు, 3.2 మిలియన్ క్లెయిమ్‌లను ప్రాసెస్ చేసింది. 328 శాఖలు, 15,123 ఉద్యోగులతో పాటు, డిజిటల్ ఆధారిత సేవలలోను ముందంజలో ఉంది. ఏఐ ఆధారిత సేవలు, ఫేస్ స్కాన్ ఫీచర్‌తో ఉన్న 'ఐఎల్ టేక్ కేర్' యాప్ వంటి విప్లవాత్మక ఆవిష్కరణలు సంస్థ విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనం.

## స్టాండర్డ్ చార్టర్డ్-సంభవ్ భాగస్వామ్యం



ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవాన్ని పురస్కరించుకుని, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్ తన 'ఫ్యూచర్ మేకర్స్' కార్యక్రమం కింద సంభవ్ ఫౌండేషన్‌తో కలిసి కీలక భాగస్వామ్యాన్ని ప్రారంభించింది. ఈ భాగస్వామ్యం ద్వారా 5,160 మంది యువతకు ఎలక్ట్రిక్ వెహికల్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ రంగాలలో శిక్షణను అందించడమే లక్ష్యం.మూడు సంవత్సరాల కాలంలో నోయిడా, ముంబై, చెన్నై, హైదరాబాద్, టిన్సుకియా వంటి పట్టణాల్లో అమలవుతున్న ఈ ప్రాజెక్ట్, యువతకు నైపుణ్య శిక్షణతో పాటు ఉద్యోగ నియామక మద్దతును కూడా అందిస్తోంది. ఫైనాన్స్, ఇవి, బిఎఫ్‌ఎస్‌ఐ, డేటా అనలిటిక్స్ రంగాల్లో ఇప్పటికే వేల మంది శిక్షణ పొందారు.ఇప్పటివరకు 51,000 మందికి పైగా యువత శిక్షణ పొందగా, వారిలో సుమారు 51% మంది మహిళలు. మార్కెట్ అవసరాల్ని దృష్టిలో ఉంచుకుని, పరిశ్రమలతో అనుసంధానమైన శిక్షణ మార్గాలు ఈ చొరవలో అందించబడుతున్నాయి.ఫ్యూచర్ మేకర్స్ ద్వారా విద్య, ఉపాధి, వ్యవస్థాపకత మార్గాల్లో ఆర్థిక స్థిరత్వాన్ని కలిగించాలన్న లక్ష్యంతో, స్టాండర్డ్ చార్టర్డ్ ప్రత్యేక దృష్టితో మౌలికంగా మార్పును తీసుకురానుంది. నైపుణ్య లోపాన్ని తీర్చడం ద్వారా పరిశ్రమలకు అవసరమైన శ్రామిక శక్తిని అందించడమే కాక, సామాజికంగా బలహీన వర్గాల జీవన ప్రమాణాలను కూడా మెరుగుపరచడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యం.

## దిక్స నైపుణ్యాభివృద్ధి పరివర్తన శక్తిని వేడుక

కడప, : దాల్మియా భారత్ లిమిటెడ్ యొక్క కార్పొరేట్ సామాజిక బాధ్యత విభాగం దాల్మియా భారత్ ఫౌండేషన్ (డిబిఎఫ్), దాని ప్రధాన నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం, దిక్స ( – దాల్మియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ నాలెడ్జ్ అండ్ స్కిల్ హార్నెస్సింగ్) ద్వారా గ్రామీణ భారతదేశంలో జీవితాలను మారుస్తోంది. దాని కడప కేంద్రంలో, దిక్స స్థానిక యువతకు పరిశ్రమ-సంబంధిత నైపుణ్యాలను అందిస్తూ వారికి స్థిరమైన జీవనోపాధి, గౌరవం. స్వావలంబనను అందిస్తోంది. కడపలోని దిక్స శిక్షణా కేంద్రంలో జనరల్ డ్యూటీ అసిస్టెంట్ (జీడిఏ) కోర్సులో చేరిన తర్వాత తన జీవితాన్ని మార్చుకున్న, వ్యవసాయ కుటుంబానికి చెందిన వివాహిత పోకుల ప్రసన్న దీనికి ఒక ఉదాహరణ. అవసరమైన ఆరోగ్య సంరక్షణ నైపుణ్యాలతో ఆమె నెలకు రూ.15000 జీతంతో గాయత్రి గైనకాలజీ హాస్పిటల్లో ఉద్యోగం సంపాదించింది. ఇది ఆమె కుటుంబానికి ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకురావడమే కాకుండా సమాజంలో ఆమెకు గౌరవాన్ని కూడా తెచ్చిపెట్టింది, ఇతర మహిళలు ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకోవటానికి ప్రేరణనిచ్చింది.

దిక్స సృష్టించిన అనేక విజయగాథలలో పోకుల కథ ఒకటి. ఇప్పటివరకు తమ కడప కేంద్రంలో ఆరోగ్య సంరక్షణ, విద్యుత్ మరియు కస్టమర్ రిలేషన్షిప్ మేనేజ్మెంట్ వంటి రంగాలలో 386 మందికి పైగా యువతకు శిక్షణ ఇచ్చింది.

దాల్మియా భారత్ ఫౌండేషన్ సీఈఓ శ్రీ అశోక్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, "దాల్మియా భారత్ వద్ద, బలమైన, మరింత స్వావలంబన కలిగిన దేశాన్ని నిర్మించడానికి, ఆచరణాత్మక శిక్షణ ద్వారా నిజమైన అవకాశాలను సృష్టించడానికి మేము కట్టుబడి ఉన్నాము. నైపుణ్య అభివృద్ధి నిజంగా జీవితాలను ఎలా మార్చగలదో పోకుల వంటి కథలు చూపిస్తున్నాయి. భారతదేశ యువతకు మద్దతు ఇవ్వడం పట్ల సంతోషంగా ఉన్నాము, వారి వృద్ధిలో పెట్టుబడి పెట్టడం కొనసాగిస్తాము" అని అన్నారు.

## హెచ్ ఐవి చికిత్సలో అరబిందో ఫార్మా ముందడుగు

మెడిసిన్స్ పేటెంట్ పూల్ మరియు వివఖ హెల్త్‌కేర్ మధ్య విస్తరించిన స్వచ్ఛంద లైసెన్సింగ్ ఒప్పందం ప్రకారం అరబిందో ఫార్మా జెనరిక్ తయారీదారులలో ఒకటిగా ఎంపికైందని మేము సంతోషిస్తున్నాము. ఈ అప్‌డేట్‌లో ఇప్పుడు నివారణ కోసం మాత్రమే మునుపటి ఉపయోగంతో పాటు, హెచ్ ఐవి చికిత్స కోసం దీర్ఘకాలం పనిచేసే కాబోటెగ్రావిర్ కూడా ఉంది.

ఇది అరబిందో అనేక తక్కువ మరియు మధ్య-ఆదాయ మార్కెట్‌లతో సహా 133 దేశాలలో దీర్ఘకాలం పనిచేసే ఇంజెక్షన్ హెచ్ ఐవి చికిత్సను తయారు చేసి సరఫరా చేయడానికి వీలు కల్పిస్తుంది. ఈ చికిత్స రోజువారీ మాత్రలకు ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది, రోగులు ప్రతి ఒకటి లేదా రెండు నెలలకు ఒక ఇంజెక్షన్ మాత్రమే పొందేందుకు వీలు కల్పిస్తుంది.

అరబిందో ఫార్మా వైస్ చైర్మన్ %ఁ% మేనేజింగ్ డైరెక్టర్ కె. నిత్యానంద రెడ్డి మాట్లాడుతూ ప్రెప్ కోసం స్వచ్ఛంద లైసెన్స్‌తో పాటు, హెచ్ ఐవి -1 చికిత్స కోసం ఎంపిక చేసిన మార్కెట్లలో జెనరిక్ కాబ్ ఎల్ ఏ ను అభివృద్ధి చేయడానికి, తయారు చేయడానికి మరియు పంపిణీ చేయడానికి ఎంపిపి మరియు వీవ్ నుండి సబ్-లైసెన్స్ విస్తరణలో భాగం కావడం మాకు గౌరవంగా ఉంది. ఎల్ ఎం ఐసి లలో అధునాతన లాంగ్-యాక్టింగ్ చికిత్సకు ప్రాప్యతను పెంచే దిశగా ఇది ఒక ముఖ్యమైన మరియు సకాలంలో అడుగు. ఈ కీలకమైన కలయిక లాంగ్-యాక్టింగ్ ఇంజెక్షన్ థెరపీని విస్తృతంగా అందుబాటులోకి మరియు సరసమైనదిగా చేయడానికి అరబిందో దాని ప్రపంచ సరఫరా సామర్థ్యాలను పెంచుకోవడానికి కట్టుబడి ఉంది. అన్నారు.

## ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు..




ముంబై : దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. త్రైమాసిక ఫలితాల సీజన్ కావడం, భారత్- అమెరికా మధ్య ట్రేడ్ డీల్‌పై ఇంకా స్పష్టత రాకపోవడంతో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. ఈ క్రమంలో ఉదయం నష్టాల్లో ట్రేడయిన సూచీలు.. రోజంతా ఓ మోస్తరు శ్రేణిలో కదలాడి స్వల్ప లాభాల్లో ముగిశాయి. ప్రభుత్వరంగ బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి.

సెన్సెక్స్ ఉదయం 82,534.66 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,570.91) స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. ఉదయమంతా దాదాపు నష్టాల్లోనే కొనసాగింది. మధ్యాహ్నం తర్వాత లాభాల బాట పట్టింది. ఇంట్రాడేలో 82,784.75 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 63 పాయింట్ల లాభంతో 82,634.48 వద్ద ముగిసింది. నిఫ్టీ 16.25 పాయింట్ల లాభంతో 25, 212.05 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.94గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్ ప్రధానంగా లాభపడ్డాయి. ఎటర్నల్, సన్‌ఫార్మా, టాటా స్టీల్, టాటా మోటార్స్, బీఈఎల్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 68.50 డాలర్ల వద్ద కొనసాగుతుండగా..బంగారం ఔన్సు 3,347 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## జైడస్ సెలెకాక్సిబ్ క్యాప్సూల్స్కు యుఎస్ ఎఫ్‌డిఏ తుది ఆమోదం

అహ్మదాబాద్: జైడస్ లైఫ్‌సైన్సెస్ లిమిటెడ్ (దాని అనుబంధ సంస్థలు/అనుబంధ సంస్థలతో సహా, ఇకపై "జైడస్ అని పిలుస్తారు) యునైటెడ్ స్టేట్స్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ నుండిసెలెకాక్సిబ్ క్యాప్సూల్స్ కోసం తుది ఆమోదం పొందింది,

సెలెకాక్సిబ్‌అనేది నాన్‌స్టెరాయిడ్ యాంటీ ఇన్ఫ్లమేటరీ డ్రగ్ఇ ది శరీరంలో మంట మరియు నొప్పిని కలిగించే హార్మోన్లను తగ్గించడం ద్వారా పనిచేస్తుంది. ఆర్థరైటిస్, ఆంకైలోజింగ్ స్పాండిలైటిస్ మరియు ఋతు నొప్పి వంటి అనేక పరిస్థితుల వల్ల కలిగే నొప్పి లేదా వాపుకు చికిత్స చేయడానికి దీనిని ఉపయోగిస్తారు. కనీసం 2 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలలో జువెనైల్ రుమటాయిడ్ ఆర్థరైటిస్ చికిత్సకు కూడా దీనిని ఉపయోగిస్తారు. సెలెకాక్సిబ్ క్యాప్సూల్స్‌ను అహ్మదాబాద్‌లోని జైడస్ లైఫ్‌సైన్సెస్ లిమిటెడ్ లో ఉత్పత్తి చేస్తారు. సెలెకాక్సిబ్ క్యాప్సూల్స్ యునైటెడ్ స్టేట్స్‌లో వార్షికంగా 122.6 మిలియన్ల యుఎస్ డాలర్లు అమ్ముడయ్యాయి

ఈ గ్రూప్ ఇప్పుడు 428 ఆమోదాలను కలిగి ఉంది మరియు 2003-04 ఆర్థిక సంవత్సరంలో దాఖలు ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు 492లి ఏఎన్ డిఏలను దాఖలు చేసింది.

## విశాఖ, విజయవాడ ఉద్యోగ వృద్ధిలో అగ్రస్థానం లింక్డ్‌ఇన్ సిటీస్ ఆన్ ది రైజ్ 2025




లింక్డ్‌ఇన్ తాజాగా విడుదల చేసిన సిటీస్ ఆన్ ది రైజ్ 2025 నివేదిక ప్రకారం, ఉద్యోగాలు మరియు ప్రతిభ పరంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతదేశపు నగరాలలో విశాఖపట్నం మొదటి స్థానం, విజయవాడ మూడవ స్థానంలో నిలిచాయి. టెక్, ఫార్మా మరియు ఫైనాన్స్ రంగాలలో మరింత కంపెనీలు ఈ నగరాల్లో విస్తరిస్తుండటంతో, స్థానిక నిపుణులకు వృద్ధి చెందే అవకాశాలు ఏర్పడుతున్నాయి. హెచ్‌సిఎల్ టెక్, ఇన్ఫోసిస్, డాక్టర్ రెడ్డీస్ లాబ్స్, లౌరస్ ల్యాబ్స్ లిమిటెడ్ వంటి సంస్థలు ఈ నగరాల్లో ప్రధాన ఉపాధిదాతలుగా మారాయి.

ఈ నివేదిక భారతదేశంలోని టైర్-2, టైర్-3 నగరాల్లో ఉద్యోగం, ప్రతిభ వృద్ధిని పట్టించుకుని రూపొందించబడింది. ప్రత్యేకించి ఇంజినీరింగ్, వ్యాపార అభివృద్ధి, సేల్స్, విద్య రంగాలలో నియామకాల సంఖ్య పెరుగుతోంది. నీరజిత బెనర్జీ ప్రకారం, ఈ నగరాలు భారత ఆర్థిక అభివృద్ధికి ప్రధాన కేంద్రాలుగా మారుతున్నాయి. స్థానికంగా కెరీర్ కొనసాగించాలనుకునే నిపుణుల కోసం ఈ నగరాలు నూతన అవకాశాల గమ్యస్థానాలుగా నిలుస్తున్నాయి.విశాఖపట్నం పారిశ్రామికవేత్తల కేంద్రంగా మారుతూ, పెద్ద ఎత్తున టెక్నాలజీ మరియు ఫార్మాస్యూటికల్ రంగాల కంపెనీలను ఆకర్షిస్తోంది. మరోవైపు, విజయవాడలో ఐటీ సంస్థల నుండి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. ఈ పరిణామాలు స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాల, కెరీర్ వృద్ధికి కూడా మార్గం కల్పిస్తున్నాయి. టైర్-2 నగరాల్లో కూడా ఉన్నత స్థాయి నైపుణ్యం కలిగిన నిపుణుల కోసం గల అవకాశాలు మెట్రో నగరాలతో సమానంగా మారుతున్నాయి, ఇది దేశ వ్యాప్తంగా సమతుల్య అభివృద్ధికి సంకేతం.

లింక్డ్‌ఇన్ "సిటీస్ ఆన్ ది రైజ్" నివేదిక స్థానిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రణాళికాబద్ధమైన పెట్టుబడులకు మార్గనిర్దేశం చేస్తోంది. విశాఖపట్నం, విజయవాడలతో పాటు, మధురై, నాసిక్, రాయ్‌పూర్ వంటి నగరాల్లో కూడా టెక్ మరియు ఫైనాన్స్ రంగాల్లో అవకాశాలు వేగంగా పెరుగుతున్నాయి. ఈ జాబితా నిపుణులు, పెట్టుబడిదారులు, కంపెనీలకు కొత్త నైపుణ్య కేంద్రాలను గుర్తించడానికి ఉపయోగపడుతుంది. ఉద్యోగ మార్పు దిశగా ఆలోచిస్తున్న నిపుణులకు ఇది స్ఫూర్తిదాయక మార్గదర్శకంగా నిలుస్తుంది.

## హాస్యం నుండి ప్రేమ వరకు, పులకరింతల నుండి కన్నీళ్ల వరకు ప్రైమ్ వీడియోలో




ముంబై, జూలై 16, 2025: భారతీయ వినోద ప్రియుల్ని కట్టుబట్టే అమెజాన్ ప్రైమ్ వీడియో, తాజాగా విడుదల చేసిన రెండు ప్రత్యేక బ్రాండ్ యాడ్ ఫిల్మ్స్ తో సందడి చేస్తున్నారు. 'ప్రతి భావోద్వేగం... అమెజాన్ ప్రైమ్‌లో ఉంది' అనే అంశంతో రూపొందించిన ఈ ప్రచారాలు, మనోజ్ బాజ్‌పేయి మరియు సమంత వంటి ప్రముఖ నటుల సాయంతో ప్రేక్షకుల హృదయాలను తాకుతున్నాయి.

ప్రతి యాడ్ ఫిల్మ్, ప్రైమ్ వీడియోలో అందుబాటులో ఉన్న విభిన్న జానర్లు, శైలులూ, భాషలూ కలిగిన గొప్ప కథలను, భావోద్వేగాలతో నిండిన అనుభవాల రూపంలో చూపిస్తుంది. డైరెక్టర్ %ఁ% మార్కెటింగ్ హెడ్ సోనాల్ కబీ మాటల ప్రకారం, ప్రైమ్ వీడియో వినోదం అనేది కేవలం ఎంటర్‌టైన్మెంట్ మాత్రమే కాదు, అది ప్రేక్షకులతో భావోద్వేగాల ద్వారా కలిసిపోతున్న అనుభవం అని చెబుతున్నారు. మనోజ్ బాజ్‌పేయి, తన "ది ఫ్యామిలీ మ్యాన్" పాత్ర ద్వారా వ్యక్తిగత సంక్లిష్టతలను ప్రతిబింబిస్తూ, ప్రైమ్ వీడియోలోని కథలలో మానవ భావోద్వేగాల యొక్క వైవిధ్యాన్ని ప్రశంసించారు. సమంత కూడా, "ప్రతి పాత్ర ఒక భావోద్వేగ ప్రయాణం" అంటూ తన అనుభవాలను పంచుకున్నారు, మరియు ప్రైమ్ వీడియోలోని కథలలోని గంభీర భావోద్వేగాలపై ప్రత్యేక దృష్టిపెట్టారు.

మాంజా క్రియేటివ్ హెడ్ సుయాష్ బార్వే మాట్లాడుతూ, ప్రైమ్ వీడియోలో మరింత కంటెంట్ చేర్చబడటంతో, కళాత్మకమైన వినోదం కొత్త తార్కికతను సంతరించుకుంటోంది అని పేర్కొన్నారు. ఈ ప్రచారాలు డిజిటల్, సోషల్ మీడియాలో పాటు అవుట్‌డోర్ మీడియా ద్వారా కూడా విస్తృతంగా ప్రసారం అవుతున్నాయి.

## బలమైన క్యూ1 ఫై26 ప్రదర్శనబీ రికార్డ్ ఆదాయం, లాభాలు


మేడిలో విఘటనలున్నప్పటికీ ఐటిసి హోటల్స్ ఆర్థిక సంవత్సరం 26 మొదటి త్రైమాసికంలో బలమైన ప్రదర్శన చూపింది. స్టాండఅలోన్ ఆదాయం ₹783 కోట్లుగా 20% పెరిగి, పిఎటి ₹150 కోట్లుగా 47% ఎగసింది. కన్సాలిడేటెడ్ ఆదాయం ₹860 కోట్లుగా 20% వృద్ధి చెందగా, పిఎటి 53% పెరిగి ₹134 కోట్లకు చేరింది. ప్రస్తుతం 200కి పైగా హోటల్స్ పోర్ట్‌ఫోలియోలో ఉన్నాయి, అందులో 143 పనిచేస్తున్నవి మరియు 58 హోటల్స్ పైప్‌లైన్లో ఉన్నాయి. గత 24 నెలల్లో 55 హోటల్స్ సంతకం చేసి 25 హోటల్స్ ప్రారంభించారు. 'క్లబ్‌ఐటిసి' లోయల్టీ ప్రోగ్రామ్‌ను కొత్తగా మార్చి వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరిచారు. ఐటిసి హోటల్స్ ఇండియాలో 'గ్రేట్ ప్లేస్ టు వర్క్' ర్యాంకింగ్స్‌లో 5వ స్థానాన్ని సాధించి, హాస్పిటాలిటీ రంగంలో టాప్ 10లో ఒంటరిగా నిలిచింది.

ప్రపంచ ఆర్థిక పరిస్థితులు మరియు జియోపాలిటికల్ సంక్షోభాలు ఉన్నప్పటికీ, భారతదేశం యొక్క దీర్ఘకాలిక వృద్ధి కథ నెరవేరుతూనే ఉంది. దేశీయ డిమాండ్, నగరీకరణ, సేవల రంగ అభివృద్ధి మరియు పర్యాటక రంగంలో ప్రభుత్వ ప్రోత్సాహం హాస్పిటాలిటీ రంగానికి మంచి అవకాశాలను కల్పిస్తున్నాయి. ఐటిసి హోటల్స్ రూమ్ ఆదాయంలో 13% రెవ్‌పార్ వృద్ధి సాధించింది, ఇది ఇండస్ట్రీని 34% అధిగమించింది. ఫుడ్ అండ్ బీవరేజెస్ ఆదాయం కూడా 13% పెరిగింది, ఇందులో ఆవర్తన వంటి ప్రత్యేక ఫుడ్ బ్రాండ్లు అంతర్జాతీయంగా గుర్తింపు పొందుతున్నాయి. ఐటిసి హోటల్స్ ఆధారంగా 'ఆస్తి-సరైన' వ్యూహం ద్వారా తక్కువ పెట్టుబడి పెట్టి వేగవంతమైన వృద్ధి లక్ష్యం పెట్టుకుంది. టియర్ 2, 3 నగరాల్లో కూడా సంస్థ దశలవారీగా విస్తరిస్తోంది, దీని ద్వారా 2030 నాటికి 220 హోటల్స్ మరియు 20,000 కీట్లు చేరుకోవాలని లక్ష్యం ఉంది. పరిసర హిత వాతావరణ ప్రమాణాలు పాటిస్తూ, 23 హోటల్స్ లీడ్ ప్లాటినం సర్టిఫికేషన్ పొందడం సంస్థకు గర్వకారణం. ఈ పరిణామాలు ఐటిసి హోటల్స్‌ను భారతీ-య హాస్పిటాలిటీ రంగంలో ముందుంచాయి.

ఇంకా, ఐటిసి రత్నదీప హోటల్ శ్రీలంకలోని కోలంబోలో ప్రారంభమై, వ్యాపార మరియు విశ్రాంతి ప్రయాణికులకు విలక్షణమైన లగ్జరీ అనుభవాన్ని అందిస్తోంది. ఈ హోటల్ మార్కెట్‌లో త్వరగా అగ్రస్థానంలోకి వచ్చింది. ఐటిసి హోటల్స్ యొక్క 'క్లబ్ ఐటిసి' లోయల్టీ ప్రోగ్రామ్ ఇప్పుడు మెరుగైన డిజిటల్ ఇంటర్‌ఫేస్, టియర్ ఆధారిత రివార్డ్స్ తో సభ్యులకు మరింత సౌకర్యాలు అందిస్తోంది.

ప్రతిభా మరియు వినూత్నతకు ప్రాధాన్యత ఇస్తూ ఐటిసి హోటల్స్ నూతన హోటల్ ఒప్పందాలు, ప్రారంభాలు కొనసాగిస్తున్నాయి. పూరి, విశాఖపట్టణం వంటి కొత్త ప్రాజెక్టులు ముందుకొస్తున్నాయి. హాస్పిటాలిటీ రంగంలో ఐటిసి హోటల్స్ రాబోయే సంవత్సరాల్లో కూడా స్థిరమైన అభివృద్ధి సాధిస్తుందని అంచనా వేస్తున్నారు.

## కనెక్ట్ చేయబడిన టీవీ ప్రకటనలతో జెన్ Z నిశ్చితార్థం పెరుగుతుంది




సాంసంగ్ అడ్స్ మరియు కాంటార్ సంయుక్తంగా నిర్వహించిన "బియాండ్ అవేర్నెస్" అనే స్టడీ ప్రకారం, కనెక్టెడ్ టీవీలు (సిటివి) బ్రాండ్ ప్రభావాన్ని గణనీయంగా పెంచుతున్నాయని తేలింది. శామ్‌సంగ్ స్మార్ట్ టీవీ పై ప్రచారం చేసిన 100కు పైగా బ్రాండ్ లిఫ్ట్ స్టడీల ఆధారంగా ఈ నివేదిక రూపొందించబడింది. ఇది బ్రాండ్ ఫేవరబిలిటీ, మెసేజ్ అసోసియేషన్, ఆన్‌లైన్ అడ్వర్టైజ్ అవేర్‌నెస్, పర్చేజ్ ఇంటెంట్ లాంటి కీలక పరిమాణాల్లో కనెక్టెడ్ టీవీ ప్రభావాన్ని స్పష్టంగా చూపిస్తుంది.ఈ స్టడీ ప్రకారం, జెన్ %g (18-%24 సంవత్సరాల) ప్రేక్షకులు సిటివి ప్రకటనలకు అత్యధికంగా స్పందిస్తున్నారు. ఈ వర్గం పర్చేజ్ ఇంటెంట్‌లో 8.5% మరియు బ్రాండ్ ఫేవరబిలిటీలో 9.1% వృద్ధిని నమోదు చేసింది. అలాగే, కనెక్టెడ్ టీవీ ప్రకటనలు కనీసం నాలుగు సార్లు చూపించబడినప్పుడు, అన్ని కీలక ఫలితాల్లో రెట్టింపు ప్రభావాన్ని చూపిస్తాయని నివేదిక వెల్లడించింది.

## జీప్ ఇండియా కంపాస్ మరియు మెరీడియన్ ట్రైల ఎడిషన్ లాంచ్



పూణే, జీప్ ఇండియా ఐకానిక్ ఎస్ యు వి ల ట్రిల్ ఎడిషన్ లు అయిన జీప్ కంపాస్ మరియు జీప్ మెరీడియన్ యొక్క ట్రైల్ ఎడిషన్ లను లాంచ్ చేసింది. ఈ ప్రత్యేకమైన ఎడిషన్ లు జీప్ యొక్క విలాసవంతమైన ఆఫ్ రోడ్ ప్రరణ ని అందిస్తాయి మరియు బోల్డ్ స్టైల్ తో మేరుగియన్ మరియు అద్భుతమైన యాజమాన్య లాభాల ను కొత్త 'జీప్ ట్రస్ట్' కార్యక్రమం ద్వార అందిస్తాయి. ఈ ప్రత్యేకమైన ఎడిషన్ యొక్క అమ్మకం జులై 15 2025 నుంచి మొదలవుతుంది.జీప్ కంపాస్ ట్రైల్ ఎడిషన్ విభిన్నమైన ట్రైల్ ఎడిషన్ హూడ్ తో పక్క బాడీ డెకల్స్ తో పాటు మ్యాట్ బ్లాక్ గ్రిల్ యాక్సెంట్ తో మరియు న్యూట్రల్ గ్రే ఎలిమెంట్ ల తో మెరుగైన బాహ్య భాగాలను అనగా గ్రిల్ రింగ్ లు, డి ఎల్ ఓ మరియు బ్లాక్ లైట్ మోడలింగ్ ల ను, రూఫ్ రైల్ ఇన్సర్ట్ లను, ఓ ఆర్ వి ఎం లను, జీప్ మరియు కంపాస్ బ్యాడ్జ్ ను , వెనక కింద ఫాసియా ఆపిలిక్ ని మరియు ఎరుపు యాక్సెంట్ ఉన్న ముందు కింద ఫాసియా ని అందిస్తుంది.

## హయాత్ మెంబర్ డే: నెలలో ఒకసారి 18% తగ్గింపు




హయాత్ హోటల్స్ "వరల్డ్ ఆఫ్ హయత్" లాయల్టీ ప్రోగ్రామ్ సభ్యుల కోసం ప్రతి నెల 18వ తేదీన ప్రత్యేకమైన మెంబర్ డే ఆఫర్‌ను ప్రవేశపెట్టింది. ఈ ఆఫర్ ద్వారా, జూలై 18, 2025 నుండి డిసెంబర్ 18, 2025 వరకు, భారతదేశం మరియు నైరుతి ఆసియాలోని హయత్ హోటళ్లలో బుకింగ్ చేసిన సభ్యులకు 18% డిస్కౌంట్, డబుల్ బోనస్ పాయింట్లు మరియు ఇద్దరికి ఉచిత బ్రేక్‌ఫాస్ట్ లభిస్తాయి.

హయాత్ ఈ ఆఫర్‌ను సభ్యులకు మరింత విలువైన, అనుకూలమైన మరియు వ్యక్తిగతమైన ప్రయాణ అనుభవాన్ని అందించడానికి తీసుకొచ్చింది. సభ్యులు %ష్త్రుమ్.ఎశీఎ% లేదా వరల్డ్ ఆఫ్ హయత్ యాప్ ద్వారా బుకింగ్ చేయవచ్చు. ఇంకా సభ్యులుగా చేరని వారు ఉచితంగా సభ్యత్వాన్ని పొందుతూ ఈ ప్రయోజనాలను ఆస్వాదించవచ్చు.

## జేఎస్‌డబ్ల్యూ సిమెంట్: తేమ నిరోధక సిమెంట్ ఆవిష్కరణ




జేఎస్‌డబ్ల్యూ సిమెంట్, దక్షిణ భారతదేశ గృహాల్లో అధిక తేమ సమస్యలను ఎదుర్కొనడానికి టర్బో జెల్ టెక్నాలజీ ఆధారిత సీహెచ్‌డీ వాటర్‌గార్డ్ అనే సూపర్ ప్రీమియం, వాటర్-రిపెలెంట్ సిమెంట్‌ను ఆవిష్కరించింది. ఇది తేమ, తుప్పు, సీపేజ్ సమస్యలను సమర్థవంతంగా నివారిస్తూ గృహ నిర్మాణాలకు దీర్ఘకాలిక రక్షణను కల్పిస్తుంది. ఈ సిమెంట్ టర్బో జెల్ టెక్నాలజీ వల్ల అధిక పటిష్ఠత, మన్నికను అందిస్తుంది.


సీహెచ్‌డీ వాటర్‌గార్డ్‌ను కమోడిటీగా కాకుండా, పనితీరు ఆధారిత సొల్యూషన్‌గా ప్రజలకు అందించాలనే లక్ష్యంతో జేఎస్‌డబ్ల్యూ మార్కెటింగ్‌లో ఓ కొత్త దిశ తీసుకొస్తోంది. ఇది ప్రత్యేకంగా తీర ప్రాంతాల తేమ, ఉప్పు గాలి వంటి సమస్యలకు పరిష్కారంగా నిలుస్తుంది. ఈ ఆవిష్కరణతో జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ ఇండివిడ్యువల్ హోమ్ బిల్డర్లు, కాంట్రాక్టర్లు, ఇంజినీర్లకు ఉత్తమ ఎంపికగా మారనుంది. మరింత అవగాహన కల్పించేందుకు శిక్షణలు, ప్రదర్శనలు, లాయల్టీ ప్రోగ్రాంలు నిర్వహించనున్నారు.

## రుణ రహితంగా రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కొత్త అధ్యాయం

రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ రూ. 3,859.81 కోట్ల రుణాన్ని పూర్తిగా చెల్లించి, దాని ఆర్థిక ప్రయాణంలో కీలక మైలురాయిని సాధించింది. జూన్ 2015లో పునర్నిర్మాణ ఒప్పందంలోకి ప్రవేశించిన ఈ సంస్థ, టర్మ్ లోన్లు జూన్ 2019 నాటికి పూర్తిగా తిరిగి చెల్లించింది. జూలై 11, 2025న రుణదాతలతో ఆర్‌ఈఏ (రీస్ట్రక్చర్డ్ ఎగ్జిట్ అగ్రిమెంట్) పూర్తయ్యింది. దీంతో కంపెనీకి సంబంధించి వర్కింగ్ క్యాపిటల్ సౌకర్యాలు మళ్లీ రెగ్యులర్, స్టాండర్డ్‌గా గుర్తించబడ్డాయి.

రుణ రహితంగా మారడం, పునర్నిర్మాణ ఒప్పందం నుండి విజయవంతంగా బయటపడటం ద్వారా, రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తన క్రెడిట్ రేటింగ్‌లు మరియు బ్యాంక్ అసెస్‌మెంట్‌లను మెరుగుపరుచుకునే స్థితిలో ఉంది. మేనేజింగ్ డైరెక్టర్ వై.ఆర్. నాగరాజా మాట్లాడుతూ, ఈ మైలురాయిని కంపెనీ బృందం అంకితభావంతో సాధించిందన్నారు. పర్యావరణ అనుకూల మౌలిక సదుపాయాల రంగంలో వ్యూహాత్మక లక్ష్యాల్ని వేగంగా ముందుకు తీసుకెళ్లడంలో ఈ ఆర్థిక స్వేచ్ఛ బలమైన అడుగు కావాలన్నారు. వాటాదారులు, పెట్టుబడిదారులు, రుణదాతలు, ఆడిటర్లు అందించిన మద్దతుకు సంస్థ కృతజ్ఞతలు తెలియజేసింది.


## ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా ప్రారంభించిన గాల్వనైజింగ్ స్టీల్ యూనిట్



ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా గుజరాత్‌లోని హాజీరా ప్లాంట్‌లో, దేశంలో మొట్టమొదటిగా అత్యాధునిక నిరంతర గాల్వనైజింగ్ లైన్ ను ప్రారంభించింది. ఈ యూనిట్ 1180 ఎంపీఏ వరకు అధిక బలాన్ని కలిగిన అడ్వాన్స్‌డ్ హై-స్ట్రెంత్ స్టీల్‌ను వాహన తయారీ రంగం కోసం ఉత్పత్తి చేయగలదు. దేశీయంగా ఉత్పత్తి చేసిన ఈ స్టీల్ దిగుమతులపై ఆధారాన్ని తగ్గించడంతో పాటు, నాణ్యత పరంగా అభివృద్ధి చెందిన దేశాల ప్రమాణాలను తలపిస్తుంది. ఇది ₹60,000 కోట్ల విస్తరణ ప్రాజెక్టులో భాగంగా ప్రారంభించబడిన మొదటి యూనిట్ కావడం విశేషం.

ఈ సీజీఎల్ యూనిట్ ద్వారా ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా 'మేక్ ఇన్ ఇండియా' మరియు 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాలను ముందుకు తీసుకెళ్తోంది. ఇది విలువ ఆధారిత ఉత్పత్తులను దేశంలో తయారు చేయడమే కాకుండా, డీకార్బనైజేషన్ లక్ష్యాల కోసం పర్యావరణ అనుకూల సాంకేతికతలను అనుసరిస్తోంది. కంపెనీ ప్రస్తుతం 9 ఎంటిపిఏ ఉత్పత్తి సామర్థ్యాన్ని 15 ఎంటిపిఏకి పెంచుతున్నదీంతో పాటు, హాజీరా ప్లాంట్‌ను 24 ఎంటిపిఏకి విస్తరించడంపై దృష్టి సారించింది. అదనంగా, ఆంధ్రప్రదేశ్ మరియు ఒడిశాలలో కూడా కొత్త స్టీల్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు కొనసాగుతున్నాయి.

## వర్షాకాలంలో చర్మానికి ఆయుర్వేద ఆహార చిట్కాలు



వర్షాకాలంలో చర్మం మెరుపును కోల్పోయి, జంగా మారే ప్రమాదం ఉంది. ఇది అలెర్జీలు, మొటిమలు, నల్ల మచ్చలు వంటి సమస్యలకు దారితీస్తుంది. ఆయుర్వేద నిపుణురాలు డాక్టర్ మధుమిత కృష్ణన్ ప్రకారం, సహజ, పోషకమైన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా లోపల్నించి శరీరాన్ని శుద్ధి చేసి చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చు. బాదం, హెర్బల్ టీలు, ఆకుకూరలు, పసుపు, నెయ్యి వంటి పదార్థాలు వాత, పిత్త, కఫ దోషాలను సమతుల్యం చేసి శరీరానికి జీవశక్తిని అందిస్తాయి. ముఖ్యంగా నెయ్యి, పసుపు వంటి ఆహార పదార్థాలు అకాల వృద్ధాప్యాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.ఆహారంలో కాలానుగుణ పండ్లు, ఆకుకూరలు, హెర్బల్ టీలు చేర్చడం ద్వారా జీర్ణక్రియను మెరుగుపరచి, శరీరాన్ని డిటాక్స్ చేయవచ్చు. దానిమ్మ, బేరి, తులసి, అల్లం వంటి పదార్థాలు చర్మాన్ని లోపలినుంచి ఆరోగ్యంగా ఉంచుతాయి. వర్షాకాలంలో ఆయుర్వేద ఆహార నియమాలు పాటించడం ద్వారా సహజంగా మెరిసే చర్మాన్ని పొందవచ్చు. డాక్టర్ మధుమిత సూచించిన ప్రకారం, ఈ పద్ధతులు తక్కువ ఖర్చుతో, తేలికగా అందుబాటులో ఉండే సహజ మార్గాల్లో ఆరోగ్యకరమైన చర్మాన్ని అందించగలవు.

# రష్యాతో స్నేహం చేస్తే దెబ్బతింటారు

## భారత్, చైనాకు నాటో చీఫ్ వార్నింగ్

బీజింగ్: దేశాల మధ్య మళ్లీ ఉద్రిక్తతలు పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ప్రశాంత వాతావరణం నెలకొనగా.. ఉక్రెయిన్-రష్యా యుద్ధం కారణంగా మళ్లీ టెన్షన్ వాతావరణం నెలకొనే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఉక్రెయిన్పై యుద్ధం ఆపాలని రష్యాపై అమెరికా ఒత్తిడి తెస్తోంది. కానీ పుతిన్ మాత్రం ఏ మాత్రం వెనుకడుగు వేయడం లేదు. యుద్ధం ఆపేదిలేదని తెగేసి చెబుతున్నారు. ఈ నేపథ్యంలో రష్యాతో వాణిజ్య సంబంధాలు కలిగిన దేశాలను ఇబ్బంది పెట్టాలని ట్రంప్ భావిస్తున్నారు.
ఇప్పటికే ఇలాంటి వార్నింగ్ ఇచ్చారు. రష్యాతో సంబంధాలు కలిగిన దేశాలపై 500 శాతం సుంకాలు విధిస్తామని.. భారత్, చైనాలను హెచ్చరించారు. అంతేకాకుండా 50 రోజుల్లో రష్యా శాంతి ఒప్పందాలకు రాకపోతే భారీగా సుంకాలు విధిస్తామని రష్యాను హెచ్చరించారు. ఇలా రష్యాపై అనేక రకాలుగా ఒత్తిళ్లు పెంచుతున్నారు.
తాజాగా నాటో చీఫ్ మార్క్ రుట్టే కూడా రష్యాతో వాణిజ్య సంబంధాలు కలిగిన భారత్, చైనా, బ్రెజిల్కు వార్నింగ్ ఇచ్చారు. రష్యాతో వ్యాపారం కొనసాగిస్తే తీవ్రంగా నష్టపోతారని బ్రెజిల్, చైనా, భారతదేశానికి నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే బుధవారం హెచ్చరించారు.
మార్క్ రుట్టే అమెరికా కాంగ్రెస్లో సెనేటర్లతో సమావేశం అయ్యారు. ట్రంప్తో కూడా భేటీ అయ్యారు. ఈ భేటీ తర్వాత మార్క్ రుట్టే ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్, చైనా, బ్రెజిల్ దేశాలు పరిశీలన చేసుకోవాలని.. లేదంటే తీవ్రంగా దెబ్బతినాల్సి ఉంటుందని విలేకర్లతో మాట్లాడుతూ రుట్టే ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ మూడు దేశాల పెద్దలు పుతిన్కు ఫోన్ చేసి శాంతి చర్చల గురించి ఆలోచించాలని చెప్పాలని సూచించారు. లేదంటే భారత్, చైనాపై భారీ స్థాయిలో తీవ్ర ప్రభావం పడొచ్చని చెప్పుకొచ్చారు.
ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఉక్రెయిన్-రష్యా యుద్ధం ఆపేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. కానీ రష్యా అధ్యక్షుడు పుతిన్ మాత్రం అందుకు అంగీకరించట్లేదు. దీంతో ట్రంప్కు కోపం వచ్చింది. ఉక్రెయిన్కు ఆయుధాలు సరఫరా చేసి.. మాస్కోను దెబ్బకొట్టాలని ప్రణాళికలు రచిస్తున్నారు.




# గల్వాన్ ఘర్షణల తర్వాత తొలిసారి.. చైనా పర్యటనకు మోదీ..!

### తియాంజిన్ వేదికగా షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ శిఖరాగ్ర సదస్సు - వచ్చే నెలలో జరిగే ఎస్సీఓ సదస్సుకు ప్రధాని

### దౌత్య సంబంధాలను పునరుద్ధరించేందుకు ప్రయత్నాలు - ఇప్పటికే ఎస్సీవో సభ్యదేశాల విదేశాంగ మంత్రుల సదస్సులో పాల్గొన్న జైశంకర్

ఢిల్లీ: లద్దాఖ్ సరిహద్దుల్లో సైనికుల మధ్య ఘర్షణతో భారత్-చైనా మధ్య స్తంభించిన దౌత్య సంబంధాలను పునరుద్ధరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ తరుణంలో ఓ కీలక పరిణామం చోటుచేసుకోనుంది. మరికొన్ని రోజుల్లో భారత ప్రధాని నరేంద్రమోదీ చైనా పర్యటనకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. వచ్చే నెలలో జరిగే ఎస్సీఓ సదస్సుకు ప్రధాని హాజరుకానున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే ఇటీవల భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ చైనాలో పర్యటించి జిన్పింగ్తో భేటీ అయ్యారు. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల్లో ఇటీవలి పరిణామాల గురించి వీరివురూ చర్చించారు. ఎస్సీవో సభ్యదేశాల విదేశాంగ మంత్రుల సదస్సులో జైశంకర్ ప్రసంగించారు. జమ్మూకశ్మీర్ను పర్యాటకంగా దెబ్బతీసి, మతపరమైన విభజన తెచ్చేందుకే పహల్గాంలో ఉగ్రవాదులు దాడి చేశారని.. పాక్, చైనా మంత్రుల సమక్షంలోనే తెలిపారు. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి.
ఆగస్టు 31-సెప్టెంబరు 1 తేదీల్లో తియాంజిన్ వేదికగా షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ శిఖరాగ్ర సదస్సు జరగనుంది. ఈ భేటీలో మోదీతో పాటు రష్యా అధినేత పుతిన్, ఇతర దేశాధినేతలు పాల్గొనున్నట్లు సమాచారం. బీజింగ్ పర్యటనలో భాగంగా చైనా అధ్యక్షుడు షీ జిన్పింగ్ తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దేశాధినేతలిద్దరూ గతేడాది అక్టోబరులో రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సు సందర్భంగా ముఖాముఖీగా సమావేశమైన సంగతి తెలిసిందే.



**భద్రత సవాళ్లకు దీటుగా ఎస్సీవో**
2020 తర్వాత నుంచి మోదీ చైనాకు వెళ్లడం మళ్లీ ఇప్పుడే కానుంది. తొలిసారిగా 2015లో బీజింగ్కు వెళ్లిన భారత ప్రధాని.. ఇప్పటివరకు ఐదుసార్లు ఆ దేశంలో పర్యటించారు. అయితే, ఐదేళ్ల క్రితం తూర్పు లద్దాఖ్లోని గల్వాన్ లోయలో ఇరుదేశాల మధ్య సైనికుల ఘర్షణతో సంబంధాలు దెబ్బతిన్నాయి. వీటిని పునరుద్ధరించేందుకు ఇప్పుడు చర్చలు జరుగుతున్నాయి.
ఈ క్రమంలోనే ఇటీవల భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ చైనాలో పర్యటించి జిన్పింగ్తో భేటీ అయ్యారు. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల్లో ఇటీవలి పరిణామాల గురించి వీరివురూ చర్చించారు. అంతకుముందు ఎస్సీవో సభ్యదేశాల విదేశాంగ మంత్రుల సదస్సులో జైశంకర్ ప్రసంగిస్తూ.. ఉగ్రవాద సవాళ్లను ఎదుర్కొనే విషయంలో ఏమాత్రం రాజీ పడకూడదని గట్టిగా చెప్పారు. జమ్మూకశ్మీర్ను పర్యాటకంగా దెబ్బతీసి, మతపరమైన విభజన తెచ్చేందుకే పహల్గాంలో ఉగ్రవాదులు దాడి చేశారని.. పాక్, చైనా మంత్రుల సమక్షంలోనే తెలిపారు. సభ్యదేశాల ప్రాదేశిక సార్వభౌమత్వాన్ని అందరూ గౌరవించాల్సిందేనన్నారు.

# ఉక్రెయిన్ ప్రధాని రాజీనామా

## కొత్త ప్రధానిగా జెలెన్స్కీ స్నేహితురాలు



ఉక్రెయిన్ ప్రభుత్వంలో పునర వ్యవస్థీకరణ చోటుచేసుకుంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ చేర్పులు.. మార్పులకు పూనుకున్నారు. ఇందులో భాగంగా ఉక్రెయిన్ ప్రధాని డెనిస్ ష్మిహాల్ రాజీనామా చేశారు. మంగళవారం ష్మిహాల్ తన ప్రధాని పదవికి రాజీనామా చేశారు. అయితే అమెరికా మద్దతుతో రష్యాపై భారీ దాడులకు ఉక్రెయిన్ సిద్ధపడతోంది. ఇందులో భాగంగానే జెలెన్స్కీ ఈ మార్పులు.. చేర్పులకు పూనుకున్నట్లు తెలుస్తోంది. ఇక నూతన ప్రధానిగా ప్రస్తుత ఆర్థిక మంత్రి, ఉప ప్రధాని అయిన యులియా స్విరిడెంకోను జెలెన్స్కీ ప్రతిపాదించారు. యులియా.. జెలెన్స్కీకి సన్నిహితురాలు. అంతేకాకుండా సుదీర్ఘకాలం నుంచి మంచి మిత్రురాలు కూడా. అంతేకాకుండా అమెరికా, ఉక్రెయిన్ ఖనిజ ఒప్పందం చర్చల్లో యులియా కీలకపాత్ర పోషించింది. అలాగే పశ్చిమ దేశాల మిత్రులతో జరిగిన పలు ఉన్నతస్థాయి చర్చల్లోనూ ఈమె చురుగ్గా వ్యవహరించారు. ఈ నేపథ్యంలో ప్రధాని పదవికి యులియాను సెలెక్ట్ చేశారు. ఇక ష్మిహాల్ 2020, మార్చి నుంచి ప్రధాని పదవిలో ఉన్నారు. ష్మిహాల్ రక్షణ మంత్రిగా నియమితులయ్యే అవకాశం ఉందని జెలెన్స్కీ సోమవారం తెలిపారు. ఇక ఈ వారంలో యులియా నామినేషన్పై పార్లమెంట్లో ఓటింగ్ జరగనుంది. ఇక రాబోయే ఆరు నెలలకు సంబంధించిన ప్రణాళికలను గురించి ఇప్పటికే యులియాతో చర్చించినట్లు జెలెన్స్కీ తెలిపారు.

# 'ఆపరేషన్ సిందూర్' వేళ పాక్ డ్రోన్లు భారత్ కు నష్టాన్ని కలిగించలేదు

### స్వదేశీకరణపై జరిగిన ఎగ్జిమిషన్ కమ్ వర్క్షాప్ లో సీడీఎస్ అనిల్ చౌహాన్



న్యూఢిల్లీ: ఆపరేషన్ సింధూర్ సమయంలో పాకిస్థాన్ డ్రోన్లను ఉపయోగించిందని, అవి భారత డిఫెన్స్ వ్యవస్థకు ఎలాంటి నష్టాన్ని కలిగించలేదని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ అన్నారు. పాక్ ఉపయోగించిన ఆ డ్రోన్లను చాలావరకు స్వదేశీ టెక్నాలజీతో నిర్మూలించామని పేర్కొన్నారు. ప్రస్తుతం డ్రోన్లు ఒక మిలిటరీ సాధనంగా మారాయని వివరించారు. నిన్నటి ఆయుధ వ్యవస్థలతో నేటి యుద్ధాన్ని గెలవలేమని అన్నారు. నేటి యుద్ధాన్ని రేపటి సాంకేతికతోనే పోరాడాలని చెప్పారు. దిల్లీలో జరిగిన యుఎవి %ఴ% సి-యుఏఎస్ స్వదేశీకరణపై జరిగిన వర్క్షాప్లో ఆయన ఈ మేరకు కామెంట్స్ చేశారు.
'ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ డ్రోన్లు, మందుగుండు సామగ్రిని ఉపయోగించింది. వాటిలో ఏదీ కూడా భారత్ సైనిక లేదా పౌర మౌలిక సదుపాయాలపై ఎటువంటి నష్టం కలిగించలేదు. చాలా వరకు కైనెటిక్, నాన్ కైనటిక్ పద్ధతుల్లో ఆ డ్రోన్లను కూల్చివేశాం. కొన్ని డ్రోన్లను రికవరీ చేశాం. ఇక డ్రోన్ల గురించి మనం మాట్లాడుతున్నప్పుడు యుద్ధంలో పరిణామాత్మక మార్పును తీసుకువస్తున్నాయా? లేదా? అని ఆలోచించాల్సి వస్తుంది. డ్రోన్ల వ్యవస్థలో జరుగుతున్న అభివృద్ధి ఓ పరిణామాత్మక ప్రక్రియ కాగా, వాటి వినియోగం మాత్రం యుద్ధ రంగంలో విప్లవాత్మక మార్పును తీసుకొచ్చింది. డ్రోన్ల వినియోగ సామర్థ్యం పెరిగినా కొద్దీ, భారత్ సైన్యం వాటిని విప్లవాత్మకంగా ఉపయోగించడం ప్రారంభించాయి. ఇటీవల కాలంలో జరుగుతున్న యుద్ధాల్లో డ్రోన్ల పనితీరును ప్రత్యక్షంగా చూస్తున్నాం' అని చౌహాన్ అన్నారు.

**విదేశీ సాంకేతికపై ఆధారపడటం ప్రమాదకరం**
'దేశీయంగా అభివృద్ధి చేసిన కౌంటర్-యూఏఎస్ వ్యవస్థలు ఎందుకు కీలకమో ఆపరేషన్ సిందూర్ మనకు స్పష్టం చేసింది. మనల్ని మనం రక్షించుకోవడానికి స్వదేశీ సామర్థ్యాల్లో పెట్టుబడి పెట్టాల్సిన అవసరం ఉంది. అలాగే వాటిని నిర్మించుకోవాలి. రక్షణ, దాడి లక్ష్యాల కోసం కీలకంగా మారిన ఈ వ్యవస్థల విషయంలో మనం పూర్తిగా విదేశీ సాంకేతికతపై ఆధారపడలేం. ఆపరేషన్ సిందూర్ సమయంలో విదేశీ సాంకేతికతపై ఆధారపడి వల్ల ఎలాంటి సమస్యలు ఎదురవుతాయో స్పష్టంగా తెలిసింది. వాటిపై ఆధారపడితే అది మన సన్నద్ధతను బలహీనపరుస్తుంది. ఉత్పత్తిని పెంచే సామర్థ్యాన్ని పరిమితం చేస్తుంది. అలాగే అవసరమైనప్పుడు విడిభాగాల కొరతకు దారితీస్తుంది. అంతేకాకుండా, విదేశీ సామర్థ్యం గురించి అందరికీ తెలుసు. దీంతో ప్రత్యర్థులు ఈ వ్యవస్థల సామర్థ్యం ఆధారంగా మన వ్యూహాలను అంచనా వేయగలరు' అని సీడీఎస్ చౌహాన్ అన్నారు.

# వారానికి 100 గంటలు పనిచేసే ఏకైక వ్యక్తి మోడీ



### ఇన్ఫోసిస్ నారాయణమూర్తి ప్రశంసలు

న్యూఢిల్లీ : పని గంటలపై కొంతకాలంగా దేశంలో పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో వారంలో 100 గంటలు పనిచేసే వ్యక్తి ప్రధాని మోదీ మాత్రమేనని ఇన్ఫోసిస్స హ వ్యవస్థాపకులు నారాయణమూర్తి అభిప్రాయపడ్డారు. ఎంపీ తేజస్వీ సూర్య ఈ విషయాన్ని తెలిపారు. నారాయణమూర్తితో కలిసి విమానంలో ప్రయాణించగా.. తమ మధ్య పని గంటలపై చర్చ జరిగినట్లు వెల్లడించారు. ముంబయి నుంచి బెంగళూరుకు తిరిగి వెళ్తుండగా నారాయణమూర్తితో కలిసి విమానంలో ప్రయాణించినట్లు తేజస్వీ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. తమ మధ్య ఎంతో స్ఫూర్తిదాయకమైన సంభాషణ జరిగిందన్నారు. భారత ఐటీ సేవల రంగానికి నారాయణమూర్తి మార్గదర్శకత్వం వహించి.. దానిని ప్రపంచ శక్తి కేంద్రంగా మార్చారన్నారు. ఇన్ఫోసిస్ లక్షలాది మంది మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కారణమవుతుందన్నారు. ఈసందర్భంగా ఏఐ, నైతిక విలువలు తదితర అంశాల గురించి కూడా తమ మధ్య చర్చకు వచ్చాయని తెలిపారు. కాగా.. 'మీరు చెప్పిన వారానికి 70 గంటలు పని చేయడానికి ప్రయత్నిస్తున్నా' అని నారాయణమూర్తితో సరదాగా చెప్పానని తేజస్వీ పేర్కొన్నారు. అందుకు 'నాకు తెలిసి వారానికి 100 గంటలు పనిచేసే వ్యక్తి ఒక్క ప్రధాని నరేంద్ర మోదీ మాత్రమే' అని ఆయన బదులిచ్చారని తెలిపారు. ప్రపంచ దేశాలతో పోటీపడాలంటే భారత్లోని యువత వారానికి 70 గంటల పాటు పని చేయాలని నారాయణమూర్తి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. కొందరు దీన్ని సమర్థించగా.. మరికొందరు వ్యతిరేకించారు. వారానికి 90 గంటల పాటు పని చేయాలంటూ ఎల్ అండ్ టి ఛైర్మన్ ఎస్.ఎన్. సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలూ నెట్టింట చర్చకు దారితీశాయి.

# అమెరికా నుంచి భారత్ సరిహద్దుకు అపాచీ హెలికాప్టర్లు

న్యూఢిల్లీ : భారత వైమానికదళం యుద్ధ, నిఘా సామర్థ్యం మరింత బలోపేతం కానుంది. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అపాచీ హెలికాప్టర్లు ఈనెల 21న అమెరికా నుంచి అందనున్నాయి. వాటిని పాకిస్థాన్ సరిహద్దుల్లో మోహరించనున్నట్లు రక్షణశాఖ వర్గాలు తెలిపాయి. ఈ హెలికాప్టర్లను ట్యాంక్-ఇన్-ఎయిర్గా పిలుస్తారు. ఏహెచ్ -64ఈ అధునాతన హెలికాప్టర్ల స్క్వాడ్రన్ను హిండన్ వైమానిక స్థావరంలో మోహరించనున్నట్లు పేర్కొన్నారు.
**పఠాన్కోట్, జోర్హాట్లో మోహరింపు :** అయితే 15 నెలల క్రితం సైన్యానికి తొలి అపాచీ హెలికాప్టర్లు అందగా వాటిని జోధ్పూర్ సైనిక స్థావరంలో మోహరించారు. ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ పరిస్థితులు అస్థిరంగా ఉన్న నేపథ్యంలో అపాచీ హెలికాప్టర్ల బట్వాడా ఆలస్యమైంది. ఇప్పటికే వైమానిక దళానికి రెండు స్క్వాడ్రన్ల అపాచీ హెలికాప్టర్లు అందాయి. వాటిని పఠాన్కోట్, జోర్హాట్లో మోహరించారు.

**ఆరు వందల మిలియన్ డాలర్లకు ఆరు అపాచీ హెలికాప్టర్లు**
గతంలో భారత వైమానిక దళం 22 అపాచీ హెలికాప్టర్లు కొనుగోలు కోసం అమెరికా ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. వాటిని 2020 జులైలో బట్వాడా చేసింది. 2021లో అమెరికా అధ్యక్షునిగా తొలిసారి బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ భారత పర్యటనకు వచ్చిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆరు వందల మిలియన్ డాలర్లకు ఆరు అపాచీ హెలికాప్టర్లు కొనుగోలు చేసేందుకు ఒప్పందం చేసుకుంది.

**అమెరికా నుంచి ఇప్పటికే రావాల్సి ఉన్నా!**
తొలి దశ హెలికాప్టర్లను గతేడాది మే, జూన్ మధ్య కాలంలో బట్వాడా చేయాల్సి ఉన్నప్పటికీ ఆలస్యమైంది. 2023లో హైదరాబాద్ టాటా-బోయింగ్ ఎయిర్స్పేస్ లిమిటెడ్ నుంచి సైన్యం మొదటి బ్యాచ్ ఏహెచ్ -64 అపాచీ హెలికాప్టర్లు అందుకుంది. టాటా అడ్వాన్స్ సిస్టమ్స్, బోయింగ్ సంయుక్త భాగస్వామ్యంతో వాటిని తయారు చేశాయి. కాగా, అపాచీ హెలికాప్టర్లు ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లో అయినా లక్ష్యాన్ని కచ్చితంగా ఛేదించగలవు. అత్యాధునిక వ్యవస్థలతో రూపొందించిన వాటిలో నైట్ విజన్ నావిగేషన్ వ్యవస్థలు ఉన్నాయి. అవి సైన్యం సామర్థ్యాలను మరింత ప్రభావవంతంగా చేస్తాయి.



అదనంగా వాటిలో కమ్యూనికేషన్, నావిగేషన్, సెన్సార్, ఆయుధ వ్యవస్థలు కూడా ఉన్నాయి. అపాచీ హెలికాప్టర్లను దాడి చేయడానికి మాత్రమే కాకుండా భద్రత, నిఘా, శాంతి కార్యకలాపాల్లోనూ ఉపయోగించవచ్చు.

# పీఎం ధన్ ధాన్య కృషి యోజన'కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం..


### నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, రుణ లభ్యతను సులభతరం చేయడమే లక్ష్యం

### 100 జిల్లాల్లో అమలు! భారతీయ వ్యోమగామి శుక్లాకు అభినందనలు- పలు కీలక నిర్ణయాలు



**ఢిల్లీ:** కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. 'పీఎం ధన్ ధాన్య కృషి యోజన' )కు ఆమోదం తెలిపింది. వ్యవసాయ, అనుబంధ రంగాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఏటా రూ.24వేల కోట్ల వ్యయంతో దేశ వ్యాప్తంగా 100 జిల్లాల్లో ఈ ప్రోగ్రామ్ని అమలు చేయనున్నారు. 2025-26 నుంచి ఆరేళ్ల కాలానికి 100 జిల్లాలను కవర్ చేసేలా దీన్ని చేపట్టనున్నారు. అలాగే, పునరుత్పాదక ఇంధనంలో ఎన్టీపీసీకి రూ.20వేల కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే, రోదసిలో 18 రోజులు గడిపి, అనేక ప్రయోగాలను నిర్వహించి విజయవంతంగా భూమికి తిరిగివచ్చిన వ్యోమగామి శుభాంశు శుక్లాను అభినందిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార, ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.
'పీఎం ధన్ ధాన్య కృషి యోజన' అమలు ఇలా..
వ్యవసాయ రంగంలో ఉత్పాదకతను పెంచడం, పంటల్లో వైవిధ్యీకరణ, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, పంటకోత తర్వాత గ్రామస్థాయిల్లో దిగుబడులను నిల్వ చేసేందుకు గోదాముల సదుపాయం, నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, రుణ లభ్యతను సులభతరం చేయడమే లక్ష్యంగా పీఎం ధన్ ధాన్య కృషి యోజనను రూపొందించారు. ఈ కార్యక్రమం కోసం ఏటా రూ.24వేల కోట్లు వ్యయం చేయనున్నారు.
మొత్తం 11 శాఖల్లో 36 పథకాలు, రాష్ట్రంలోని ఇతర పథకాలు, ప్రైవేటు రంగంతో స్థానిక భాగస్వామ్యం ద్వారా దీన్ని అమలు చేయనున్నారు. ఉత్పాదకత తక్కువగా ఉండటం, అన్ని రుతువుల్లోనూ పంట సాగుబడి చేయకపోవడం, రుణ లభ్యత అత్యంత తక్కువగా ఉండటం అనే మూడు కీలక సూచికల ఆధారంగా 100 జిల్లాలను గుర్తిస్తారు. ఈ పథకం సమర్థవంతంగా అమలు జరిగేలా పర్యవేక్షించేందుకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. ప్రతి ధన్-ధాన్య జిల్లాలో ఈ పథకం పురోగతిని 117 పెర్ఫామెన్స్ ఇండికేటర్ల ద్వారా పర్యవేక్షిస్తారు. దీని ద్వారా ఏటా 1.7కోట్ల మంది రైతులకు ప్రయోజనం కలిగే అవకాశం ఉన్నట్లు అంచనా. ప్రధానినరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ న్యూఢిల్లీలో సమావేశమైంది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అలాగే యాక్సియం 4 మిషన్ విజయవంతం కావడం పట్ల కేబినెట్ హర్షం వ్యక్తం చేసింది.
ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ బుధవారం న్యూఢిల్లీలో సమావేశమైంది. ఈ సమావేశంలో కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అలాగే యాక్సియం - 4 మిషన్ విజయం కావడంపై హర్షం వ్యక్తం చేసింది. ఈ మిషన్లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష యాత్రకు సురక్షితంగా వెళ్లి వచ్చినద అలాగే ఎన్టీపీసీ అనుబంధ సంస్థ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను అభివృద్ధి పరిచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపింది. ఎన్టీపీసీ ఈక్విటీ ఇన్ఫ్యూషన్ రూపంలో ఎన్జీఈఎల్లో ఇప్పటి వరకు రూ. 7,500 పెట్టుబడి పెట్టినట్లు వివరించింది. ఇక ఎన్జీఈఎల్లో రూ. 20 వేల కోట్ల పెట్టుబడికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

# రాజస్థాన్లో భారీ వర్షాలు..12 మంది మృతి



జైపూర్: రాజస్థాన్ లో తీవ్ర వర్షాలు ముంచెత్తుతున్నాయి. గత కొన్ని రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల.. జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. ముఖ్యంగా కోటా, పాలి, జాలోర్, ధోల్పూర్ జిల్లాల్లో వర్షాల తీవ్రత అధికంగా ఉండటంతో రహదారులు, నివాసాలు నీట మునిగిపోయాయి.
**వర్షాల వల్ల ప్రాణ నష్టం :** వేర్వేరు జిల్లాల్లో వర్షాల కారణంగా జరిగిన ప్రమాదాల్లో.. మొత్తం 12 మంది ప్రాణాలు కోల్పోయారు. గజం కింద నుంచి వరద ప్రవహించిన ఘటనల్లో కొంతమంది నీటిలో కొట్టుకుపోయారు. మరికొంతమంది విద్యుత్ షార్ట్ సర్క్యూట్, గోడకూలిన ఘటనల్లో మృతి చెందారు. పలు ప్రాంతాల్లో ఇళ్లకు పగుళ్లు వచ్చాయి కొన్నిచోట్ల గోడలు కూలిపోయాయి. ఈ నేపథ్యంలో పోలీసు బృందాలు, రెవెన్యూ అధికారులు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది బాధిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టారు.
**కోటా నగరంలో నదులు పొంగిపొర్లుతున్నాయి :** చంబల్ నది పరివాహక ప్రాంతాల్లో.. వర్షపాతం అధికంగా ఉండటంతో నది పొంగిపొర్లుతోంది. కోటా నగరంలో వందలాది ఇండ్లు నీటిలో చిక్కుకుపోయాయి. అధికారులు స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. వర్షపు నీరు లోతట్టు ప్రాంతాల్లోకి వచ్చి చేరడంతో.. రహదారి రవాణా అంతరించిపోయింది. పలుచోట్ల వాహనాలు నీటిలో మగ్గిపోయాయి. అనేక విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి
**రైల్వే ట్రాక్లు జలమయం - రాకపోకలకు అంతరాయం :** పలు రైల్వే ట్రాక్లపై వరద నీరు నిలిచిపోవడంతో.. అనేక రైళ్లు రద్దయ్యాయి. ముఖ్యంగా కోటా మార్గంలో ట్రాక్ పూర్తిగా నీటిమునిగింది. ఈ మార్గంలో ప్రయాణిస్తున్న ట్రైన్లు అవసరాల్లేకుండా నిలిపివేయబడ్డాయి. పలు రైలు ప్రయాణికులు మధ్యలో నిలిచిపోయిన ట్రైన్లలో చిక్కుకుపోయారు. వారికి తాగునీరు, ఆహారం అందించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.
**పాఠశాలలు మూత.. అధికారుల అప్రమత్తత :** పలు జిల్లాల్లో విద్యాసంస్థలు తాత్కాలికంగా మూసివేసినట్లు అధికారులు ప్రకటించారు. వర్షాల ప్రభావం అధికంగా ఉన్న ప్రాంతాల్లో.. పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు ఇళ్లకే పరిమితమయ్యారు. జిల్లా కలెక్టర్లు, తహసీల్దార్లు, మండల అధికారులు తక్షణమే.. ముంపు ప్రాంతాల్లో చేరి పరిస్థితిని సమీక్షిస్తున్నారు.
**వర్షాల తీవ్రతపై వాతావరణ శాఖ హెచ్చరిక :** ఇండియన్ మెటీరోలాజికల్ డిపార్ట్మెంట్ ప్రకారం, మరో రెండు రోజుల పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో.. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. కోటా, పాలి, ధోల్పూర్, భరత్పూర్, బూంది తదితర జిల్లాల్లో రెడ్ అలర్ట్ జారీ చేశారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు.
**ప్రభుత్వం సన్నద్ధత :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో.. అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించి, పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. అవసరం ఐన చోట ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, ఫైర్ సర్వీసులు మోహరించాయి. సహాయక చర్యలు వేగంగా సాగుతున్నాయి. నష్టాన్ని అంచనా వేసి, బాధితులకు నష్టపరిహారం అందజేయడానికి చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

# కులగణనకు తెలంగాణ ఆదర్శం

### -కన్నడ సీఎం సిద్ధరామయ్య కితాబు



**బెంగళూరు:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ సంకల్పం వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణనకు తలొగ్గిందని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య అన్నారు. తెలంగాణలో నిర్వహించిన కులసర్వేను ఆదర్శంగా తీసుకుని కులగణన చేపట్టాలని కేంద్రానికి సూచించారాయన. ప్రతిపక్ష పార్టీలు, అనేక రాష్ట్ర ప్రభుత్వాలు కుల ఆధారిత జనాభా గణనను నవీకరించాలని మళ్ళీ డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో సిద్ధరామయ్య వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కులగణన కేవలం వర్గాలను లెక్కించేందుకే కాదని, వ్యక్తుల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ పరిస్థితులపై వివరణాత్మక డేటాను కలిగి ఉండాలన్నారు. అంతకుముందు బెంగళూరులో నిర్వహించిన తొలి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఓబిసి సలహా మండలి సమావేశంలో సీఎం సిద్ధరామయ్య మాట్లాడుతూ.. రాజకీయాలు, విద్య మరియు ఆర్థిక వ్యవస్థలో వెనుకబడిన వర్గాలకు న్యాయమైన ప్రాతినిధ్యం లభించకపోతే భారతదేశ ప్రజాస్వామ్యం అసంపూర్ణంగా ఉంటుందని అన్నారు. భారతదేశంలో పూర్తి కులగణన 1931లో జరిగింది. 2011లో జరిగిన సామాజిక-ఆర్థిక, కులగణన లో పరిమిత డేటా సేకరించబడినప్పటికీ, దాని ఫలితాలను వెల్లడించలేదు.

# గత ఏడాదిలో 357 మంది మావో లనుంచంపేసారు

### ఇక వ్యూహం మార్చాలంటూ మావోల తాజా డాక్యుమెంట్ వెల్లడి

**న్యూఢిల్లీ:** గత ఏడాదిలో 357 మంది మావోయిస్టులు చనిపోయినట్లు సిపిఐ (మావోయిస్టు) పార్టీ అంగీకరించింది. ఈ మేరకు కేంద్ర కమిటీ జూన్ 23న 22 పేజీల పత్రాన్ని కార్యకర్తలు, సానుభూతిపరులకు అందజేసింది.
ప్రభుత్వ కఠిన తీవ్రవాద వ్యతిరేక కార్యకలాపాల మధ్య తమకు గత ఏడాది కాలంలో తీవ్ర స్థాయిలో ప్రాణ నష్టం జరిగినట్లు నిషేధిత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టు) లేదా సిపిఐ (మావోయిస్టు) అంగీకరించింది. వామపక్ష తిరుగుబాటుదారులకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారాన్ని ఎదుర్కోవటానికి వర్గ పోరాటంలో విస్తృత ప్రజానీకాన్ని సమీకరించడం ద్వారా సరళమైన గెరిల్లా యుద్ధానికి పిలుపునిచ్చింది.

**మృతుల్లో 136 మంది మహిళలు**
గత ఏడాదిలో 357 మంది మావోయిస్టులు చనిపోయినట్లు అంగీకరిస్తూ సిపిఐ (మావోయిస్టు) కేంద్ర కమిటీ జూన్ 23న 22 పేజీల పత్రాన్ని కార్యకర్తలు, సానుభూతిపరులకు అందజేసింది. చనిపోయిన 357 మంది మావోయిస్టుల్లో 136 మంది మహిళలు ఉన్నారని మావోయిస్టు డాక్యుమెంట్ కాపీలో పేర్కొన్నారు. వీరిలో నలుగురు అనారోగ్యం, సరైన వైద్యం అందక చనిపోయారని, ఒకరు ప్రమాదంలో, 80 మంది బూటకపు ఎన్కౌంటర్లలో, 269 మంది చుట్టుముట్టిన దాడుల్లో మరణించారని తెలిపింది.

**నలుగురు కేంద్ర కమిటీ సభ్యులు**
మృతుల్లో బస్వరాజు సహా నలుగురు కేంద్ర కమిటీ సభ్యులు, 16 మంది రాష్ట్ర కమిటీ స్థాయి నాయకులు, 17 మంది పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్జీఏ) సభ్యులు, ఆరుగురు ప్రజా సంస్థాగత విభాగాలకు చెందినవారు, 34 మంది సాధారణ ప్రజలు ఉన్నారు. ఛత్తీస్ గఢ్ లో మే 20న మావోయిస్టు చీఫ్ నంబాల కేశవరావు అలియాస్ బస్వరాజు హత్య తర్వాత కమిటీ తమ వ్యూహాన్ని మార్చాలని నిర్ణయించుకుంది. అందులో భాగంగానే ఈ డాక్యుమెంట్ ను విడుదల చేసింది.

**మావోయిజం నిర్మూలన లక్ష్యంగా**
వచ్చే ఏడాది నాటికి దేశం నుంచి మావోయిజాన్ని నిర్మూలించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మావోయిస్ట్ ల కార్యకలాపాలపై డేగ కన్ను వేసి, పెద్ద ఎత్తున బలగాలను దింపి, మావోలను ఎన్ కౌంటర్ లలో హతమారుస్తోంది. పోలీసు రికార్డుల ప్రకారం 2024లో 217 మంది మావోయిస్టులు హతమయ్యారు. 2025 మధ్య నాటికి ఈ సంఖ్య 460కి పెరిగింది. ఛత్తీస్గఢ్, మహారాష్ట్రల్లో మావోయిస్టు ఏరివేత కోసం 20 వేల మంది భద్రతా బలగాలను మోహరించారు.

**1967 నుంచి..**
మావోయిస్టు ఉద్యమం భారతదేశంలో 1967 లో పశ్చిమ బెంగాల్లోని నక్సల్బరి గ్రామంలో ప్రారంభమైంది, తరువాత ప్రస్తుత ఛత్తీస్గఢ్, జార ండ్, బీహార్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ మరియు మహారాష్ట్రలకు వ్యాపించింది. ఇది భారత అంతర్గత భద్రతకు అతిపెద్ద ముప్పుగా కేంద్ర ప్రభుత్వం భావించింది. 36 మంది వివరాలు లభ్యం కావడం లేదని పేర్కొంది. జూలై 28 నుండి ఆగస్టు 3 వరకు భారతదేశం అంతటా వారి ప్రభావిత ప్రాంతాల్లో "అమరవీరుల వారోత్సవాలు" నిర్వహించాలని పార్టీ క్యాడర్ మరియు ప్రజలకు కేంద్ర కమిటీ పిలుపునిచ్చింది.



**మారిన వ్యూహం**
ఓటమికి గల కారణాలను విశ్లేషించిన మావోయిస్టు డాక్యుమెంట్ కమిటీ రహస్య వ్యవహార శైలి, గెరిల్లా యుద్ధ నిబంధనలు, వ్యూహాలను సక్రమంగా అమలు చేయలేదని తెలిపింది. "గెరిల్లా యుద్ధం 'గాలి', 'ప్రవహించే నీరు' వంటి వ్యూహాల ప్రకారమే జరుగుతుంది. గాలి ఒక చోట ఉండటానికి బదులుగా స్థిరమైన కదలికలో ఉండటం లాంటిది. నీరులా ప్రవహించడం అంటే ఎన్నో రెట్లు బలంగా ఉన్న శత్రువుతో నిర్ణయాత్మక యుద్ధాలు చేయకుండా, తనకు అడ్డుగా వచ్చే కొండలు ఎక్కకుండా, వాలు నుంచి ప్రవహిస్తున్న నీటిలా, దాని బలాన్ని కాపాడుకునే వ్యూహాలను అమలు చేయడం" అని ఆ పత్రం పేర్కొంది.

# అమెరికాలో మళ్లీ విజృంభిస్తున్న కరోనా..

### ఒహియో, ఫ్లోరిడా, కాలిఫోర్నియా, టెక్సాస్ రాష్ట్రాల్లో ఎక్కువ కేసులు..

### కరోనా వైరస్ వ్యాప్తి పట్ల ప్రజలు అలర్ట్ గా ఉండాలని అధికారులు సూచన..

వాషింగ్టన్ : ప్రపంచ దేశాలను వణికించిన కరోనా మహమ్మారి లక్షలాది మంది ప్రాణాలను బలి తీసుకుంది. సకాలంలో వ్యాక్సిన్లు అందుబాటులోకి రావడంతో ప్రపంచ దేశాలు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నాయి. లేకుంటే మరింత ప్రాణ నష్టం జరిగేది. అయితే, తాజాగా అగ్రరాజ్యం అమెరికాలో కరోనా వైరస్ మరోసారి విజృంభిస్తుండటం కలకలం రేపుతుంది.
గత కొన్ని రోజులుగా యూఎస్ లో కోవిడ్ బారిన పడుతున్న వారి సంఖ్య క్రమంగా పెరిగిపోతుంది. ప్రస్తుతం అమెరికాలో సమ్మర్ కావడంతో, సెలవులను ఎంజాయ్ చేసేందుకు పెద్ద ఎత్తున ప్రయాణాలు చేస్తున్నారు ప్రజలు. తీర ప్రాంతాలు, టూరిస్టు ప్రదేశాలకు తరలిపోవడంతో ఈ వైరస్ మరింత వేగంగా వ్యాపిస్తోందని సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ తెలియజేసింది. ఇక, ఒహియో, ఫ్లోరిడా, కాలిఫోర్నియా, టెక్సాస్ లాంటి రాష్ట్రాల్లో కరోనా కేసుల సంఖ్య అధికంగా ఉందని అధికారులు తెలిపారు. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ నివేదిక ప్రకారం.. ఎన్ బి .1.8.1, ఎక్స్ ఎఫ్ జి అనే కొత్త వేరియంట్లు ప్రస్తుతం అమెరికాలో వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి. ఈ కొత్త వేరియంట్ల ప్రభావంతో గొంతు నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, గుండె బరువుగా ఉండటం లాంటి లక్షణాలు అధికంగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు.



# లక్క బొమ్మకు మరో అరుదైన గౌరవం..

ఏటికొప్పాక: అందానికి, కళాకారుల నైపుణ్యానికి పేరొందిన ఎలమంచిలి ఏటికొప్పాక లక్కబొమ్మలకూ మరో ఘనత దక్కింది. తన ప్రత్యేకతతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ బొమ్మలు.. మరో అవార్డును సొంతం చేసుకున్నాయి. న్యూఢిల్లీ లో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన 'ఒక జిల్లా ఒక ఉత్పత్తి అవార్డుల ప్రదానోత్సవంలో భాగంగా ఏటికొప్పాక లక్కబొమ్మలు ఎంపికయ్యాయి. లక్క బొమ్మలకు అనకాపల్లి జిల్లా ఏటికొప్పాక ప్రసిద్ధి.. ఇక్కడ ఈ కళాకారుల చేతుల్లో జీవం పోసుకుంటున్న ఈ లక్క బొమ్మలు ప్రపంచ దృష్టిని ఆకర్షించాయి.

ఎన్నో అవార్డులు వచ్చాయి. ఈ వృత్తిపైనే ఆ గ్రామస్తులు చాలామంది ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. బొమ్మలకు ప్రాణం పోసి పొట్ట నింపుకుంటున్నారు అక్కడి కళాకారులు..ఇటీవల రిపబ్లిక్ డే వేడుకల్లోనూ.. ఏడు కొప్పాక బొమ్మల శకటం సత్తా చాటింది. ఈసారి 'ఒక జిల్లా ఒక ఉత్పత్తి అవార్డు కు ఎంపికై జిల్లాకు అరుదైన గౌరవాన్ని తీసుకొచ్చాయి. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లక్క బొమ్మలకు మరో గౌరవం దక్కింది.

కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్త చేతులు మీదుగా అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. ఇప్పటికే.. గుర్తింపు పొందిన ఏటికొప్పాక లక్కబొమ్మలు జాతీయ స్థాయిలో మరో గుర్తింపు పొందాయని కలెక్టర్ పేర్కొన్నారు. మన లక్క బొమ్మలకు మరింత ఖ్యాతి రావాలని ఆకాంక్షించారు.

# నాడు ఖండాంతర ఖ్యాతి నేడు ఆదరణ లేక ఆర్తి

● బోగస్ సొసైటీల చేతుల్లో చేనేత విలవిల ● కనుమరుగవుతున్న ఉపాధి ● వలస బాటలో కార్మికులు
● చేనేత సొసైటీలు అవినీతి చీడ ● కళాత్మక వస్త్రాలు కనుమరుగు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో: ఒకప్పుడు చేతి వృత్తుల్లో రారాజుగా రాణించిన చేనేత కార్మికుడు నేడు ఆదరణ లేక వృత్తిని వదిలి వలస బాట పట్టారు. అడుగు పోగుని నమ్ముకుని భుజాలు కాయలు కాసేలా మగ్గం తిప్పిన కార్మికుల కుటుంబాల్లో మరణ మృదంగం ధ్వనులు వినిపిస్తున్నాయి. కుటుంబ సభ్యులు రోజంతా పడుగు పట్టినా కడుపు నింపుకునే గుప్పెడు మెతుకుల కు కూడా కూలి గిట్టుబాటు కావడం లేదు. దీంతో చేనేత పని లో అద్భుత వస్త్రాలు నేచే కార్మికుల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. దీంతో ఈ రంగం ఉనికి, ఉపాధిని కోల్పోయే దశకు చేరుకుంది. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా చేనేత సొసైటీల్లో అవినీతి వేళ్లూనుకుపోయిన మూతపడుతున్నాయి..,.

జిల్లాలో అనేక చేనేత సొసైటీలు మూతపడి పోతున్నాయి. అనేక చేనేత సంఘాలు అప్పుల ఊబిలోకి కూరుకుపోయాయి. కొంతమంది నాయకులు కార్మికుల పొట్ట గొట్టి సబ్సిడీ నిధులను దండుకునేందుకు బోగస్ సొసైటీలను సృష్టించి చేనేత బతుకులను చిద్రం చేస్తున్నారు. ఈ వృత్తి పై నమ్మకం లేక అపు రూపమైన చేనేత చీరలు, అంతర్జాతీయ ఖ్యాతినార్జించిన ఖద్దరు వస్త్రాలను సృష్టించ గల కళాత్మకత ఉన్న కార్మికులు ఎందరో బ్రతుకు తెరువు కోసం వలస బాట పట్టారు. మరికొందరు వృత్తిని వదిలి గుప్పెడు మెతుకుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లి పొట్ట పోషించు కుంటున్నారు. సంక్షోభంలో చిక్కుకున్న చేనేత పరిశ్రమ ను పాలకులు అశ్రద్ధ చేయడం వల్ల గుంటూరు, పల్నాడు జిల్లాలోని సుమారు 12 వేల మందికి పైగా కార్మికులు ఈ వృత్తిని వదిలి వెళ్లారు. గుంటూరు జిల్లా పరిధిలో మంగళగిరి, తెనాలి, చేబ్రోలు, పొన్నూరు, బాపట్ల జిల్లా పరిధిలోని బాపట్ల, రేపల్లె, పేటేరు, భట్టిప్రోలు, పల్నాడు జిల్లాలోని సత్తెనపల్లి, ఫణిదం ప్రాంతాల్లో ఉన్న అనేక మంది కార్మికులు ఈ వృత్తిని వదిలేస్తున్నారు. తరతరాలుగా ఈ వృత్తిని నమ్ముకున్న కార్మికులు అనేకమంది అప్పుల బాధ పడ్డారు. బాకీ తీరకపోవడంతో ఆత్మ అభిమానాన్ని చంపుకోలేక పలువురు కార్మికులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. చేనేత కార్మికుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు వారి దరిచేరడం లేదు.

**రుణమాఫీ ఎండమావే**

ఎన్నికల్లో చేనేతలకు రుణమాఫీ చేస్తామని పాలకులు చేస్తున్న ప్రకటనలు ఎండమావిగానే మారాయి. హామీలు నెరవేరకపోతే, కార్మికుల నెత్తిన అప్పుల కుంపటి మరింత భారంగా మారే పరిస్థితి ఉంది. చేనేత పరిశ్రమను ఆదుకునేందుకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పని చేయకపోవడం వల్ల ఈ దుస్థితి ఏర్పడిందని కార్మికులు వాపోతున్నారు. అప్పుల ఊబి నుండి బయటపడలేక బలవన్మరణాలు పాల్పడుతున్న సంఘటనలు గతంలో జరిగాయి. దీనికి శాశ్వత పరిష్కార మార్గాన్ని అన్వేషించాలనే సంకల్పం పాలకుల్లో లేదు. ఎన్నో సమస్యలతో సతమతమవుతున్న కార్మికులను పాలకులు ఆదుకోవడం లేదు. దీంతో అనేక మంది కార్మికులు చేనేత రంగానికి దూరం అవుతున్నారు.

**చేనేత గణన ఏది...**

25 ఏళ్లు దాటినా ఇంతవరకు రాష్ట్రంలో చేనేత జనాభా లెక్కలు తేల్చలేదు. తొలిసారిగా 1995లో దేశవ్యాప్తంగా చేనేత కార్మికుల జనాభా లెక్కలు తేల్చారు. అప్పటి లెక్కల ప్రకారం గుంటూరు జిల్లాలో సుమారు 45 నుంచి 50 వేల మంది కార్మికులు ఈ వృత్తిలో ఉన్నారు. ఏడు ఈ సంఖ్య 20 శాతానికి పడిపోయింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో జిల్లాలో మంగళగిరి, చేబ్రోలు, పొన్నూరు, భట్టిప్రోలు, సత్తెనపల్లి ఫణిదం, తదితర ప్రాంతాల్లోని కార్మికులు నేచిన నేత వస్త్రాలు గతంలో దేశవ్యాప్తంగా ఎంతో ఆదరణ పొందాయి. ఉన్న కార్మికులు కేవలం 17 నుండి 18 శాతం మాత్రమే సొంత మగ్గాలు ఉన్న కార్మికులు ఉన్నారు.

**మాస్టర్ వీవర్స్ పై నే ఆధారం...**

ప్రభుత్వం నుంచి సరైన సహకారం లేకపోవడం తో అనేకమంది చేనేత కార్మికులు ఇప్పటికీ మాస్టర్ వీవర్స్ పైన ఆధారపడుతున్నారు. మాస్టర్ వీవర్స్ అప్పుగా అందించిన మగ్గాలపై నేతనే స్తూ వాళ్లు ఇస్తున్న కొద్దిపాటి కూలీతో చావలేక బ్రతకలేక బతుకుబండిని లాగుతున్నారు. అనేక మంది కార్మికులు అద్దె మగ్గాలపై పనిచేస్తూ సంపాదించింది కాస్త అద్దె చెల్లింపు కే సరిపోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేత నేస్తున్న వారిలో నాలుగు నుండి 5 శాతం కార్మికులకు పటిష్ఠమైన మగ్గాలు ఉండగా ఎక్కువశాతం కార్మికులు గుంట మగ్గా ల పైనే నేత చేస్తున్నారు. భారీ వర్షాలు కురిస్తే మగ్గాల గోతిలోకి నీరు చేరి సుమారు నెల రోజుల పాటు జీవన ఉపాధి కోల్పోతున్నారు. పురుషుల కంటే మహిళలే ఎక్కువగా ఈ వృత్తిని నమ్ముకొని జీవిస్తున్నారు. అయినా వారు చేస్తున్న వృత్తిపై భరోసా లేకపోవడంతో కొత్త వృత్తులలోకి వెళ్తున్నారు. ప్రస్తుతం పలువురు చేనేత యువకులు ఈ వృత్తికి దూరంగా ఉంటున్నారు. వ్యవసాయం తరువాత ఈ వృత్తిలోనే 70 శాతం మందికి పైగా కార్మికులు పని చేస్తున్నారు.

**ఆదరించని పాలకులు...**

పాలకులు చేనేత ఆదుకోవడం లేదు. ఎందరో ప్రముఖులు చేనేత విశిష్టతను పదేపదే చెబుతున్న అవసరమైన వనరులను మాత్రం సమకూర్చటం లేదు. పాలకుల విధానం వల్ల జవులి



రంగం అభివృద్ధి చెంది చేనేత నిర్వీర్యం అవుతుంది. కేటాయించిన కొద్ది నిధులను విడుదల చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీని వల్ల కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. కార్మికులకు గతంలో ఉపయోగపడిన పొదుపు నిధి, దీనదయాల్, స్కర్ట్
వంటి పథకాలు . రద్దయ్యాయి. మరమగ్గాల కు నిధులు కేటాయించడం లేదు. పట్టు పెంపకం ద్వారా సిల్కు ఉత్పత్తి చేసి %వ% చాలా మంది కార్మికులకు ఉపాధి కల్పించే అవకాశం ఉన్నా పట్టించుకోవడం లేదు. చేనేతకు చేటు తెచ్చే విధంగా సిల్కు వంటి ముడిసరుకులను చైనా వంటి దేశాల నుండి చేసుకుంటున్నారు. దీనివల్ల సిల్కు వస్త్రాల ధరలు విపరీతంగా పెరిగాయి. మన దేశంలో ఉన్న కొద్దిపాటి పరిశ్రమలు దీంతో మూతపడ్డాయి. చేనేత మరమగ్గాల కార్మికులకు రుణ మాఫీ చేయాలి గత ప్రభుత్వం నిర్ణయించిన అప్పట్లో అది అమలు జరగలేదు. కార్మికులకు పనులు లేక జిల్లా వ్యాప్తంగా 60 శాతానికి పైగా సొసైటీలు మూతపడ్డాయి. చేనేత సమస్యల పరిష్కారం కోసం రోశయ్య కమిటీ చేసిన సిఫార్సులు ఇప్పటికీ కాలేదు. బడ్జెట్ కేటాయింపులు నామమాత్రంగానే ఉంటున్నాయి. కేటాయించిన నిధులను కార్మికుల సంక్షేమం కోసం వినియోగించిన ఆ కణాలు కూడా లేదంటున్నారు. కష్టనష్టాలను వెల్లదీస్తున్న కార్మికుల సమస్యలను గాలికి వదిలారు అనే వాదన వినవస్తోంది. చేనేతను తరచుగా ఆదుకుంటున్న ఆప్కో ను కష్టాలు చుట్టుముట్టాయి. ప్రతి ఏటా బకాయిలు పేరుకుపోతున్న ప్రభుత్వం పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుంది ఇకనైనా చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని వారి అభ్యున్నతికి కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.

## ఎం ఎస్ ఎం ఈ. రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌ని కలిసిన తులసి యోగేష్ చంద్ర

**వినతి పత్రాన్ని అందజేసిన రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు యోగిష్ చంద్ర**

గుంటూరు సిటీ మేజర్ న్యూస్ : లఘు ఉద్యోగ భారతి రాష్ట్ర కమిటీ అధ్యక్షులు తులసి యోగిష్ చంద్ర ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ నూతనంగా ఏర్పడిన రాష్ట్ర కమిటీ ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకరరావును బుధవారం మంగళగిరిలోని కార్యాలయంలో కలిశారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని ఎంఎస్ఎంఈలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వివరిస్తూ కమిటీ ఒక వినతిపత్రాన్ని సమర్పించింది. చర్చించిన అంశాలలో అధిక పారిశ్రామిక విద్యుత్ ఛార్జీలు, ప్రభుత్వ శాఖల నుండి ఆలస్యంగా చెల్లింపులు, నైపుణ్యం కలిగిన మానవ వనరుల కొరత, ఆర్థిక సహాయం పొందడంలో ఇబ్బందులు, మెమోరాండం ఆఫ్ డిపాజిట్ ఆఫ్ టైటిల్ డీడ్ ఎంసిడిటిపై అధిక ఛార్జీలు ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకరరావు నూతన రాష్ట్ర కమిటీకి అభినందనలు తెలుపుతూ రాష్ట్ర కమిటీ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన తులసి యోగిష్ చంద్రకు శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో ఎంఎస్ఎంఈల ప్రోత్సాహం అభివృద్ధి కోసం లఘు ఉద్యోగ భారతితో కలిసి పని చేయడానికి పూర్తి మద్దతు ఇస్తానని ఆయన ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కోశాధికారి ధరనీష్, ఉపాధ్యక్షులు కమల్ నయన్ బాగ్, సంయుక్త కార్యదర్శి సుబ్రహ్మణ్యేశ్వర రావు, కార్యదర్శి తోట రామకృష్ణ, తీసే సభ్యులు విటల్ ప్రసాద్ ఉన్నారు.

## షిర్డీసాయి ఎలక్ట్రికల్స్, ఇండోసోల్ సోలార్ ప్రాజెక్ట్‌లపై

**సిబిఐ విచారణకు డిమాండ్**

● ఈ రెండు కంపెనీలకు ఇచ్చిన కాంట్రాక్టులు, భూ కేటాయింపులపై విచారణ జరపాలి ● 2019 నుంచి జరిగిన అవకతవకలను వెలికి తీయాలి ● కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు లేఖ రాసిన బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్, ఇండోసోల్ సోలార్ ప్రాజెక్ట్ లపై సిబిఐ విచారణ జరిపించాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా కు బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ లేఖ రాశారు. ఈమేరకు ఆయన లేఖలో అనేక అంశాలపై ఫిర్యాదు చేశారు. అర్హత లేకపోయినా షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ కు వేల కోట్ల కాంట్రాక్టులను కట్టబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంతో పాటు ఈ ప్రభుత్వంలో కూడా షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ కు నిబంధలను పక్కనబెట్టి మరీ ఆయాచిత లబ్ది చేకూరుస్తున్నారన్నారు. అలాగే ఇండోసోల్ సోలార్ ప్రాజెక్ట్ కు కూడా నిబంధనలకు విరుద్ధంగా భూములను కేటాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేల ఎకరాల భూములను ఆ ప్రాజెక్ట్ కు కేటాయించడం వెనుక ఉన్న రహస్యాన్ని బయటికి తీయాలన్నారు. ఇందుకోసం గడిచిన ఆరేళ్లలో ఈ రెండు కంపెనీలకు కట్టబెట్టిన ఎలక్ట్రిక్ కాంట్రాక్టులు, భూ కేటాయింపులపై పూర్తి స్థాయి దర్యాప్తు నిర్వహించాలని హోం మంత్రికి రాసిన లేఖలో కోరారు.

# జిల్లా కేంద్రంలో భారీ దొంగతనం

● రాత్రి 9 గృహాలలో చోరీ.. ● వరుస చోరీలతో జిల్లాలో భయాందోళనలు....



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పట్టణ సమీపంలో భారీ దొంగతనం జరిగింది. శ్రీ సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లోని క్వార్టర్స్ చుట్టూ రక్షణ గోడ, అనుమతి లేనిదే ఎవరు వెళ్లలేని ప్రాంతంలో దొంగలు హల్చల్ సృష్టించారు. శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ బంగ్లా కు అతి సమీపంలోని మూడు బ్లాకులలో కల 9 గృహాలలో చోరీలకు పాల్పడిన దొంగలు జిల్లా పోలీసులకు సవాల్ విసిరారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి కిలోమీటర్ దూరంలో భారీగా దొంగతనాలు జరగడంతో పోలీసులు ఉలిక్కిపడ్డారు. వివరాలలోకి వెళితే శ్రీ సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోని స్టాఫ్ క్వార్టర్స్ నందు మంగళవారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించి భారీ చోరీకి పాల్పడ్డారు. శ్రీ సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పనిచేసే సిబ్బందిలో కొందరు విధులలో ఉండగా, మరికొందరు సొంత పనుల నిమిత్తం ఇతర గ్రామాలకు వెళ్లిన గృహాలను ఎంపిక చేసుకొని చోరీలకు పాల్పడ్డారు. ముఠాగా ఏర్పడిన దొంగలు గృహాల యొక్క తాళాలు పగలగొట్టి, ఇళ్లల్లోని బీరువాలను ధ్వంసం చేసి అందులోని నగదు, బంగారు ఆభరణాలను పెద్ద ఎత్తున దోచుకు వెళ్లారు. ఆసుపత్రి ప్రాంగణంలోని క్వార్టర్స్ నందు దొంగతనం జరిగిందన్న విషయంపై రూరల్ సీఐ సురేష్, కొత్తచెరువు అర్బన్ సీఐ మారుతి శంకర్, పుట్టపర్తి రూరల్ ఎస్సై లింగన్న ల ఆధ్వర్యంలో పోలీసులు డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం తో దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ రత్న బుధవారం మధ్యాహ్నం చోరీలు జరిగిన ప్రాంతాలను పరిశీలించారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఎలక్ట్రిషన్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులతోపాటు చింతల హేమలత తదితర 9 గృహాలలో దొంగలు చోరీలకు పాల్పడ్డారు. ఆస్పత్రి ప్రాంగణంలోని ఎఫ్ బ్లాక్ లో ఉన్న రూమ్ నెంబర్ 2 లో శ్రీనివాసుల ఇంటిలో దొంగలు పెద్ద ఎత్తున బంగారు ఆభరణాలతో పాటు లక్షలాది రూపాయలను ఎత్తుకెళ్లినట్టు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విధుల నిమిత్తం శ్రీనివాసులు మంగళవారం రాత్రి ఆసుపత్రిలో ఉండగా భార్య బెంగళూరుకు వెళ్ళింది. ఇంటిలో ఎవరూ లేరన్న విషయాన్ని గ్రహించిన దుండగులు బీరువాను పగలగొట్టి దోపిడీకి పాల్పడ్డారు. ఆసుపత్రి ప్రాంగణంలోని జి బ్లాక్ 9 లో కల అయిదు గృహాలలో, జి11 బ్లాక్ లోని ఐదులోని రెండు గృహాలలో, జి 6 బ్లాక్ లోని %ూ%-2 లో దొంగలు చోరీలకు పాల్పడ్డారు. దొంగలు 11 గృహాలలో చోరీలకు ప్రయత్నించి 9 గృహాలలో చోరీలకు పాల్పడ్డారు. మాస్కులు ధరించిన దుండగులు సీసీ కెమెరాలకు చిక్కకుండా చోరీలకు పాల్పడి అందినకాటికి దోచుకు వెళ్లారు. జిల్లా ఎస్పీ కార్యాలయానికి కిలో మీటరు దూరంలో కల ఆసుపత్రి ప్రాంగణంలో భారీ దోపిడీలకు పాల్పడిన దొంగలు పోలీసులకు సవాల్ గా మారారు. వరుస చోరీలతో జిల్లా ప్రజలలో భయాందోళనలు:-శ్రీ సత్యసాయి జిల్లాలోని హిందూపురం, కదిరి పట్టణాల పరిధిలో వారం రోజుల వ్యవధిలో రెండు చోరీలు జరిగాయి. ముఠాగా ఏర్పడిన దొంగలు వరుసగా చోరీలకు పాల్పడుతూ ప్రజలలో ఆందోళనలు రేకెత్తించారు. వారం రోజుల వ్యవధిలో హిందూపురం, కదిరి ప్రాంతాలలో చోరీలకు పాల్పడిన దొంగలు శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో ఒకే రాత్రి 9 గృహాలలో చోరీలకు పాల్పడడంతో ప్రజలు కలవరపాటుకు గురవుతున్నారు. జిల్లాలో ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో దొంగతనాలు జరుగుతున్నడంతో ప్రజలు గృహాలు విడిచి వెళ్లలేకపోతున్నారు. దాదాపు రెండు సంవత్సరాల క్రితం శ్రీ సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రాంగణంలోని జిల్లా కలెక్టర్ బంగ్లాలో చోరీ జరిగింది. కలెక్టర్ నివాసంలో బంగారు చోరీకి గురికాగా రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న ఓ చిన్న స్థాయి ఉద్యోగిని పోలీసులు అదుపులోకి తీసుకొని దాదాపు 50 రోజులపాటు చిత్రహింసలకు గురిచేసి సదరు వ్యక్తి నుంచి బంగారం రికవరీ కి అవసరమైన మొత్తాన్ని కట్టించుకున్నారు. పోలీసులు తమ దర్యాప్తులో భాగంగా సదరు వ్యక్తి చోరీకి పాల్పడలేదని, బుక్కపట్నం కు చెందిన మరో వ్యక్తి చోరీకి పాల్పడినట్టు ఆలస్యంగా గుర్తించారు. అంతకు మునుపు ఓ



చిన్న స్థాయి ఉద్యోగిపై చేసిన తప్పిదం బయటపడకుండా పోలీసులు ఆ వ్యక్తికి ఆలస్యంగా డబ్బును చెల్లించినట్టు తెలిసింది. ఈ విషయం బయటకు రాకుండా పోలీసులు ఆ వ్యక్తికి భయం కలిగించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా మంగళవారం రాత్రి జిల్లా కలెక్టర్ బంగ్లాకు కూతవేటు దూరంలో కల క్వార్టర్స్ నందు పెద్ద ఎత్తున చోరీలు జరగడం సంచలనంగా మారింది.

ఫోటో రైట్ అప్: 1. చోరీకి గురైన శ్రీనివాసులు గృహం..
2. బీరువాను పగలగొట్టిన దొంగలు...
3. తలుపులు పగలగొట్టడానికి ఉపయోగించిన ఇనుప కడ్డీ..
4. డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు చేస్తున్న పోలీసులు

## ఏపీ - తెలంగాణలలో నేడు రేపు భారీ వర్ష సూచన..!

**ఐఎండీ 'ఎల్లో' హెచ్చరికలు జారీ**




హైదరాబాద్: తెలంగాణకు ఐఎండీ బిగ్ అలర్ట్ ఇచ్చింది. ఈనెల 17, 18 తేదీల్లో పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. మరికొన్నిచోట్ల మోస్తారు వర్షాలు పడొచ్చని అంచనా వేసింది. మరోవైపు ఏపీలో కూడా వర్షాలు కురవనున్నాయి.

**2 రోజులు భారీ వర్ష సూచన:** హైదరాబాద్ వాతావరణ కేంద్రం బులెటిన్ ప్రకారం. జూలై 16న రాష్ట్రంలోని పలుచోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు పడ్డాయి. ఉంది. మరికొన్నిచోట్ల గంటకు 30 - 40 కి.మీ వేగంతో బలమైన ఉపరితల గాలులు వీచాయి. జూలై 17న రాష్ట్రంలో పలుచోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు పడొచ్చు. భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి జిల్లాల్లోని పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. మరికొన్నిచోట్ల గంటకు 30 - 40 కి.మీ వేగంతో బలమైన ఉపరితల గాలులు వీచ్చే ఛాన్స్ ఉంది. జూలై 18న రాష్ట్రంలో పలుచోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు పడొచ్చు. రంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లోని పలుచోట్ల భారీ వర్షాలు పడొచ్చని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. మరికొన్నిచోట్ల బలమైన ఉపరితల గాలులు వీచే పరిస్థితులు ఉన్నాయి. ఇక హైదరాబాద్ లో చూస్తే... ఇవాళ సాయంత్రం లేదా రాత్రి సమయంలో పలుచోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉంది. ఉపరితల గాలులు పశ్చిమ, వాయువ్య దిశలో గంటకు 06 -08 కి.మీ వేగంతో వీచే అవకాశం ఉంది.

**ఏపీకి వర్ష సూచన:** ఏపీలో కూడా తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు పడే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. బుధవారం(జూలై 16) మన్యం,అల్లూరి, ఎన్టీఆర్,గుంటూరు,బాపట్ల,పల్నాడు, ప్రకాశం,నెల్లూరు,కర్నూలు, నంద్యాల,అనంతపురం, శ్రీసత్యసాయి,కడప, అన్నమయ్య,చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు పడొచ్చు. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.

## ఏపీ ఐసెట్ కౌన్సెలింగ్ 2025 : వెబ్ ఆప్షన్లు ప్రారంభం

**25న ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు**



అమరావతి: ఏపీ ఐసెట్ - 2025 కౌన్సెలింగ్ కు సంబంధించి కీలక అప్డేట్ వచ్చింది. వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ఇవాళ్టి నుంచి ప్రారంభమైంది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈనెల 13 నుంచి ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ వాయిదా పడింది. దీంతో 16 నుంచి 21వ తేదీ వరకు అభ్యర్థులు వెబ్ ఆప్షన్లు ఎంచుకోవచ్చు.

**ఏపీ ఐసెట్ కౌన్సెలింగ్ - 2025**

ఏపీ ఐసెట్ - 2025 కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైన సంగతి తెలిసిందే. జూలై 10వ తేదీ నుంచి ఫస్ట్ ఫేజ్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభం కాగా జూలై 14తో గడువు ముగిసింది. అయితే ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జూలై 13 నుంచే వెబ్ ఆప్షన్లు అందుబాటులోకి రావాల్సి ఉండేది. కానీ పలు కాలేజీలకు ప్రభుత్వ అనుమతులు రావడంలో జాప్యం జరగడంతో తేదీలను మార్చినట్లు అధికారులు ప్రకటించారు.

**నేటి నుంచి వెబ్ ఆప్షన్లు**

వెబ్ ఆప్షన్ల ప్రక్రియ వాయిదా పడగా నేటి (జూలై 16) నుంచి ఆ ప్రక్రియ కూడా ప్రారంభమైంది. రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు జూలై 21వ తేదీ వరకు కాలేజీల ఎంపిక కోసం వెబ్ ఆప్షన్లను ఎంచుకోవచ్చు. జూలై 22వ తేదీన వెబ్ ఆప్షన్ల ఎడిట్ ఆప్షన్ అందుబాటులోకి వస్తుంది.

**జూలై 25న సీట్ల కేటాయింపు**

జూలై 25వ తేదీన ఐసెట్ - 2025 సీట్లను కేటాయించనున్నారు. ఫస్ట్ ఫేజ్ కౌన్సెలింగ్ లో భాగంగా సీట్లు పొందిన అభ్యర్థులు జూలై 26 నుంచి ఆయా కాలేజీల్లో రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఇందుకు జూలై 28వ తేదీని తుది గడువుగా నిర్ణయించారు. అభ్యర్థులు సాధించిన ర్యాంకుల ఆధారంగా సీట్లను కేటాయిస్తారు. సీట్లు పొందే విద్యార్థులు ఆయా కాలేజీల్లో రిపోర్టింగ్ చేసి కన్ఫర్మ్ చేసుకోవాలి. లేకపోతే సీటు కేటాయింపును రద్దు చేస్తారు.

ఏపీలోని ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు ఐసెట్ -2025 నిర్వహించారు. మే 20 వ తేదీన ఫలితాలను విడుదల చేశారు. ఈసారి ఐసెట్ ప్రవేశ పరీక్ష బాధ్యతలను ఆంధ్ర యూనివర్సిటీ చేపట్టింది.

మే 7న రాష్ట్రంలోని 94 పరీక్ష కేంద్రాల్లో ఐసెట్ నిర్వహించారు. ఐసెట్ ఫలితాలను వెబ్సైట్లెలుసుకోవచ్చు. మొత్తం 34,131 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా. 32,719 మంది(95.86%) విద్యార్థులు ఐసెట్ పరీక్షలో అర్హత సాధించిన సంగతి తెలిసిందే.

# జగన్‌వి డైవర్షన్ పాలిటిక్స్

● వైసీపీ అధినేత పై టీడీపీ సీనియర్ నేతలు వర్ల రామయ్య, సోమిరెడ్డి నిప్పులు
● ఎన్నికల్లో ఓటమి చెందిన విషయం ఇంకా అర్థం కాలేదని విమర్శలు

అమరావతి : వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్పై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మరోసారి విరుచుకు పడ్డారు. మద్యం కుంభకోణం కేసులో సిట్ దెబ్బకు జగన్ అవినీతి ముఠా అబ్బా అంటుందన్నారు. ఈ కేసులో సిట్ తన విచారణను ముమ్మరం చేయడంతో వైఎస్ జగన్ డైవర్షన్ పాలిటిక్స్కు దిగాడన్నారు. బుధవారం రాజధాని అమరావతిలో వర్ల రామయ్య విలేకర్లతో మాట్లాడుతూ.. మద్యం కుంభకోణంలో అనుమానితులు ఎంతటివారైనా.. వారి పాస్పోర్టులను వెంటనే సీజ్ చేయాలని ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన సూచించారు. లేకుంటే వారు విదేశాలకు పారిపోతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

గత వైసీపీ పాలనలో మద్యం విక్రయాల్లో రూ. 3, 500 కోట్లకుపైగా నగదు కొట్టేసి దూబాయికి తరలించారని సిట్ దర్యాప్తులో తెలుస్తోందన్నారు. కేంద్రం సహకారంతో దుబాయ్లో ప్రత్యేక టీమ్ను ఏర్పాటు చేసి ఈ అవినీతి దోషులను పట్టుకోవాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు. మిథున్ రెడ్డి, చెవిరెడ్డి, కసిరెడ్డిలాంటి వారు.. నాయకుడికి తెలియకుండా.. ఇన్ని కోట్ల రూపాయిల అవినీతి చేయగలరా అంటూ? సందేహం వ్యక్తం చేశారు.

అసలు లబ్ధిదారుడు ఎవరో బయటపెట్టి వారిని కటకటాల్లోకి నెట్టాలని ప్రభుత్వానికి ఆయన



సూచించారు. ఈ లోగా వారి పాస్ పోర్టులను స్వాధీనం చేసుకుని.. ఈ అవినీతి పిట్టలు విదేశాలకు ఎగిరిపోకుండా చూడాలని ప్రభుత్వానికి హితవు పలికారు. బుధవారం వైఎస్ జగన్ ప్రెస్ మీట్లో చేసిన వ్యాఖ్యలన్నీ అబద్ధాలేని ఆయన స్పష్టం చేశారు. జగన్ హయాంలో తప్పు చేసిన పోలీసు అధికారులకు చట్ట బద్ధంగా శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు.

చంద్రబాబు హయాంలో పోలీసులు మెడల్స్ తీసుకుంటే.. జగన్కు సహకరించిన పోలీసులు కటకటాల్లో మగ్గుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. జగన్ అవినీతికి సహకరించి కటకటాల్లోకి వెళ్లిన పోలీసులు మంచివారని.. ఏ తప్పు చేయలేదని జగన్ తనతో ఓపెన్ డిబెట్కు రాగలడా? అంటూ వైసీపీ అధినేతకు ఈ సందర్భంగా ఆయన సవాల్ విసిరారు.

జగన్ అవినీతి ముఠా ఇక్కడ కొట్టేసిన నగదుతో టాంజానియా, దుబాయిలాంటి దేశాలకు వెళ్లి స్టీల్ ప్లాంట్లు పెడుతున్నారని ఆరోపించారు. పరుపుల్లో దాచుకొని దొర్లాడుతున్నారని.. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు. చేసిన పాపాలను డైవర్ట్ చేసేందుకు రప్పా రప్పా అంటూ రెచ్చగొట్టి ప్రజల దృష్టిని మరల్చాలని చూస్తున్నారని వైసీపీ నేతల వైఖరిని ఈ సందర్భంగా వర్ల రామయ్య ఎండగట్టారు.

చంద్రబాబు పాలన ఎలాంటిదో ఆయన వ్యక్తిత్వం ఏమిటో.. గత ఐదేళ్ల జగన్ పాలన ఎలా ఉందో అతని వ్యక్తిత్వం ఏమిటో బేరీజు వేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు సూచించారు.

ఇక టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. వైఎస్ జగన్కు ఇంకా ఓటమి అర్థం కాలేదన్నారు. ఏడాది కాలంగా జగన్మోహన్ రెడ్డి పోకడలు, ఆలోచనలు చూసిన తరువాత, ఈ రోజు అతని ప్రెస్ మీట్ చూశాక రెండు విషయాల్లో అందరికీ పూర్తిగా క్లారిటీ వచ్చిందని చెప్పారు. జగన్ మారలేదు. మారలేడు. 2029లో కూడా గెలవలేడని సోమిరెడ్డి జోస్యం చెప్పారు. వేరే దారి చూసుకోవాలంటూ వైసీపీ నేతలకు ఈ సందర్భంగా వైఎస్ జగన్ హితవు పలికారు. జగన్పై ఆశలు వదులుకోవాలంటూ కార్యకర్తలకు ఆయన కీలక సూచన చేశారు.

# కడప జిల్లాలో ఉప ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం..

కడప : కడప జిల్లాలో ఖాళీగా ఉన్న జడ్పీటీసీ స్థానాలకు ఉప ఎన్నికల నిర్వహణకు అధికారులు రంగం సిద్ధం చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఖాళీగా ఉన్న పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు అధికారులు.. ఉప ఎన్నికల కోసం సంబంధిత మండలాల్లో ఓటర్ల జాబితాలను అధికారులు సిద్ధం చేశారు. పులివెందుల మండలంలో మొత్తం 10,601 ఓట్లు నమోదయ్యాయి.. ఒంటిమిట్ట మండలంలో 24,606 ఓట్లు ఉన్నట్టు అధికార వర్గాలు వెల్లడించాయి.

ఎన్నికల నిర్వహణకు అవసరమైన పోలింగ్ కేంద్రాల గుర్తింపు కూడా పూర్తయింది. పులివెందులలో 15 పోలింగ్ కేంద్రాలు, ఒంటిమిట్టలో 30 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు ఉన్నవారు.. జులై 19వ తేదీ వరకు అభ్యంతరాలను సమర్పించవచ్చు.

అదే రోజు సాయంత్రంలోగా తుది పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటించనున్నట్టు అధికారులు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఏ క్షణమైనా ఉప ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశముందని జిల్లా పరిషత్ వర్గాలు పేర్కొన్నాయి.

# ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టు తప్పదా?

● లిక్కర్ స్కామ్ కేసులో మిథున్ రెడ్డి ఏ4 నిందితుడు
● ముందస్తు బెయిల్‌కు ఏపీ హైకోర్టు నో
● లుకవుట్ నోటీసులు జారీ చేసినట్టు ప్రచారం

అమరావతి : ఆంధ్రా రాజకీయాల్లో త్వరలోనే మరో సంచలనం నమోదయ్యేలా కనిపిస్తోంది. ఇప్పటికే.. ఏపీ పాలిటిక్స్లో లిక్కర్ స్కామ్ సృష్టించిన ప్రకంపనలు అంతా ఇంతా కావు. ఇప్పుడిదే లిక్కర్ స్కామ్ కేసులో.. వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ని హైకోర్టు కొట్టేసింది. లిక్కర్ స్కామ్ కేసులో మిథున్ రెడ్డి ఏ4 నిందితుడిగా ఉన్నారు. ఎంపీ మిథున్ రెడ్డి ప్రస్తుతం విదేశాల్లో ఉన్నారు. ఆయన విషయంలో సిట్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారనే చర్చ జరుగుతోంది. మిథున్ రెడ్డిపై.. సిట్ లుక్ అవుట్ నోటీసులు జారీ చేయలేదు. వచ్చే వారం పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఆయన పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనేందుకు వచ్చినప్పుడు.. అరెస్ట్ చేస్తారనే ప్రచారం జరుగుతోంది.

వైసీపీ హయాంలో మిథున్ రెడ్డి కీలక పాత్ర ఏపీలో మద్యం ఆర్డర్లు, సప్లై చైన్లో.. ఆన్లైన్ పద్ధతి ద్వారా పారదర్శకంగా ఉండేదని.. వైసీపీ హయాంలో దానిని మాన్యువల్ విధానంలోకి తీసుకురావడంలో.. ఎంపీ మిథున్ రెడ్డి కీలక పాత్ర పోషించారని.. సీఐడీ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా హైకోర్టులో వాదనలు వినిపించారు. దాంతో.. లావాదేవీలను తన నియంత్రణలోకి తీసుకున్నారన్నారు. మడుపులు అందిన కంపెనీలకే.. మద్యం సప్లై చేసేందుకు అనుమతులు ఇచ్చారని తెలిపారు. మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ డిస్మిస్లిక్కర్ స్కామ్ ద్వారా ఏపీ ప్రభుత్వ ఖజానాకు 3500 కోట్ల నష్టం జరిగినట్లు చెబుతున్నారు. ఆ సొమ్మును మళ్లించడంలో మిథున్ రెడ్డి పాత్రే కీలకమనే ఆరోపణలున్నాయి. ఈ కుంభకోణానికి వ్యూహరచన, అమలులో.. మిథున్ రెడ్డే మాస్టర్ మైండ్ అంటూ.. సాక్షులు వాంగ్మూలం ఇచ్చినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి పక్కా ఆధారాలు కూడా దొరికినట్లు సమాచారం. ఎంపీ పదవిని దుర్వినియోగం చేయడమే కాదు.. లిక్కర్ స్కామ్లో విచారణకు కూడా మిథున్ రెడ్డి సహకరించడం లేదని హైకోర్టులో వాదించారు లాయర్. మిథున్ రెడ్డికి నేర చరిత్ర ఉందని, ఆయనపై 8 కేసులు నమోదయ్యాయని.. అందువల్ల ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టేయాలని కోరారు. మిథున్ రెడ్డిని అరెస్ట్ చేస్తారంటూ ప్రచారం మిథున్రెడ్డి తరఫున సీనియర్ లాయర్ నిరంజన్రెడ్డి వాదనలు వినిపించారు.

ప్రభుత్వం తీసుకొచ్చిన లిక్కర్ పాలసీతో.. ఆయనకు సంబంధం లేదని వాదించారు. షరతులతో కూడిన ముందస్తు బెయిలివ్వాలని కోరారు. అయితే.. మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేస్తూ.. హైకోర్టు తీర్పు వెలువరించింది. దాంతో.. లిక్కర్ స్కామ్లో నెక్ట్స్ అరెస్ట్ కాబోయేది.. మిథున్ రెడ్డేనన్న చర్చ జరుగుతోంది. ఇది.. ఏపీ రాజకీయ వర్గాలను ఊపేస్తోంది.

# 30 రోజుల్లో బాక్సాఫీస్ విధ్వంసం చేయబోతోన్న 'వార్ 2'

బ్లాక్‌బస్టర్ వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్ నుంచి రానున్న 'వార్ 2' గురించి ప్రస్తుతం దేశమంతా ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఈ యాక్షన్ ఓరియెంటెడ్ స్పై డ్రామాని యష్ రాజ్ ఫిల్మ్స్ గ్రాండ్‌గా నిర్మించిందది. ఈ 'వార్ 2' చిత్రం మరో ముప్పై రోజుల్లో బాక్సాఫీస్ వద్ద విధ్వంసం సృష్టించేందుకు రానుంది. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్, కియారా అద్వానీ నటించిన సంగతి తెలిసిందే. ఈ హై-ఆక్టేన్ స్పై థ్రిల్లర్ ఆగస్టు 14న తెరపైకి గ్రాండ్‌గా రానుంది. 'వార్ 2' ముప్పై రోజుల్లో రానుందని తెలిసేలా మేకర్లు తాజాగా ఓ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో ప్రధాన పాత్రల్ని చూపించిన తీరు ఆకట్టుకుంటోంది. ఈ త్రయానికి చిత్రంలో ఉన్న ఇంపార్టెన్స్ చూపించేలా ఈ పోస్టర్‌ను డిజైన్ చేశారు. ఈ కొత్త పోస్టర్ అభిమానులలో ఉత్సాహాన్ని పెంచేసింది. హిందీ, తెలుగు, తమిళ భాషలలో విడుదల కానున్న 'వార్ 2' ఈ సంవత్సరంలోనే బిగ్గెస్ట్ రిలీజ్‌గా రికార్డులు క్రియేట్ చేయబోతోంది.





## 'ఆంధ్ర కింగ్ తాలూకా'

### లిరిసిస్ట్ గా మారిన రామ్ పోతినేని



ఉస్తాద్ రామ్ పోతినేని యూనిక్ ఎంటర్‌టైనర్ ఆంధ్ర కింగ్ తాలూకాతో అలరించబోతున్నారు. ఇందులో రామ్ సినిమా అంటే పిచ్చి ఇష్టం వున్న కుర్రాడిగా కనిపించబోతున్నారు. మహేష్ బాబు పి దర్శకత్వంలో, ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం హైదరాబాద్‌లో చివరి షూటింగ్ షెడ్యూల్‌లో ఉంది. టాలెంటెడ్ మ్యూజిక్ ద్యూయో వివేక్ మెర్విన్ "ఆంధ్రా కింగ్ తాలూకా" కోసం అదిరిపోయే ఆల్బమ్ కంపోజ్ చేశారు. ఈ ఆల్బమ్ నుంచి ఫస్ట్ సింగిల్ జూలై 18న రిలీజ్ కానుంది. ఈ మెలోడియస్ ట్రాక్‌ని రాక్‌స్టార్ అనిరుధ్ రావిచందర్ పాడడం విశేషం. అనిరుధ్ పాడిన చాలా పాటలు చార్ట్‌బస్టర్స్ హిట్ కావడంతో ఈ పాటపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇంకొక స్పెషల్ సర్‌ప్రైజ్ ఏంటంటే.. ఈ పాటకి లిరిక్స్ రామ్ పోతినేని రాశారు. లిరిసిస్ట్‌గా ఇది అతని తొలి సాంగ్. మంచి ఎమోషనల్ లిరిక్స్, అనిరుధ్ వాయిస్, బ్యూటీఫుల్ లొకేషన్స్.. అన్నీ కలసి ఈ పాట అందరినీ అద్భుతంగా అలరించబోతోంది. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుండగా, కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తున్నారు. రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, విటివి గణేష్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## 'కొత్తపల్లిలో ఒకప్పుడు' మీ అందరి సమక్షంలో చూడడం స్పెషల్ ఎక్స్‌పీరియన్స్

రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ప్రజెంట్ చేస్తున్న రూరల్ కామెడీ 'కొత్తపల్లిలో ఒకప్పుడు'. %జ/రా% కంచరపాలెం, ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య వంటి విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రాలతో అనుబంధం కలిగిఉన్న నటి-చిత్రనిర్మాత ప్రవీణ పరుచూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. పరుచూరి విజయ ప్రవీణ ఆర్ట్స్ ఈ ప్రాజెక్టును నిర్మిస్తోంది. మనోజ్ చంద్ర, మోనికా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఫస్ట్ లుక్, టీజర్ ట్రైలర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ఈ నెల 18న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ ని నిర్వహించిన మేకర్స్ ప్రెస్ ప్రీమియర్ ఏర్పాటు చేశారు. ఈ ప్రీమియర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. రానా దగ్గుబాటి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. 'కొత్తపల్లిలో ఒకప్పుడు' మీ అందరికీ నచ్చిందనే భావిస్తున్నాను. ఇలాంటి సినిమా వచ్చినప్పుడు ఇలా ప్రమోట్ చేయాలి? ఎలా జనాల్లోకి తీసుకెళ్లాలనే ఆలోచన ఉంటుంది. ప్రీ రిలీజ్ ఈవెంట్ లోనే



సినిమాని చూపించడం బహుశా కొన్నిసార్లు జరుగుతుంది. ఈ సినిమా నేను ఫస్ట్ టైం చూసినప్పుడు పాత్రలన్నీ చాలా సజీవంగా కనిపించాయి. అన్ని మనకి తెలిసిన పాత్రలే మన చుట్టూ ఉన్న పాత్రలే అనిపించాయి. డైరెక్టర్ ప్రవీణ కార్డియాలజిస్ట్. తను ప్రాక్టీస్ చేస్తూనే ఈ సినిమా తీశారు. అలాగే మనోజ్ కూడా జాబ్ చేస్తున్నాడు. ఒక సినిమా చేయాలంటే అన్ని వదిలేసుకుని రావాలి అనే ఒక ఆలోచనకు భిన్నంగా వాళ్ళు ఈ సినిమాని తీయడం జరిగింది. ఇంత మంచి సినిమా ఇచ్చిన ప్రవీణకి థాంక్యూ. తను ఇలాంటి మరిన్ని మంచి సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. మనోజ్ మస్త్ హీరో లాగా ఉన్నాడు. తనని స్క్రీన్ మీద చూస్తున్నప్పుడు చాలా నచ్చాడు. మంచి యాక్టర్. ఒక మంచి సినిమా, మంచి విజన్ తో ఉన్న ఫిలిం మేకర్స్ ఉంటే మీ ముందుకు తీసుకొస్తుంటాను. ఈ సినిమాని ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సింది బాధ్యత మీదే. అందరికీ థాంక్యూ సో మచ్. సినిమా జూలై 18న రిలీజ్ అవుతుంది. తప్పకుండా అందరూ చూసి సినిమాని సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను'అన్నారు,.

## హాట్‌కేక్‌లా అమ్ముడైన మై బేబి పంపిణీ హక్కులు

తమిళంలో ఘన విజయం సాధించిన 'డీఎన్ఏ' సినిమా తెలుగులో 'మై బేబి' పేరుతో విడుదలకు సిద్ధమైంది. ఈ సినిమా పంపిణీ హక్కులు హాట్‌కేక్‌ల్లా అమ్ముడవడంతో 350 కు పైగా థియేటర్లలో



గ్రాండ్ రిలీజ్‌కు రంగం సిద్ధమైంది. ఈ ఎమోషనల్ డ్రామాను నెల్సన్ వెంకట్ దర్శకత్వం వహించారు. నిమిషా సజయన్, అథర్వ మురళి కీలక పాత్రల్లో నటించారు. నిర్మాత సురేష్ కొండేటి... ఎస్‌కె పిక్చర్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. 'ప్రేమిస్తే', 'జర్నీ', 'షాపింగ్ మాల్', 'పిజ్జా' వంటి విజయవంతమైన అనువాద చిత్రాలను అందించిన సురేష్ కొండేటి.. సినిమాతో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి సిద్ధమయ్యారు. ఈ చిత్రం యూ/ఏ సర్టిఫికెట్‌తో సెన్సార్ ప్రక్రియను పూర్తి చేసుకుంది. జూలై 18న 350 కు పైగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. మరోవైపు ఈ సినిమా పంపిణీ హక్కులు వివిధ ప్రాంతాల్లో హాట్‌కేక్‌ల్లా అమ్ముడయ్యాయి. నైజాంలో గ్లోబల్ సినిమాస్-ఏషియన్ సునీల్, వైజాగ్‌లో గాయత్రిదేవి ఫిలిమ్స్- సతీష్, ఈస్ట్ గోదావరిలో ఆదిత్య సినిమాస్-హెచ్. నాగి సత్యనారాయణ, వెస్ట్ గోదావరిలో వెంకటేశ్వర ఫిలిమ్స్-కృష్ణారెడ్డి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో కృష్ణ ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్-శ్రీనివాసరావు, నెల్లూరు జిల్లాలో వెంకటేశ్వర ఫిలిమ్స్-కృష్ణారెడ్డి, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో గురు రాఘవేంద్ర ఫిలిమ్స్-శోభన్, చిత్తూరు, కడప జిల్లాల్లో ధనలక్ష్మి ఫిలిమ్స్-డి. సుభాష్ చంద్ర నాయుడు హక్కులను సొంతం చేసుకున్నారు.

## 'ఆ గ్యాంగ్ రేపు 3'

ఇంతకు ముందు 45 మిలియన్స్‌కు పైగా యూట్యూబ్‌లో వ్యూస్ సాధించి వైరల్ షార్ట్ ఫిల్మ్‌గా పేరుపొందిన 'ఆ గ్యాంగ్ రేపు'తో పాటు విమర్శకుల ప్రశంసలతో పాటు ప్రేక్షకుల అభినందనలు పొందిన సీక్వెల్ చిత్రం 'ఆ గ్యాంగ్ రేపు-2' షార్ట్ ఫిల్మ్‌ను రూపొందించిన టీమ్ నుండి రాబోతున్న మరో సన్సేషనల్ క్రైమ్ థ్రిల్లర్ 'ఆ గ్యాంగ్ రేపు-3' త్వరలోనే ప్రముఖ ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. దర్శకుడు యోగి కుమార్ ఈ సినిమాను ఎంతో ఎమోషనల్‌గా, నిజాయితీగా.. అందరి హృదయాలకు హత్తుకునే విధంగా తెర మీదకి తీసుకొస్తున్నారు. ఇంతకు ముందు ఆయన దర్శకత్వంలో రూపొందిన తొలి ఫీచర్ ఫిల్మ్ లవ్ యూ టూ ఓటీటీలో ప్రేక్షకుల మెప్పు పొందింది. ఈ సారి ఈ ఆ గ్యాంగ్ రేపు-3 ఆయనకు దర్శకుడిగా మరింత గుర్తింపు వస్తుందనే నమ్మకంతో ఆయన ఉన్నారు. నరేన్ అన్నసాగరం, ప్రీతి సుందర్ ఈ చిత్రంలో హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. సహచర ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నోక్షియస్ నాగ్స్ నిర్మించిన ఈ చిత్రానికి, హ్యాండ్ హెల్డ్ స్టైల్ చిత్రీకరణ చేసిన సినిమాటోగ్రాఫర్ నాని ఐనవెల్లి విజువల్స్ మరింత ఎంగేజింగ్ గా ఉంటాయి. కథన వేగం, మూడ్‌ను ఖచ్చితంగా నిలబెట్టిన ఎడిటర్ అనిల్ కుమార్ జల్లు కట్ ఈ సినిమా టెన్షన్‌ను అద్భుతంగా పటిష్టం చేసింది.మరియు 2017లో మొదటి సైమా షార్ట్ ఫిల్మ్ అవార్డు గెలుచుకున్న సంగీత దర్శకుడు, కన్నడ హిట్ షుగర్ ఫ్యాక్టరీకి సంగీతం అందించిన కబీర్ రఫీ అందించిన నేపథ్య సంగీతం ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణ.స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్ మరియు విడుదల తేదీ త్వరలో ప్రకటించబడనుంది! కాగా ఈ చిత్రం కంటెంట్ ట్రైలర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో అతిథిగా విచ్చేసిన నటుడు, కొరియోగ్రాఫర్ ఆటా సందీప్ మాట్లాడుతూ " గ్యాంగ్ రేపు.. షార్ట్ ఫిల్మ్‌గా వైరల్ అయ్యింది. దీని రెండో భాగంలో నేను చేశాను. అది కూడా బాగా హిట్ అయ్యింది. ఆ గ్యాంగ్ రేపు 3కి అడిగారు. కానీ నేను ఒప్పుకోలేదు. నేను కొరియోగ్రాఫర్‌గానే ఉండాలనుకుంటున్నాను. ఇంత బోల్డ్‌గా ఉన్న పాత్రను చేయాలనుకులోదు. అందుకే ఈ సినిమా చేయలేదు. చాలా కారణాలతో ఈ సినిమా చేయలేదు. ఈటీమ్‌తో నాకు చాలా మంచి స్నేహం ఉంది. ఫీచర్ ఫిలిం చేసి, కథ నచ్చి ఓటీటీ కోసం మంచి పాషన్‌తో ఈ సినిమా చేశాడు.

## ఆశ షూటింగ్

### పూజా కార్యక్రమాలతో ప్రారంభం

మలయాళ సినిమా పాపులర్ యాక్టర్స్ ఊర్వశి, జోజు జార్జ్ కలిసి క్రేజీ మల్టీ లింగ్వల్ మూవీ ఆశలో నటిస్తున్నారు. అజిత్ వినాయక ఫిల్మ్స్ సమర్పణలో, వినాయక అజిత్ నిర్మిస్తున్న ఈ చిత్రం ద్వారా సఫర్ సనల్ డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నారు. జోజు జార్జ్, రమేష్ గిరిజ, సఫర్ సనల్ సంయుక్తంగా స్క్రీన్ ప్లే, సంభాషణలు రాశారు. త్రిక్కక్కర



వామన మూర్తి ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమంతో ఈ చిత్రం ప్రారంభమైంది. జోజు జార్జ్, సినిమాటోగ్రాఫర్ మధు నీలకందన్, దర్శకుడు సఫర్ సనల్ జ్యోతి ప్రజ్వలన చేశారు. జోజు జార్జ్ క్లాప్ కొట్టగా, మధు నీలకందన్ కెమెరా స్విచ్-ఆన్ చేశారు. ఈ వేడుకలో ఆశ టైటిల్-లుక్ పోస్టర్ లాంచ్ చేశారు, ఇది ఆడియన్స్‌లో ఆసక్తిని రేకెత్తిం చింది. రెగ్యులర్ షూటింగ్ కూడా ఈరోజే ప్రారంభమైంది. విజయ రాఘవన్, ఐశ్వర్య లక్ష్మి, పాణి సినిమా ఫేమ్ రమేష్ గిరిజ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఐదు భారతీయ భాషల్లో పాన్-ఇండియన్ విడుదల కానుంది. ఈ చిత్రానికి అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. సినిమాటోగ్రఫీ: మధు నీలకందన్, ఎడిటింగ్, షాన్ మొహమ్మద్. సంగీతం: మిథున్ ముకుందన్. సౌండ్ డిజైన్, సింక్ సౌండ్ అజయన్ అదత్, ప్రొడక్షన్ డిజైన్ వివేక్ కలథిల్, దినేష్ సుబ్బరాయన్ స్టంట్ డైరెక్టర్.

## "ది గర్ల్ ఫ్రెండ్" 'నదివే...' లిరికల్ సాంగ్



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా నుంచి 'నదివే...' లిరికల్ సాంగ్ ను హిందీతో పాటు తమిళ, తెలుగు, కన్నడ, మలయాళం..ఐదు భాషల్లో రిలీజ్ చేశారు. 'నదివే...' పాటను బ్యూటిఫుల్ మెలోడీగా కంపోజ్ చేసి పాడారు మ్యూజిక్ డైరెక్టర్ హేషమ్ అబ్దుల్ వాహబ్. రాకేందు మౌళి లిరిక్స్ అందించారు. 'నదివే నువ్వు నదివే, నీ మార్పే రానుంది వినవే. నదివే నువ్వు నదివే..నీకే నువ్వియాలి విలువే..సిలువ బరువేమోయక, సులువు భవితే లేదుగా, వెన్నెల వలదను కలువే నువ్వుగా..నదివే నువ్వు నదివే..' అంటూ ప్రేయసి ప్రత్యేకతను పొగుడుతూ పొయెటిక్ గా సాగుతుందీ పాట. చిత్రీకరణ తుది దశలో ఉన్న "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా రిలీజ్ డేట్ ను మేకర్స్ త్వరలోనే అనౌన్స్ చేయబోతున్నారు.

## అందాల అనన్య



బాలీవుడ్ నటుడు చుంకీ పాండే నట వారసురాలిగా 'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2' సినిమాతో హిందీ సినిమా పరిశ్రమలో అడుగు పెట్టింది అనన్య పాండే. తండ్రి వారసత్వంతో ఇండస్ట్రీలో అడుగు పెట్టడంతో వరుసగా ఆఫర్లు దక్కాయి. కెరీర్ ఆరంభంలో హిట్, ఫ్లాప్‌తో సంబంధం లేకుండా అనన్య పాండే ఆఫర్లు దక్కించుకుంది. అయితే ఇండస్ట్రీలో ఈమె అడుగు పెట్టిన సమయంలోనే కరోనా కారణంగా రెండు ఏళ్ల పాటు కాస్త తక్కువ సినిమాలు చేయాల్సి వచ్చింది. కరోనా తర్వాత ఈమె బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తోంది. తెలుగులో ఈమె చేసిన లైగర్ సినిమా డిజాస్టర్‌గా నిలిచింది. దాంతో టాలీవుడ్ వైపు ఈమె తిరిగి చూడాలి అనుకోలేదు. ప్రస్తుతం బాలీవుడ్‌లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్న ఈమె సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఆకట్టుకునే అందంతో పాటు, రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఎప్పుడు ఏం చేసినా కూడా వాటిని ఫోటోలు తీసి ఇన్‌స్టాలో షేర్ చేసి అనన్య పాండే తాజాగా వర్కౌట్ డ్రెస్ ను ధరించి ఆ ఫోటోలను షేర్ చేసింది. అంతే కాకుండా స్విమ్ సూట్‌ను ధించిన సమయంలోనూ ఈమె సోషల్ మీడియాలో ఫోటోలను షేర్ చేయడం చూస్తూ ఉన్నాం. తాజాగా ఈ టైట్ డ్రెస్ ఫోటోలను షేర్ చేయడం ద్వారా అనన్య పాండే చూపు తిప్పనివ్వడం లేదు అంటూ నెటిజన్స్ తెగ కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫోటోల్లో అనన్య పాండే ఇంతకు ముందు కంటే చాలా అందంగా కనిపిస్తుందని నెటిజన్స్‌తో పాటు ఆమె ఫాలోవర్స్ కామెంట్స్ చేస్తున్నారు. సన్నగా నాజూకుగా ఉండే అనన్య పాండే ముందు ముందు బాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్‌గా నిలిచే అవకాశాలు ఉన్నాయని అభిమానులు కామెంట్ చేస్తున్నారు. అనన్య పాండేకి అందంతో పాటు నటన ప్రతిభ ఉంది. అందుకే ఆమె బాలీవుడ్‌లో ఈమె సరైన హిట్స్ పడకున్నా ఆఫర్లను అందుకుంటుంది అంటూ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044